స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA
Regd H/VJ NO 49
ఉదయం

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ బుధవారం 12-7-89 సంపుటం:76 సంచిక:101 పుటలు:8 వెల: రు.1.30పైసలు

322121

ఆంధ్రపత్రిక
దినపత్రిక చందా వివరాలు

	ఏజెంటుద్వారా రూ పై	పోస్టుద్వారా రూ పై
1 నెల	40-95	48-50
3 నెలలు	122-85	145-35
6 నెలలు	245-70	290-70
1 సం రం	491-40	581-40

Thought for the day
'Accuracy is the twin brother of honesty'
Simmen
BAPALAL & CO. JEWELLERS
24/1, Cathedral Road, Madras - 600 086 phone . 4730
Bapalals is the twin brother of quality.

నక్సల్స్‌లొంగుబాటుకు మరో నెలగడువు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 నక్సలైట్లు లొంగిపోయేందుకు మరో నెల రోజులు గడువుపొడిగించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తెలిపారు.

లొంగిపోయిననక్సలైట్లకుప్రభుత్వం కల్పించిన పునరావాస సౌకర్యాలు సరిగా అందుతున్నాయా లేదా అని తెలుసుకునేందుకు ముగ్గురు సభ్యులుగల కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటుచేసినట్లు శ్రీ ఎన్.టి.ఆర్. ప్రకటించారు. ఈ కమిటీలో హోంమంత్రి కన్వీనర్‌గానూ, సాంఘిక సంక్షేమమంత్రి, రెవిన్యూ మంత్రి సభ్యులుగానూ ఉంటారని ఆయన తెలిపారు.

కేబినెట్ సబ్‌కమిటీకి ఎనరయినా సలహాలు ఇవ్వవచ్చునని శ్రీ ఎన్.టి.ఆర్. అన్నారు.

ఇటీవల ప్రభుత్వానికి లొంగిపోయిన పీపుల్స్ వార్ గ్రూప్‌కు చెందిన తీవ్రవాది శ్రీ నరసారెడ్డి అలియాస్ రవి గడువు తేదీ పొడిగించమని తనకు ఉత్తరం వ్రాశాడని శ్రీ ఎన్.టి.ఆర్. తెలిపారు.

గడువుతేదీని పొడిగిస్తే ఇంకా చాలా మంది తీవ్రవాదులు లొంగిపోతారని శ్రీ నరసారెడ్డి తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

కనీస సౌకర్యాలు లేని మారుమూల గ్రామాలకు రోడ్లు, లేదా కాలిదారి నిర్మించి వారికి తగిన సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ రామారావు పిలుపు ననుసరించి జూన్ 13 నుండి మొత్తం 40 మంది నక్సలైట్లు తమతమ ఆయుధాలతో ప్రభుత్వానికి లొంగిపోయారు.

లొంగిపోయిన నక్సలైట్లు పునరావాసానికి ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఎన్నో రకాలయిన సంక్షేమ కార్యక్రమాలను ప్రకటించారు.

కేబినెట్ సబ్ కమిటీ తరుచుగా కలుసుకుంటూ నక్సలైట్లు సమస్యలని పరిష్కరిస్తుందని ఆయన అన్నారు.

నక్సలైట్ల కార్యకలాపాలు అధికంగా ఉన్న ప్రాంతాలలో అధికారులు స్థానిక ప్రజలలో విశ్వాసాన్ని కలిగించడానికి ఆయా ప్రాంతాలలోనే నివసించాలని ముఖ్యమంత్రి అన్నారు.

నక్సలైట్ల ప్రాబల్యం గల కరీంనగర్ జిల్లాలో ఈ నెలాఖరు లోగా తెలుగుదేశం పార్టీ బహిరంగ సభను ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

గండిపేటలోని తెలుగువిజయం కార్యాలయంలో ఈ రోజు జరిగిన తెలుగు దేశం పార్టీ సమన్వయ కమిటీ సమీక్షా సదస్సులో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

తాడిచెర్లమండలాధ్యక్షుడు శ్రీ మల్లహార్‌రావు హత్యానంతరం తెలుగుదేశం పార్టీకి చెందిన మండలాధ్యక్షులలో ఏర్పడిన భయాందోళనలను రూపుమాపేందుకు ఈ బహిరంగసభను ఏర్పాటుచేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ సభలో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. అశోకగజపతిరాజు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు తదితరులు పాల్గొంటారని తెలిసింది.

ఇదిలా ఉండగా, ఈనాటి సమావేశంలో తెలుగునాడు ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర స్థాయి సదస్సుకు ఆగస్టు 6వ తేదీన తిరుపతిలో జరపాలని నిర్ణయించారు. అలాగే తెలుగు మహిళ రాష్ట్ర స్థాయి సదస్సును గుంటూరులో ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. కర్షక పరిషత్ ఎన్నికల నామినేషన్ల సమయంలో కార్యకర్తల, నాయకుల వైఖరి ఎలా ఉండేదన్న విషయాన్ని కూడా చర్చించినట్లు తెలిసింది. నియోజక వర్గాల వారీగా సమీక్షా సమావేశాలు జరపాలనీ, ఆయా జిల్లాల కమిటీలను పార్టీనాయకత్వం ఆదేశించినట్లు తెలుస్తున్నది.



క్రమశిక్షణతో పనిచేయాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 : తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం సమన్వయ కమిటీ సభ్యులు బాధ్యతతో, క్రమశిక్షణతో అంకితమైన సేవతో కృషిచేయాలని పార్టీ విధాన పరిషత్ సభ్యుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు తెలిపారు.

మంగళవారం గండిపేటలోని "తెలుగు విజయం" ఆవరణలో రాయలసీమ, కోస్తాఆంధ్ర జిల్లాల సమన్వయ కమిటీల సమీక్షా కార్యక్రమంలో శ్రీ చంద్రబాబు పై విధంగా అన్నారు.

పేదప్రజలకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయోలేదో చూడవలసిన బాధ్యత సమన్వయ కమిటీ సభ్యుల పైన ఉందని ఆయన అన్నారు.

జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని గ్రామాలను, మున్సిపల్ ప్రాంతాలను ఒకటికి రెండుసార్లు సందర్శించి స్థానికుల సమస్యలు స్వయంగా తెలుసుకుని వీలైనంత వరకు వారికి సహాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని శ్రీ బాబు చెప్పినట్లు తెలుస్తోంది.

కల్లోలిత జిల్లాలలోనే గాక అన్ని జిల్లాలలోనూ కూడా ప్రజలలో భయాందోళనలు లేకుండా చేసి పార్టీ పై వారి విశ్వాసాన్ని మరింత మెరుగుపరచాలన్నదే సభ్యుల ఆశయం కావాలని శ్రీ నాయుడు పేర్కొన్నారనీ, సమన్వయ కమిటీలోని అయిదుగురు సభ్యులు జిల్లా మంత్రి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు సమన్వయ కమిటీ కార్యనిర్వాహక సభ్యుడు మొదలుగా గలవారు ఎప్పటికప్పుడు కార్యకర్తలను కలుస్తూ, వారి సమస్యలను తీరుస్తూ ప్రజలలో విశ్వాసాన్ని పెంచుకోవాలని తెలుగుదేశంపార్టీ నాయకుడు అన్నారని తెలుస్తోంది.

రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీని పటిష్టం చేసి, తిరిగి అధికారంలోకి రావడానికి కృషిచెయ్యాలని శ్రీ చంద్రబాబునాయుడు సమన్వయ కమిటీ సభ్యులను కోరారని తెలుస్తోంది.

కొన్ని జిల్లాలలో పేరుకుపోయిన అసంతృప్తి వాదులను తిరిగి సమీకరించుకుని వారందరిని కలుపుకుని పార్టీ పటిష్టత కోసం కృషి చెయ్యాలని ఆయన అన్నట్లు తెలిసింది.

తెలుగుదేశం పార్టీకి చెందిన అనుబంధ సంస్థలు 'తెలుగు మహిళ', 'తెలుగురైతు' 'తెలుగు విద్యార్థి' మొదలగు వాటి సహాయంతో వివిధ జిల్లాలలోను ఏజెన్సీ ప్రాంతాలైన విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లా మొదలగు ప్రాంతాలలో విస్తృత స్థాయిలో పార్టీ కార్యకలాపాలను, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రచారం చెయ్యాలని శ్రీ చంద్రబాబునాయుడు కోరినట్లు తెలుస్తోంది.

13 జిల్లాల ప్రతినిధులు వచ్చారు

మంగళవారం సమన్వయ కమిటీ సమీక్షా సదస్సులో పాల్గొనేందుకు రాయలసీమలోని 4 జిల్లాలు కోస్తా ఆంధ్రాకి చెందిన 9 జిల్లాల ప్రతినిధులైన జిల్లా మంత్రులు, జిల్లా పరిషత్ చైర్మన్లు, పార్టీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు తదితరులంతా హాజరయ్యారు.

కాంగ్రెస్‌పటిష్టతకుచర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 : రాష్ట్ర కాంగ్రెస్ (ఐ) పార్టీలో ప్రబలిన అసంతృప్తి జ్వాలను చల్లార్చి రానున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పార్టీని ఒకే త్రాటిపైకి తీసుకురావడానికి కాంగ్రెస్(ఐ) లెజిస్లేచర్ పార్టీ పూనిక తీసుకోవాలని సంకల్పించినట్లు తెలిసింది.

కాంగ్రెస్ (ఐ) పార్టీలోగల వివిధ వర్గాల మధ్య సమన్వయం పెంపొందించటానికి ఇటీవల ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి నియామకం చేసిన కొన్ని జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీలను తిరిగి పరిశీలించవలసిందిగా డాక్టర్ చెన్నారెడ్డితో చర్చలు జరపడానికి కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డిని పంపటానికి కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీలోని పలువురు శాసనసభ్యులు సంకల్పించినట్లు తెలిసింది.

ఈ అంశాలను కూలంకషంగా చర్చించటానికి కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీ త్వరలో సమావేశం ఏర్పాటు చేయడానికి ఈ నాయకులు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.

జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీల నియామకం విషయంలో ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీ నాయకునితోగాని, ఆయా జిల్లాలలోని శాసనసభ్యులతోగాని చర్చించక పోవటం పట్ల కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీలోని పలువురు అసంతృప్తితో వున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ చెన్నారెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తీసుకోవలసిన చర్యలను లెజిస్లేచర్ పార్టీలోని శాసనసభ్యుల సలహాలతో తీసుకొని వుంటేనే సబబుగా వుండేదని కొందరు కాంగ్రెస్ శాసనసభ్యులు ఆంధ్రపత్రిక ప్రతినిధితో అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ అధ్యక్షుడు డా. మర్రిచెన్నారెడ్డి సమర్థుడు, చతురుడు, అనుభవజ్ఞుడైన రాజకీయ నాయకుడే, ఆయన సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయడానికి వీలులేదు. అయితే కాంగ్రెస్ (ఐ) పార్టీలోని వివిధగ్రూపులను కలపికట్టుగా పరిగణనలోకి తీసుకొని ముందుకు పోతే కాంగ్రెస్ (ఐ) పార్టీ రానున్న ఎన్నికలలో విజయం పొందుతుందని కొందరు కాంగ్రెస్ (ఐ) ఎం.ఎల్.ఎ.లువ్యాఖ్యానించారు.

జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీల అధ్యక్షుల నియామకంలో సమర్థత లేని కొందరిని డి.సి.సి. (ఐ) అధ్యక్షులుగా నియమించడం వల్ల పార్టీ దెబ్బతినే అవకాశాలు వున్నాయని ఇటువంటి తొందరపాటు చర్యలను ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు సరిదిద్దితే తెలుగుదేశం పార్టీని, రానున్న ఎన్నికలలో సునాయాసంగా ఎదుర్కొనవచ్చునని పలువురు ఎం.ఎల్.ఎ.లు అభిప్రాయం వ్యక్తం చేశారు.

జిల్లా కాంగ్రెస్ (ఐ) కమిటీలలో 50 శాతం షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం కల్పించాలనే విషయంలో కాంగ్రెస్ (ఐ) పార్టీ లోని అసంతృప్తి వాదులకు కాంగ్రెస్ (ఐ) అధిష్టాన వర్గం ఇచ్చిన హామీ విషయంలో మార్పులు చేర్పులు చేయడానికి డా. చెన్నారెడ్డికి అధిష్టాన వర్గం అధికారం ఇచ్చినట్లుతెలిసింది.

ఆఫీసర్‌ల మూకుమ్మడి సెలవు

హైదరాబాద్, జూలై 11 : ఆంధ్రప్రదేశ్ లోని 18 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన 10 వేల మంది అధికార్లు మంగళవారం మూకుమ్మడిగా సెలవు తీసుకున్నారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న డియర్‌నెస్ అలవెన్స్ పద్ధతిని, వేతనాల సవరణను, పింఛన్ పథకాన్ని ప్రభుత్వ అధికార్లతో సమానంగా ప్రభుత్వ రంగ సంస్థ అధికార్లకు కూడా అమలుపర్చాలని కోరుతూ వారు సెలవు తీసుకున్నారు.

అధికార్ల సంఘాల జాతీయ సమాఖ్య రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. ఎన్. రాజు, కార్యదర్శి శ్రీ ఇ. ఎమ్. లోతో విలేఖరులతో మాట్లాడుతూ'ముందు జాగ్రత్త చర్య'గా రాష్ట్రంలోని రామగుండం ఎరువుల సంస్థను సోమవారం మూసివేశారని తెలిపారు.

బందరు బి.ఇ.ఎల్. లో కొత్త పోకడ

వేతన స్కేళ్లను సవరించాలనీ, సర్వీసు నిబంధనలను మెరుగుపరచాలనీ కోరుతూ ప్రభుత్వ రంగ సంస్థల అధికారుల జాతీయ సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు నేడు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు సామూహికంగా సెలవు పెట్టారు.

అయితే మచిలీపట్టణంలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) అధికారులు విధులకు హాజరై ఒకరోజు సెలవును సరెండర్ చేసి నిరసన తెలపటంతో కొత్త పుంతలు తొక్కారు.

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అదనపు జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. బి. రామచంద్రరావు యు. ఎస్. ఐ. తో మాట్లాడుతూతమ సంస్థలో పనిచేస్తున్న 65 మంది అధికారులూ నిరసన తెలుపుతూ ఒకరోజు కాజువల్ లీవును సరెండర్ చేస్తూ ఒక లేఖ ఇచ్చినట్లు తెలిపారు.

తమిళనాడులో

ప్రభుత్వరంగ సంస్థల అధికారుల జాతీయ సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు ఆ సంస్థ అనుబంధంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు నేడు సామూహికంగా సెలవు పెట్టారు.

స్థానిక స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్‌లో మేనేజర్లు సామూహిక సెలవు పెట్టడంతో పనులకు తీవ్ర అంతరాయం కలిగినట్లు తెలియవచ్చింది.

ప్రభుత్వరంగ సంస్థల ఆఫీసర్‌లు, కేంద్ర డి. ఏ. సూత్రం తమకు వర్తింపచేయాలనీ, వేతనాలు సవరించాలనీ కోరుతూ విధులకు హాజరుకాకుండా మూక ఉమ్మడిగా కాజువల్ సెలవు పెట్టారు.

గత నెలలో ప్రభుత్వరంగసంస్థల అధికార్లు పరిశ్రమల మంత్రి శ్రీ జె. వెంగళరావుకు 30 రోజుల కాజువల్ సెలవు చీటీలు అందచేశారు.

ఎన్. సి. ఓ. ఏ. ఇచ్చిన పిలుపుపై ఆఫీసర్‌లు నేడు యీ రీతిగా నిరసన వ్యక్తం చేశారు.

డిగ్రీల డాబే వృత్తివిద్యకు అవరోధం

న్యూఢిల్లీ, జులై 11: ఉద్యోగ అవకాశాలకు డిగ్రీలు అవసరమన్న దృక్పథం, విద్యార్థులను సీనియర్ సెకండరీ స్థాయిలో వృత్తి విద్య వైపు మళ్ళించడానికి అవరోధంగా ఉంది. హైయ్యర్ సెకండరీ స్థాయిలో 1990 నాటికి పదిశాతం విద్యార్థులను వృత్తి-విద్య వైపు మళ్ళించడానికి జాతీయ విద్యా విధానం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే అనుకున్నంతగా ఈ లక్ష్యాలను చేరుకోవడంలేదని అధికార వర్గాలు తెలుపుతున్నాయి. హర్యానా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో మాత్రం ఈ విషయంలో కొంత అభివృద్ధిని సాధించాయి. ప్రభుత్వ కార్యక్రమం అంతగా సఫలం కాకపోవడానికి డిగ్రీల దృక్పథమే కాక ఇతర కారణాలు కూడా ఉన్నాయి. వృత్తి విద్యా కోర్సు సరిగా లేకపోవడం, శిక్షణ ఇచ్చిన తర్వాత ఉద్యోగం కల్పించక నిపుణులను ఉపయోగించుకోక పోవడం వలన ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరడంలేదు. అంతేకాకుండా శిక్షణాకాలం కూడా తగినంతగా లేదు.

సెకండరీ విద్యాస్థాయిలో వృత్తి విద్యను ప్రవేశ పెట్టడంలో సమస్యలను గురించి కేంద్ర విద్యాసలహా బోర్డు ఇటీవల చర్చించింది. వృత్తివిద్యా కోర్సులను మెరుగుపరిచి, వృత్తివిద్యా ప్రత్యేక సబ్జెక్టులకు 70 శాతం సమయాన్ని కేటాయించాలని వీరితో ఒక అభిప్రాయానికి వచ్చారు. మార్కెట్ డిమాండ్ ఉన్న కోర్సులలో శిక్షణ ఇస్తే శిక్షణ పొందిన విద్యార్థులలో అసంతృప్తి తొలుగుతుందని వీరు తెలిపారు. పాడి అభివృద్ధి, పారా మెడికల్, కంప్యూటర్ రంగాల్లో నిపుణుల కొరత ఉందని బోర్డు కమిటీ తెలిపింది. కేంద్రం ఇస్తున్న ప్రోత్సాహాన్ని ఉపయోగించుకుని శిక్షణా సదుపాయాలను మెరుగు పరచాలని, వృత్తివిద్యకు తగిన ప్రచారం చేయాలని అధికారులు పేర్కొంది. వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులను చేర్చుకునేందుకు వీలుగా అన్ని స్థాయిలలోను నియామక నిబంధనలను మార్పు చేయాలని కమిటీ పేర్కొంది.

యాజమాన్యం నిర్వహణ తీరు సరిగా లేకపోవడమే దీనికి ఆదరణ లేకపోవడానికి ముఖ్యకారణమని అధి అభిప్రాయ పడింది. రాష్ట్రాలలోను, కేంద్ర పాలిత ప్రాంతాల్లోను ఈ పథకం అమలు చేసేందుకు కార్యనిర్వహణ వర్గాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది.

విశాఖ థెర్మల్‌కు కేంద్రం అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11: విశాఖపట్నంలో వెయ్యి మెగావాట్ల థర్మల్ విద్యుత్ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

ఈ ప్రాజెక్టుకు కావల్సిన బొగ్గును ఒరిస్సాలోని తాకచేరునుంచి సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు మంగళవారం విలేఖరులకు తెలియజేసారు. కేంద్రం అనుమతి ఇవ్వడం పట్ల హర్షం ప్రకటించారు.

విజయవాడ థర్మల్ కేంద్రం మూడవదశ పథకాన్ని 210 మెగావాట్ల స్థాపన రెండు యూనిట్లను మూడు, నాలుగవ దశలకింద చేపట్టడానికి కేంద్రం ఆమోదించిందని ఆయన అన్నారు.

విజయవాడ, విశాఖపట్టణం థర్మల్ కేంద్రాలకి జీవితబీమా సంస్థ 30 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిందని ఆయన చెప్పారు.

విశాఖపట్టణం థర్మల్ కేంద్రం మొదటి దశను 8వ ప్రణాళిక మూడవ సంవత్సరంలో చెపట్టనున్నట్లు, ఆ తర్వాత నాలుగు, ఐదు దశలను మరోసారి చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

విశాఖలో థర్మల్ కేంద్రానికి ప్రభుత్వం 11 వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు, అదేకాక దాని ప్రక్కనే ఉన్న 9 వందల ఎకరాల ప్రైవేట్-భూమిని కూడా సేకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు, విశాఖ థర్మల్ స్టేషన్‌ను ఆదర్శకేంద్రంగా తీర్చిదిద్దేందుకు, గంగవరం పోర్టును అభివృద్ధి చేసేందుకు నిర్ణయించినట్లు శ్రీ ఎన్.టి.ఆర్. తెలిపారు.

బొగ్గు లింకేజ్ గురించి కేంద్ర ప్రభుత్వానికి తాను లేఖ వ్రాసినట్లు శ్రీ ఎన్.టి.ఆర్. తెలిపారు. అయితే మనకు దగ్గరలో ఉన్న సింగరేణి కాలరీస్‌నుండి కాకుండా ఒరిస్సాలోని తాకచేరు నుంచి బొగ్గు ఇచ్చేందుకు అంగీకారం ఇచ్చారని ఆయన తెలిపారు.

మన రాష్ట్రంలో కొత్తగూడెంలో గల సింగరేణి కాలరీస్‌లో సంవత్సరానికి 14 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంటే మన రాష్ట్రం కేవలం 2.5 మిలియన్ల టన్నుల బొగ్గును మాత్రమే వినియోగించుకుంటున్నామని ఆయన తెలిపారు.

మన సంపదను మనం వాడుకోకుండా ఎవరో వాడుకొంటున్నారని అలా కాకుండా మన రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు ఇక్కడ ఉత్పత్తి అయ్యే బొగ్గునే వినియోగించుకోవలసిన అవసరం ఉందని ఇందుకోసం కేంద్రానికి లేఖ రాయనున్నట్లు ఆయన తెలిపారు.

విశాఖ థర్మల్‌పవర్ స్టేషన్ 1994-95 నాటికి పనిప్రారంభించవచ్చునని శ్రీ ఎన్.టి.ఆర్. తెలిపారు.

విద్యుత్‌కోతకు స్వస్తి

హైదరాబాద్, జూలై 11: జంటనగరాలలోనూ, రాష్ట్రంలోని యితర పట్టణాలలోనూ ప్రస్తుతం ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గంటచొప్పున అమలులో ఉన్న విద్యుత్‌కోతను గురువారం నుండి ఎత్తివేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు ప్రకటించారు.

హైటెన్షన్ వినియోగదారులకు ప్రస్తుతం విధిస్తున్న విద్యుత్ కోతను ఎత్తివేసే విషయమై రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధికారులు, పారిశ్రామిక వేత్తలు ఈనెల 21 -22 తేదీలలో సమావేశం జరిపి సాధ్యాసాధ్యాలను గురించి చర్చిస్తారని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో జల విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో పట్టణాలలో ఉదయం గంట, సాయంత్రం పూట గంట విద్యుత్ కోతను గత నవంబర్ నెలలో విధించారు అలాగే హైటెన్షన్ వినియోగదారులకు 60 శాతం విద్యుత్‌కోత ప్రస్తుతం అమలులో ఉంది.

వర్షాలు కురుస్తుండటంతో నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్‌లలో నీటి మట్టం స్థాయి పెరుగుతున్నందున జల విద్యుదుత్పాదన పెరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి ఢిల్లీ పయనం

మద్రాస్, జులై 11: ఉపరాష్ట్రపతి డాక్టర్ శంకర్ దయాళ్-శర్మ, తన మూడురోజుల తిరుపతి పర్యటన ముగించుకుని ఒక ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లారు.

శ్రీ శర్మ దంపతులు తిరుపతి నుండి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

శ్రీలంకకు రాజీవుని దూత

న్యూఢిల్లీ, జులై 11 : శ్రీలంక నుండి భారత్ శాంతిసేన ఉపసంహరణ విషయంలో చేర్పడిన ప్రతిష్టంభనను తొలగించే కృషిలో భాగంగా భారత్ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ తన వ్యక్తిగత దూతగా శ్రీ బి.జె. దేశ్‌ముఖ్‌ను బుధవారం వాడుకొంటో పంపనున్నారు. శ్రీ దేశ్‌ముఖ్ ప్రధాని ప్రిన్సిపల్ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

శ్రీలంక అధ్యక్షుడు శ్రీ ఆర్. ప్రేమదాస నుద్దేశించి శ్రీ రాజీవ్ గాంధీ వ్రాసిన ఒక లేఖను శ్రీ దేశ్‌ముఖ్ తన వెంట తీసుకువెళ్తారు. విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు.

విదేశీ వ్యవహారాల శాఖలో శ్రీలంక ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్న శ్రీ కులదీప్ నయ్యర్ కూడా శ్రీ దేశ్‌ముఖ్ వెంట కొలంబో వెళతారు.

ఏ సమయంలోనైనా, ఎక్కడైనా, ఏ స్థాయిలోనైనా శ్రీలంకతో చర్చలు జరిపేందుకు భారత్ వ్యతిరేకిగాదని గత వారం ఆ ప్రతినిధి స్పష్టంచేశారు.

శ్రీలంక విదేశాంగమంత్రి శ్రీ రంజన్ విజెరత్నే కొలంబోలో మాట్లాడుతూ శ్రీలంక నుండి భారత్ శాంతిసేన ఉపసంహరణ విషయమై చర్చలు జరిపేందుకు తాను న్యూఢిల్లీ పంపకపోవడం లేదనీ, ఈ విషయమై చర్చలు జరపాలని భారత్ కోరిన క్షణంలో తన ప్రతినిధిని కొలంబో పంపనున్నట్లు ప్రకటించిన విషయం పాఠకులకు విదితమే. ఆ ప్రకటనకు ప్రతిస్పందనగా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి పై ప్రకటన ఇవ్వటం జరిగింది.

జులై 29వ తేదీగా భారత్ తన శాంతిసేనను ఉపసంహరించాలని శ్రీ ప్రేమదాస బహిరంగంగా డిమాండ్ చేసినప్పటికీ, ఈనెల 3వ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీకి వ్రాసిన

(మిగతా 2వ పేజీలో)

అష్టపది

మహా 'సృష్టి' కార్యంలో
కుదుములాయె కాట్లు !
సర్వసంగ త్యాగి కేల
వెండి పావుకోట్లు !!
మేనకతో సరసాలకు
రాచరికపు తీవి !
కష్ట మెంత తెచ్చితివే
మీనాక్షీ దేవి !!

- మధుర

జూలై 1
బ్యూటీ స్పెషల్ కలువబాల

84 పేజీలు
రు 3-50
మాత్రమే!
రు. 1000/- బహుమతుల వివరాలు

ప్రత్యేక బ్యూటీ వ్యాసాలు
- బ్యూటీ క్లినిక్స్ ఎందుకు?
- డ్రెస్ డిజైనింగ్ కార్టిగాన్ నేలా చేయాలి?
- 'ట్రా' వాడేలు
- స్వయంగా శాంపూ వాడేలు
- పెళ్ళికి తాళిబొట్టు అవసరమా?
- అర చేతులు-గోళ్ళు వాడాలు ఆరోగ్యంగా

లతో పాటు మరెన్నో అందానికి సంబంధించిన వివరాలు
కథలు సీరియల్స్

శీర్షికలతో పాటు
బ్రాసియా గారింటావు
ఫ్యాషన్ ఉచితంగా
అందుకోండి

చీరాలలో హత్య

చీరాల, జూలై 11 (నవవార్త) : మరియం పేటకు చెందిన డాక్టర్ ఎ. కోటయ్య (40) సోమవారం రాత్రి పోలీస్ స్టేషన్ సమీపంలో కత్తిపోట్లకు గురై మరణించారు. మోహన్ బార్ నుండి తిరిగి వస్తుండగా కోటయ్య హత్య గావించబడ్డాడు. జాన్ పేటకు చెందిన చిట్టిబాబు అని పిలవబడే తెలగతోటి అంజయ్య అనే వ్యక్తి ఈ హత్య చేశాడని ఆరోపించబడుతోంది. ఈ హత్యకు పాత కక్షలే కారణమని తెలిసింది. కోటయ్య ఛాతీపై మూడు కత్తిపోట్లు ఉన్నాయి. పోలీసులు కేసు నమోదు చేశారు. శవాన్ని పోస్టుమార్టంకు పంపారు. అంజయ్య కోసం గాలిస్తున్నారు.

ఎం.పి.ల సమావేశం

హైదరాబాద్, జూలై 11: తెలుగుదేశం పార్లమెంటు సభ్యుల సమావేశం ఈనెల 15న ముఖ్యమంత్రి నివాసంలో జరుగుతుంది.

ఏజెంట్లు కావలెను

1990కాలెండర్లు, కీ చెయిన్లు, డైరీలు, నాట్రక్స్‌కు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్, బోనస్.
Sakthi Trading Corporation,
Post Box No.95, Sivakasi.

ఏజంట్లు కావలెను

1990కాలెండర్లు, కీచెయిన్లు, స్టిక్కర్లుకు ఆర్డర్లుబుక్ చేయు ఏజంట్లు కావలెను. హెచ్చుకమీషన్, బోనస్.
RAJ FINE ARTS,
P.Box No.312, Sivakasi-626123

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్
(ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్)
కలీనా క్యాంపస్, డి.వి. రోడ్, సాంతాక్రూజ్, బొంబాయి-61

ఫిషరీస్ గ్రాడ్యుయేటింగ్ కోర్సులకు ప్రవేశం:

దిగువ పేర్కొనబడిన వివరాల ప్రకారం ఫిషరీస్ సైన్స్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సులకు ప్రవేశానికై దరఖాస్తులు కోరబడుచున్నవి.

1) సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ (CIFE) బొంబాయి.

ఫిషరీస్ సైన్స్‌లో రెండు సంవత్సరముల దీర్ఘకాల పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సు 1.7.1989 నుండి ప్రారంభమగును.

అర్హతలు: అభ్యర్థి ఒక పార్యాంశంగా డిగ్రీ. అభ్యర్థులలో కనీసం 50% మార్కులు పొంది వుండాలి. (ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థుల విషయంలో 45% మార్కులు) ఎంఎస్‌సి ఉత్తీర్ణులైన వారికి ప్రాధాన్యత యివ్వబడును.

వయసు: కోర్సు ప్రారంభ తేది నాటికి 30 యేండ్ల లోపు వుండవలెను, ఎస్‌సి/ఎస్‌టి అభ్యర్థులకు 3 ఏండ్ల సడలింపు వుంటుంది.

సీట్ల సంఖ్య: 3 నుండి 5

అభ్యర్థులు వారి దరఖాస్తులను రెండు కాగితంపైన వారి పేరు (పెద్ద అక్షరాలలో, విడనాడిన, పుట్టిన తేది, కులం, పొందిన మార్కులు కాకుండా, మరియు అర్హతలు మరియు మార్కుల షీట్ల అటెస్టెడ్ కాపీలు జతపర్చి సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ కలీనా కాంపస్ డి.వి. రోడ్, సాంతాక్రూజ్, బొంబాయి-400061 వారికి జులై 22, 1989 లోగా పేదనట్లు పంపవలెను. davp 935 (4) 89

ఆల్ ఇండియా రేడియో : న్యూస్ సర్వీసుల విభాగం

న్యూస్‌రీడర్-కమ్-ట్రాన్స్‌లేటర్ (తెలుగు) గ్రేడు II కేటగిరిలో 'ఆర్టిస్ట్'గా నియామకంవలై అర్హులైన అభ్యర్థుల నుండి నిర్ణీత పారములో దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ న్యూస్ సర్వీసెస్, ఆల్‌ఇండియా రేడియో, న్యూఢిల్లీ వారిచే కోరబడుచున్నవి.

ఖాళీల సంఖ్య: ఒకటి: ఉద్యోగం ఢిల్లీలో మరియు ఇది షెడ్యూలుకులం వారికి రిజర్వు చేయబడినది.

ఉద్యోగవివరాలు: ముఖ్యంగా అనువాదం (ఇంగ్లీషు నుంచి తెలుగు భాషలోకి తెలుగు నుండి ఇంగ్లీషుకు పరస్పరం) మరియు వార్తాంశ పదవులు (అవసర మైన మేరకు రిహార్సల్స్‌లోచేరి) వార్తా వ్యాఖ్యానం మరియు ఇతర వార్తా వివరాలను మైక్రోఫోను ద్వారా చదవడం మరియు ఆయా సమయంలో నిర్వహించవలసిన ఇతర బాధ్యతలు చేపడుతూంటాడు.

తప్పనిసరి అర్హతలు:
ఎ) గుర్తింపబడిన విశ్వవిద్యాలయంనుండి డిగ్రీ లేదా తత్సమానమైనది.
బి) ప్రసారానికి అనువుగాఉండే గ్రాంథ్యమైన కంఠం.
సి) తెలుగుభాషలో ప్రావీణ్యం.
డి) సరియైన ఉచ్చారణ, భాష మరియు మాడ్యులేషన్.
ఇ) ఇంగ్లీషు నుండి తెలుగులోకి తప్పుల్లేకుండా త్వరగా అనువదించగల నైపుణ్యం.
ఎఫ్) మంచి దారితీయు మరియు అంతర్జాతీయ విషయజ్ఞానం.
జి) భారతదేశం మరియు విదేశాలలో గల ప్రముఖ వ్యక్తుల పేర్లతో పరిచయం.
హెచ్) వార్తాపత్రికలు, వార్తా సంస్థలు లేదా ఎజెన్సీస్ లందు 2సంవత్సరాల అనుభవం.

కోరదగినవి:
ఎ) ఒక ఇతర భారతీయ భాష పరిజ్ఞానం.
బి) దేవనాగరి భాషలో పరిజ్ఞానం.
సి) ఇతర పిరియాడికల్స్‌కు లేదా పుస్తకాలను లేదా రేడియో కొరకై వ్రాయుటలో అనుభవం.

వయసు: 1-7-1989 నాటికి 21 మరియు 35 ఏండ్ల మధ్య.

ఆల్‌ఇండియా రేడియో స్టేషన్ ఆఫీసులలో న్యూస్‌రీడర్/న్యూస్‌రీడర్-కమ్-ట్రాన్స్‌లేటర్‌గా పనిచేయు తాత్కాలిక ఉద్యోగులు/ఆర్టిస్ట్ / స్టాఫ్ ఆర్టిస్ట్ విషయంలో 40 ఏండ్ల వరకు సడలింపబడును.

జీతం స్కేలు: రు. 3000-100-3500-125-4500 నుండు రు. 3000/- మరియు ఆర్టిస్ట్‌లకు అనుసరించబడు ఇతర అలవెన్సులు.

దరఖాస్తు ఫారములు డైరెక్టర్ ఆఫ్ న్యూస్ సర్వీసెస్, ఆల్ ఇండియా రేడియో, న్యూఢిల్లీలోని కార్యాలయం నుండి ఒకొక్కటి 0-25 పైసలు (అరవదిమూడు పైసలు) మనిఆర్డరు లేదా నగదు ద్వారా చెల్లించి పొంద వచ్చును.

అభ్యర్థి దరఖాస్తులోపాటు దరఖాస్తు రుసుం రు. 1.25లను డైరెక్టర్ ఆఫ్ న్యూస్ సర్వీసెస్, ఆల్‌ఇండియా రేడియో న్యూఢిల్లీ వారిపైన తీసిన క్రాసుచేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించవలెను. ఎటువంటి పరిస్థితులలోను రుసుం వాపసు చేయబడదు.

దరఖాస్తు ఫారములు డైరెక్టర్ ఆఫ్ న్యూస్‌సర్వీసెస్, ఆల్ ఇండియా రేడియో, బ్రాడ్‌కాస్టింగ్‌హౌస్, పార్లమెంటు స్ట్రీట్, న్యూఢిల్లీ వారికి ఆగస్టు 14, 1989 నాటికి చేరువట్లు పంపవలెను. ఆగస్టు 14, 1987 నాటి తర్వాత అందుకోబడిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితిలో పరిశీలించబడవు. దరఖాస్తుఫారములు ఆగస్టు 7, 1989నాటి తదిపరి అమ్మబడవు

ఇప్పటికే ప్రదర్శన సర్వీసులో పనిచేయుచున్న వ్యక్తులు తమ దరఖాస్తులను ప్రొపర్ సరియైన మార్గంలో పంపవలెను. లేనిపక్షంలో దరఖాస్తులు తిరస్కరించబడును.

అభ్యర్థులు ఆల్ ఇండియా రేడియో, హైదరాబాద్ వద్ద జరుపబడు పరీక్షలు మరియు ఇంటర్వ్యూనకు వారి స్వంత ఖర్చుల మీదనే హాజరుకావలసి యుండును

అభ్యర్థులను పరీక్షలు/ఇంటర్వ్యూలకు పిలుచునపుడు ఉన్నత అర్హతలు మరియు విస్తారమైన అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత యివ్వబడును

ఎంపికైన అభ్యర్థి భారతదేశంలోని ఏ స్టేషన్/ఏ ప్రాంతానికైన బదిలీ చేయబడవచ్చును.

ఎంపికైన అభ్యర్థులు ప్రస్తుతం నెలసరి కాంట్రాక్టుమీద నియమించబడి అటు పిమ్మట సెక్షన్ బోర్డువారిచే 5 సంవత్సరాల రెగ్యులర్ కాంట్రాక్టు నిమిత్తము పరిశీలింపబడుదురు. కాంట్రాక్టుయొక్క ఇతర రెగ్యులర్స్ ఆర్టిస్ట్ పనితనంపై స్క్రీనింగ్ కమిటీచే యివ్వబడిన నివేదికపై ఆధారపడి ఉండును.

అభ్యర్థి ఎంపికకు ముందు లేదా అటు పిమ్మట ఆమె/అతడు వాస్తవ వివరాలను కావాలని సంతృప్తిగా ఉందారని తెలిసినపక్షంలో అతని/ఆమె అభ్యర్థిత్వం రద్దు పరచబడును.

ఏ విధమైన విపర్యాసం చేయించుకొన్నదా అభ్యర్థిని అనర్హులుగా చేయును.
davp 690 (169) 89

అమెరికా ఉపగ్రహం పతనమయ్యే ప్రమాదం

కేప్‌కాల్(ఫ్లారిడ్), జులై 11: వచ్చే జనవరిలో ఒక పెద్ద బస్సంతటి ఉపగ్రహం వాతావరణం గుండా మండిపోతూ 11 "తునకలై భూమండలంపై పడుతుందని 'నాసా' వెల్లడించింది.

భూమ్యాకర్షణ శక్తి ఈ ఉపగ్రహాన్ని విశ్వాంతరాళంలో నిర్దిష్ట ప్రాంతానికి లాగుతోంది. ఆ ప్రాంతం నుండి అది పతనమయ్యేప్పుడు వాతావరణ పొరలో ప్రవేశించి మండిపోతుంది. దాని శకలాలు భూతలంపై పడతాయి. అయితే యిందువల్ల ఆ శకలాలు పడే ప్రాంతంలో జనం నష్టమయ్యే, లేదా కష్టాలకు గురయ్యే సావకాశం అట్టే కనిపించదు.

10 ఏండ్ల క్రితం కక్ష్యనుండి "స్కైలాబ్" యిలాగే పడిపోతుందన్నప్పుడు జనం విపరీతంగా భయపడిపోయారు.

ఇప్పుడు ఈ పెద్ద ఉపగ్రహం భూతలంపై పడిపోక ముందే దానిని చేజిక్కించుకునేందుకు అమెరికా అంతరిక్ష సంస్థ విశ్వప్రయత్నం చేస్తోంది. ఈ ఉపగ్రహ పతనం వల్ల చాలా మంది అమెరికనులకు ఏమీ భయం లేదు. ఎందుకంటే యిది హవాయ్, ఫ్లారిడా, దక్షిణ టెక్సాస్‌ల మీదుగా పోతుంది. దీనివల్ల పశ్చిమ ఐరోపావాసులకుగాని రష్యనులకుగాని, చైనీయులకుగాని ప్రమాదమేమీలేదు.

ఆఫ్రికా, దక్షిణ అమెరికా, భారత్, ఆగ్నేయ ఆసియా, ఆస్ట్రేలియా మీదుగా పోతుంది. దీని బరువు 10.7 టన్నులు. దీని పొడవు 9 మీటర్లు. దీని వ్యాసము 4 మీటర్లు.

అంతరిక్షంలో చాలాకాలం వుండేందుకు వనరుల గురించి తెలుసుకునేందుకు ఈ ఉపగ్రహం ప్రయోగించబడింది. దీనికి, దీనిలో వుంచిన ప్రయోగ పరికరాలను రక్షించే ప్రయత్నంగా డిశంబరు 18న అంతరిక్ష నౌక "కొలంబియా"ను 'నాసా'ప్రయోగించదలచింది. కొలంబియాలో దాని చోదకులు వుంటారు. కొలంబియాకు వున్న 18 మీటర్ల పొడవు "యాంత్రిక చేయి"తో దారి తప్పిన ఈ ఉపగ్రహాన్ని పట్టి లాగడం జరుగుతుందని కొలంబియా "కార్గోబే"లోకి ఉపగ్రహాన్ని చేర్చి భూతలానికి తేవాలన్నది 'నాసా' ఆలోచన.

ఈ ఉపగ్రహం 1991 వరకు అంతరిక్షంలోవుంటుందని, దానిని చేజిక్కించుకుని భూతలానికి తీసుకువచ్చేందుకు చాలా వ్యవధి వుందని కొందరు శాస్త్రజ్ఞులు వూహిస్తున్నారు. అయితే సూర్యమండలంలో జరిగే ప్రక్రియ ఉధృతమవడం వల్ల భూతల వాతావరణం విస్తరిల్లి, దట్టమైన గాలి పైపొరలకు పోతోంది. ఫలితంగా ఉపగ్రహం భూతలంపైపు లాగివేయబడటం ఎక్కువైంది. ఉపగ్రహం నెమ్మదిగా భూతలానికి దగ్గరగా త్రోసివేయబడుతోంది.

1984 ఏప్రిల్‌లో అంతరిక్షనౌక 'ఛాలెంజర్' ఈ ఉపగ్రహాన్ని కక్ష్యలో వదిలింది. 10 నెలల తరువాత దీనిని మరో అంతరిక్షనౌక చోదకులు భూతలానికి తీసుకురావలసింది.

బొంబాయిలో రాజ్ కపూర్ కాంస్య విగ్రహం

బొంబాయి, జులై 11 : ప్రముఖ హిందీ నటుడు, దర్శకుడు, నిర్మాత స్వర్గీయ రాజ్ కపూర్ కాంస్య విగ్రహాన్ని అక్టోబర్‌లో ఇక్కడ ప్రతిష్ఠించనున్నారు. ఈ విగ్రహాన్ని సుప్రసిద్ధ శిల్పి శ్రీ జి. ఎల్ నారాయణ్ రూపొందిస్తున్నారు.

ఈ నిలువెత్తు విగ్రహం శ్రీ రాజ్ కపూర్ ప్రాణ ప్రతిష్ఠ చేసిన 'శ్రీ 420' చిత్రంలోని పాత్రను పోలి వుంటుంది. ఆ చిత్రంలో రాజ్ కపూర్ తెగిన పాద రక్షలను, చిరిగిపోయిన దుస్తులను ధరించాడు. అంతేగాక తన సామగ్రిని ఒక కర్ర చివరి భాగంలో కట్టి ఆ కర్రను భుజంపై మోస్తూ వుంటాడు. ఇదే భంగిమలో విగ్రహాన్ని రూపొందిస్తున్నట్లు విగ్రహ రూప శిల్పి శ్రీ నారాయణ్ వివరించారు. సాయం సమయాలలో ప్రజలు విహరించే దక్షిణ బొంబాయిలోని సముద్ర తీర ప్రాంతంలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తారు.

ఈ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను ఆహ్వానించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.

కరాచి కాల్పుల్లో ఎనిమిదిమంది మృతి

కరాచి, జూలై 11 : కరాచిలోని లాయరి ప్రాంతంలో జరిగిన కాల్పుల సంఘటనలో కనీసం 8 మంది మరణించారని, 20 మంది గాయపడ్డారని తెలియవచ్చింది.

కాల్పుల సంఘటన జరిగిన తర్వాత భద్రతాదళాలు తుపాకులు పుచ్చుకుని వాహనాలలో సహరా తిరిగారు.

బలోచ్ ఇత్తేహాద్ రబీతా కమిటీకి, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ సభ్యుని హత్యకు నిరసనగా వారు సమ్మె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘర్షణ ప్రారంభం అయింది.

ముగిసిన బోడోబంద్

గౌహతి, జులై 11 : అఖిల బోడో విద్యార్థి సంఘం (ఉపేంద్ర వర్గం) ఇచ్చిన పిలుపు మేరకు 34 గంటల అస్సాం బంద్ నేటి ఉదయం 9 గంటలకు ముగిసింది. 16 మంది పోలీసులతో సహా మొత్తం 44 మంది ఈ బంద్ సమయంలో చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు.

బోడో తీవ్రవాదులు పోలీసుల ఇళ్లు తగలబెట్టడం వల్ల, వందలాది మంది పోలీసులు నిరాశ్రయులయ్యారు. "బోడో లాండ్" సమస్యపై చర్చలకు వచ్చేందుకు కేంద్రంపై వత్తిడి తీసుకురావడానికి ఆ సంఘం బంద్‌కు పిలుపు ఇచ్చింది.

పంచదార అమ్మకంపై కొత్త ఆంక్షలు

న్యూఢిల్లీ, జులై 11 : స్వేచ్ఛా విపణిలో పంచదార ధరల పెరుగుదలను అరికట్టేందుకుగాను పంచదార హోల్‌సేల్ విక్రయంపై గల ఆంక్షలను మరింతగా తీవ్రతరం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

నూతనంగా విధింపబడిన ఆంక్షల ప్రకారం ఒకే నగరం లేదా పట్టణం గల హోల్‌సేల్ డీలర్ అదే నగరం లేదా పట్టణంలోని మరో హోల్‌సేల్ డీలర్‌కు పంచదార అమ్మడం నిషేధింప బడింది. హోల్‌సేల్ వర్తకుడు తన వద్ద ఉన్న పంచదార సరుకువంతా చిల్లర వ్యాపారులకు మాత్రమే అమ్మవలసి ఉంటుంది.



అద్దంకివద్ద రెండు ఆర్.టి.సి. బస్సుల దోపిడీ

అద్దంకి, జులై 11 (నవవార్త): అద్దంకికి సమీపంలోఉన్న వలపర్ల, ధర్మవరం గ్రామాలమధ్య 9న రాత్రి 7.30 నిమిషాలకు చిలకలూరిపేట నుండి అద్దంకి వస్తున్న అద్దంకి ఆర్టీసిబస్ ఆపి కొందరు దుండగులు బరిశెల కర్రలతో బెదిరించి సుమారు 80 వేల రూపాయలు విలువైన బంగారు నగలు, నగదును దోచుకున్నారు. అదే సమయంలో అద్దంకి నుండి చిలకలూరిపేట పోవుచున్న చిలకలూరిపేటకు చెందిన ఆర్టీసి బస్ ఆపి, ఆ బస్సును దుండగులు దోచుకున్నారు. ఈ బస్సుల దోపిడి జరుగుతున్న సమయంలో ఒక మినీ ట్రాన్స్‌పోర్టు డ్రైవర్ వద్ద 11 వందల రూపాయలు దోచుకున్నారు.

చిలకలూరిపేట నుండి అద్దంకి వస్తున్న సమయంలో వలపర్లకొండవద్ద మలుపువద్ద 5 గురు దుండగులు బనియన్లు, నిక్కర్లు ధరించి ప్రయాణికులవద్ద వున్న బంగారు ఆభరణాలు పూర్తిగా దోచుకొన్నారు. ఆ బస్సులో 35 మంది ప్రయాణికులు వున్నారు. చిలకలూరిపేట పోవు బస్సులో 11 మంది ప్రయాణికులను కత్తులతో బెదిరించి వారివద్ద నున్న ఆభరణాలు దోచుకున్నారు. ఈ సంఘటనలో సుమారు 80 వేల రూపాయలు వరకు దుండగులు దోపిడి చేసినట్లు తెలియుచున్నది. ప్రయాణికుల కథనం ప్రకారం దుండగులు రోడ్డు అడ్డంగా రాళ్ళుపెట్టి బస్సును నిలుపుజేశారు. వెంటనే కండక్టరును బెదిరించి కండక్టరువద్ద వున్న క్యాష్‌బ్యాగ్ లాక్కొని, ఆ తరువాత ఇప్రయాణీకులను నిలుపుదోపిడీ చేశారని వాపోయారు. ఇదిలావుండగా దుండగులు మూడు భాషల్లోమాట్లాడుతున్నారని, వారు బ్లూ నిక్కర్లు ధరించారని వారు తెలిపారు. గత రెండు సంవత్సరములలో ఈప్రదేశంలో బస్సులను ఆపి దోపిడీ చేయటం ఇది నాల్గవసారి. అయినా పోలీసువారు గస్తీ తిరగనందున ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. తగినంత పోలీసు సిబ్బంది లేనందువలన ఎక్కువగా ఈప్రాంతంలో దోపిడీలు జరుగుతున్నాయి. దోపిడీ స్థలాన్ని ప్రకాశంజిల్లా ఎస్.పి సందర్శించారు కేసును అద్దంకి ఎస్ ఐ. దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్లకు రు. 40 లక్షలు

విజయవాడ, జులై- 11 (నవవార్త) : 'ఉడా' వారు ఇళ్ళు, కట్టడాలు కూల్చడమే తప్ప వేరే పని చేయరనే అపవాదు జనంలో ఉంది. అయితే కొన్ని పడగొట్టకపోతే మరికొన్ని మంచి పనులూ, ప్రజా సౌకర్యాలు జరగవని విజయవాడ, గుంటూరు, తెనాలి అర్బన్ డెవలప్‌మెంట్ వైస్-చైర్మన్ శ్రీ వై. చక్రధరరావు పేర్కొన్నారు.

మంగళవారం ఉదయం పాసిసిటేటివ్ మేనేజిమెంట్ ఉడా ఉద్యోగులకు 3 రోజులపాటు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఏటా 40-50 లక్షలు రోడ్ల నిర్మాణానికి వెచ్చిస్తున్నామన్నారు.

సహజంగా ప్రజలలో 'ఉడా' సంస్థపట్ల అసంతృప్తి ఉండటం సహజమని, అయితే ఉద్యోగులు ఈ సంస్థవల్ల ఉన్న ప్రజా సౌకర్యాలను విస్తృతంగా ప్రచారం చేయడంవల్ల ప్రజలు అర్థం చేసుకొనగలరని ఆయన అన్నారు.

ఉద్యోగులు తమ విధి నిర్వహణలో, ఎంతో ఓర్పు, తెలివితేటలు ఉపయోగించాల్సిన అవశ్యకత ఉందని, అందుకోసం కొంత రిలీఫ్ కూడా అవసరమని, కాస్త మానసిక విశ్రాంతి నిర్వహణలో మెలుకువలు తెలవడంకోసం ప్రజలు సన్నిహితంగా మెలిగి పట్టణాల అభివృద్ధికి కృషి చేయడం కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు శ్రీ రావు చెప్పారు.

వర్కర్స్ ఎడ్యుకేషన్ సెంటర్ రీజనల్ డైరెక్టర్ శ్రీ చింతా వెంకటేశ్వర్లు సభకు అధ్యక్షత వహించారు.

లంకకు దూత

(1వ పేజీ తరువాయి)

లేఖలో ఏ తేదీనీ పేర్కొనలేదు.

శ్రీలంక అధ్యక్షుడు శ్రీ ప్రేమదాస ఇంతవరకు ఈ విషయమై శ్రీ రాజీవ్‌గాంధీకి రెండు లేఖలు వ్రాశారు. రెండు సందేశాలకు కూడా పంపించారు.

శ్రీలంక నుండి భారత్ శాంతి దళాలు ఉపసంహరణకు భారత్ తీవ్రంగా ఆకాంక్షిస్తున్నదనీ, వాస్తవానికి శాంతిసేన ఉపసంహరణ గత జనవరిలోనే ప్రారంభమైనదని శ్రీ రాజీవ్‌గాంధీ తన సమాధానాలలో పేర్కొన్నారు. ఈ విషయమై ఇరుదేశాల మధ్య చర్చలు జరుగుతున్న సమయంలో శ్రీ ప్రేమదాస ఏకపక్షంగా జూన్ 1వ తేదీన గడువును పేర్కొన్నారన్నారు. ఉపసంహరణ విధానాలపై ఇరుదేశాలు సంప్రతింపులు జరపాలని శ్రీ రాజీవ్‌గాంధీ తెలిపారు.

కేంద్రప్రభుత్వ కార్యదర్శుల పదవుల మార్పు

న్యూఢిల్లీ, జులై 11 : కేంద్ర మంత్రివర్గ కార్యదర్శులలో సోమవారం నాడు పెద్దయెత్తున మార్పులు జరిగాయి. శ్రీ పి. బి. కృష్ణస్వామి ప్రణాళికా సంఘం కార్యదర్శిగా శ్రీ జె.ఎస్. బైజాల్ స్థానంలో నియమితులయ్యారు.

ప్రధానమంత్రి కార్యాలయంలో అదనపు కార్యదర్శిగా ఉన్న శ్రీ ఆర్.వాసుదేవన్‌ను అదే కార్యాలయంలో ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. ఆహార శాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్న శ్రీ ఎం.ఎం. ఎస్.శ్రీ వాస్తవ ప్రణాళికా సంఘంలో ప్రత్యేక కార్యదర్శిగా ఉంటారు

గ్రామీణ కార్మిక రంగంపై జాతీయ సంఘంలో కార్యదర్శి అయిన శ్రీ సురేష్ మాథుర్ కార్మిక శాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు. రక్షణ మంత్రిత్వశాఖలో అదనపు కార్యదర్శిగా ఉన్న శ్రీ అశ్వత్థనారాయణ్ మ గ్రామీణ కార్మిక రంగంపై జాతీయ సంఘంలో కార్యదర్శిగా నియమించారు.

ఆరుగురు దుర్మరణం

బూర్గంపాడ్, జులై 11 (నవవార్త): కుక్కునూరు మండలం కొండవల్లి గ్రామానికి 14 కి.మీ. దూరంలోగల రాజ్‌బాయి అడవి ప్రాంతంలోగల గుండాలవాగులో ప్రమాదవశాత్తు ఆరుగురు వ్యక్తులు పడి మరణించినట్లు అలస్యంగా అందిన సమాచారంవల్ల తెలిసింది వీరు ఒరిస్సా రాష్ట్రానికి చెందిన స్త్రీ, పురుషులు వీరు అడవిలో చెట్లు నరకడంకోసం వచ్చారు

గత గురువారంనాడు రాజ్‌బాయ్ అడవిలోని గుండాల వాగు ప్రక్కన గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఒరిస్సా రాష్ట్ర కొరాపుట్ జిల్లా, సీలర్, గ్రామానికి చెందిన కిలోతారామయి (20 సం.లు), కిలో కిమ్మతి (21 సం.లు), కిలో తమ్మయ్య (25), కోరా ధనయ్ (22) విజయత్ (23), అనే 5గురు యువతులతోపాటు కిలో నీలాకర్ అనే యువకుడు వాగు ప్రక్కనగల గుడిసెలలో నిద్రిస్తుండగా అకస్మాత్తుగా అర్ధరాత్రివాగు పొంగి గుడిసెలు కొట్టుకు పోవడంతో ఆ గుడిసెలలో నిద్రిస్తున్నవారు మరణించినట్లు తెలిసింది. వీరు బి.పి యల్ ఫ్యాక్టరీ వెదురు నరకటానికి వచ్చారు.

పోలీసులు శవాలని వాగుకు 4 కిలోమీటర్ల పొడవులో వెదికి పట్టుకొని పోస్టుమార్టానికి పంపకుండా అక్కడి కక్కడే దహనం చేయించినట్లు తెలియవచ్చింది.

మైనర్ బాలిక అపహరణ

న్యూఢిల్లీ, జులై 11 : పెళ్ళి చేసుకుంటానని ఒక మైనర్ బాలికను లేవదీసుకుపోయిన ఒక మధ్య వయస్కుడిపై ఢిల్లీ ట్రయల్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఓమ్ ప్రకాష్ అనే వివాహితుడైన వ్యక్తి పొరుగింటి మైనర్ బాలిక మాలతి (16)ని అపహరించుకుపోయి పలుసార్లు అత్యాచారం చేశాడని ఛార్జిషీట్‌లో ఆరోపించారు. ఈ ఆరోపణలను తీస్‌హజారి కోర్టుల సెషన్స్ జడ్జి శ్రీ కె.పి.వర్మ ఛార్జిషీట్‌లో పొందుపరిచారు

అయితే తనంతట తానుగానే మాలతి ఓమ్‌ప్రకాష్ వెంట వెళ్ళిందని, డిఫెన్స్ లాయర్ మల్హోత్ర పేర్కొన్నారు. ఈ విషయం మాలతి మేజిస్ట్రేట్ ముందు ఒప్పుకున్నదని కూడా లాయర్ పేర్కొన్నారు.

పెరిగిన ఆహారోత్పత్తి

న్యూఢిల్లీ, జులై 11: 1988-89వ సంవత్సరానికి అంచనా వేసిన ఆహారోత్పత్తి 166.57 మిలియన్ టన్నుల నుండి ప్రస్తుతం 172 టన్నులకు పెరిగింది.

దీనితో జాతీయ స్థాయిలో 20 మిలియన్ టన్నులను విల్వ చేయవచ్చని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ప్రతినిధి తెలిపారు.

ఈ సంవత్సరం రెండవ విడత వరి, ముతకధాన్యం తప్ప మిగతా పంటలు రికార్డు స్థాయిలో ఉంటాయని ఆయన అన్నారు.

అత్యాచారానికిపాల్పడ్డ పోలీసుల సస్పెన్షన్

పాట్నా, జులై 11 : గత మంగళవారం ఒక గిరిజన జాలికపై అత్యాచారం జరపడానికి ప్రయత్నించారన్న ఆరోపణపై భూరికి చెందిన ఒక పోలీసు అధికారితో సహా 7గురు పోలీసులు సస్పెండ్ చేయబడ్డారు.

ప్రాథమిక దర్యాప్తు అనంతరం ధన్‌బాద్‌కి చెందిన డిప్యూటీ కమిషనర్ శ్రీరామ్ సేవక్ శర్మ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసారని అధికారులు తెలిపారు.

భారత్, అమెరికా మైత్రిలో ముందడుగు

న్యూఢిల్లీ, జులై 11 : ఇటీవల అమెరికా పర్యటించి వచ్చిన రక్షణ శాఖా మంత్రి శ్రీ కె.సి. పంత్ తన పర్యటనవల్ల భారత్-అమెరికా సంబంధాలు మెరుగుపడటంలో ఒక అడుగు ముందుకు వేశామన్నారు. ఈ పర్యటన వల్ల భారత రక్షణ అవసరాలను అమెరికాకు వచ్చజెప్పడం జరిగిందని ఆయన అన్నారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ, కలహాలకు దారితీసే సమస్యలను ఈ చర్చలో ప్రస్తావించలేదన్నారు. కొన్ని సమస్యలపై ఏకాభిప్రాయం కుదిరినా మరికొన్నిటపై అభిప్రాయభేదాలు ఉన్నాయన్నారు.

ఒక రక్షణమంత్రి ఆధ్వర్యాన అత్యున్నత అధికార్ల బృందం అమెరికాలో పర్యటించడం ఇదే ప్రథమం. నామ మాత్రంగా జరిగిన చర్చల్లో రెండు పక్షాలు ద్వైపాక్షిక సంబంధాలు అభివృద్ధి పరచుకోవాలని అంగీకరించాయి. ఇద్దరికీ ఏకాభిప్రాయం ఉన్న విషయాలపై అభివృద్ధికరమైన అంగీకారం కుదిరిందని శ్రీ పంత్ తెలియజేసారు.

'అగ్ని' ప్రయోగం భారత్-అమెరికా దేశాల సైనిక సహకారానికి అడ్డంకిగా ఉందా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ 'మన విజ్ఞాన అభివృద్ధికి ఎటువంటి ' ఆటంకాలను మనం సహించబోము అని చెప్పారు. 'అగ్ని' ప్రయోగం కేవలం శాస్త్ర సాంకేతిక రంగంలో మనశక్తి సామర్థ్యాలను పరీక్షించుకునేందుకే ప్రయోగించామని అమెరికా అధికారులకు తెలియజేసామన్నారు. అదియును అగ్ని భారత్ స్వదేశీయంగా తయారుచేసామని వారికి వివరించామని చెప్పారు.

అమెరికా సాంకేతిక సహాయంతోనే తేలిక రకం పోరాట విమానాలను భారత్ అభివృద్ధి పరచుకున్నట్లు తెలియజేసారు. ప్రభుత్వ సాంకేతిక సలహాదారుడు డాక్టర్ వి.ఎస్. అరుణాచలం మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు కావలిసిన ముఖ్యమైన విడిభాగాలను అమెరికా నుండి పొందేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. రెక్కలకు కావలసిన కార్బన్ ఫైబర్ వంటి భాగాలను స్వదేశీయంగా ఉత్పత్తి చేయనున్నట్లు చెప్పారు.

ఈ విషయమై అమెరికా అధికారులు సహకారం అందించేందుకు అంగీకరించారని చెప్పారు. సాంకేతిక స్థాయిలో చర్చల అనంతరం ఈ సహకార రంగంలో ఒక ఒప్పందం కుదుర్చుకోవచ్చును అని శ్రీ అరుణాచలం వెల్లడించారు.

కోడలిచావు అత్తకు ఖైదు

తిరుచిరాపల్లి, జులై 11 కట్నం కోసం వేధించి, కోడలి ఆత్మహత్యకు కారకురాలయిందనే నేరంపై ఒక మహిళకు రెండు సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధించారు. పాల్ఘాట్‌కు చెందిన శ్రీమతి సరస్వతి అమ్మాళ్(55) కట్నం తెమ్మని తన కోడలు కమలను వేధించిందని పోలీసులు తెలిపారు. దాంతో అది భరించలేని కమల గత సంవత్సరం జనవరిలో కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుంది.

బందిపోట్ల దా

కాంట్రాక్టర్, పోలీస్‌కమిషనర్ కుమ్మక్కు

పశ్చిమబెంగాల్ మంత్రులతగాదా

కలకత్తా, జులై 11 : కలకత్తాలోని పోలీస్ కమిషనరు కార్యాలయంలో సినిమా షూటింగ్‌కు అనుమతించటంతో పశ్చిమబెంగాల్‌లోని కొందరు సి.పి.ఐ., సి.పి.యం. నాయకుల మధ్య విభేదాలకు దారితీసింది.

ఇటీవల కలకత్తాలో భవంతి కదుపుండగా కూలిపోయి ఇరవై మంది మరణించిన సంగతి అందరికీ తెలిసిందే. కాగా, ఈ భవంతి కాంట్రాక్టర్ అయిన ప్రదీప్ కుండ్లియాను ఈ దుర్ఘటన జరిగిన వారం రోజులకి గాని, పోలీసులు అరెస్టు చేయ్యలేకపోయారు. పోలీసులు ప్రదీప్ కుండ్లియా కేసు విషయంలో చూపిస్తున్న నిర్లక్ష్యం, అక్రమంగా భవంతిని కట్టడానికి ప్రదీప్ కుండ్లియాకు అనుమతి లభించడానికి కారణం నగర పోలీస్ ఉన్నతాధికారులతో అతనికున్న సత్సంబంధాలేనని శ్రీ మోనీ సోన్యాల్ ఆరోపించారు.

కలకత్తా డిప్యూటీ మేయర్‌గా ఉన్న శ్రీ సోన్యాల్ సి.పి.ఐ. పార్టీకి చెందిన వారు. ప్రదీప్ కుండ్లియా కాంట్రాక్టరే గాక చిత్రనిర్మాత కూడానని, ఆయన నిర్మించిన చిత్రం షూటింగ్‌ను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరపటానికి పోలీస్ కమిషనర్ శ్రీ బి.కె. నపో అనుమతించాడని శ్రీ సోన్యాల్ వెల్లడించారు. శ్రీ నపో ఆ చిత్రంలో నటించాడని కూడా శ్రీ సోన్యాల్ తెలిపారు. దీనితో శ్రీ కుండ్లియాతో, శ్రీ నపోకు సంబంధాలున్నాయని స్పష్టమయిందని శ్రీ సోన్యాల్ అన్నారు.

కాని, శ్రీ సోన్యాల్ ఆరోపణలకు, కుండ్లియా కేసుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున పరిశీలిస్తున్న పట్టణాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ బుద్ధదేవ్ భట్టాచార్య (సి.పి.యం), తీవ్రంగా స్పందించారు శ్రీ సోన్యాల్ తనకు సంబంధంలేని విషయాల్లో అనవసరంగా జోక్యం చేసుకుంటున్నాడని శ్రీ భట్టాచార్య ఆరోపించారు. కేవలం షూటింగ్ అనుమతించిన మాత్రాన పోలీస్ కమిషనర్‌తో కుండ్లియాకు సంబంధాలు ముడిపెట్టడం మంచిది కాదని ఆయన విమర్శించారు.

ఈ విమర్శలతో రెచ్చిపోయిన సోన్యాల్ మాట్లాడుతూ, రాజకీయ విజ్ఞతను మంత్రి తనకు నేర్పనక్కర్లేదని, తాను ఒక సాధారణ పౌరుడిగానే, అన్యాయాన్ని ప్రతిఘటిస్తున్నానని అన్నారు. అవినీతిని వ్యతిరేకించటానికి, పౌరునిగా, కార్పొరేషన్ సభ్యుడిగా, తనకు అన్ని హక్కులున్నాయని అన్నారు. కుండ్లియాకు షూటింగ్ జరపటానికి అనుమతి ఇచ్చిన విషయంలో సమగ్ర విచారణ జరిపించాలని శ్రీ సోన్యాల్ డిమాండ్ చేశారు.

ఈ విషయంపై సి.పి.ఐ, సి.పి.యం.కు చెందిన వీరిద్దరి మధ్య వాదోపవాదాలు జరుగుతుండగా, పోలీసులు కుండ్లియాతో పాటు ఇంకొకరి ముగ్గురిని కూడా అరెస్టు చేశారు. వీరిలో, భవంతిని రూపొందించిన ఆర్కిటెక్ట్, పౌరభవనాల శాఖలోని ఇన్‌స్పెక్టర్, కూడా ఉన్నారు. భవనాల శాఖలోని ఇద్దరు ఉద్యోగులను కూడా సస్పెండ్ చెయ్యటం జరిగింది.

కలకత్తాలో భవంతి దుర్ఘటన జరిగిన అనంతరం పెద్ద పెద్ద భవనాల నిర్మాణాన్ని పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎనిమిదిమంది భవనాల నిపుణులు ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు.

16న కేన్సర్ ఆసుపత్రికి శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 : హైదరాబాద్‌లో ఈనెల 16 న తేదీన శ్రీమతి నందమూరి బసవతారక రామారావు మెమోరియల్ కేన్సర్ ఫౌండేషన్‌కు ముఖ్యమంత్రి శ్రీ రామారావు శంకుస్థాపన చేస్తారు జూబ్లీహిల్స్‌లో ఈ కేన్సర్ చికిత్సా కేంద్రం కోసం ప్రభుత్వం ఏడున్నర ఎకరాల స్థలం కేటాయించింది.

ఈ ఫౌండేషన్ స్థాపనకు ఏర్పాటైన ట్రస్టుకు చెందిన మేనేజింగ్ ట్రస్టీ, మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాదరావు సోమవారం విలేకరులకు ఈ సంగతి తెలిపారు.

ఈ ట్రస్టులో నిజాం శ్రీ ముపక్కంజా, డా. నారి దత్తాత్రేయ, న్యూయార్క్, శ్రీ ఎం. వి. వి. ఎస్. మూర్తి, శ్రీ కె. కృష్ణంరాజు, శ్రీ పి. బాబుల్ రెడ్డి, శ్రీ పోలిశెట్టి హరిప్రసాద్, శ్రీ ఎన్. సంతానం, శ్రీ పి. ఎస్. రామమోహనరావు, శ్రీ జి. కుమారస్వామిరెడ్డి ఉంటారు.

మొత్తం రు.12 కోట్ల వ్యయంతో ఏర్పాటయ్యే ఈ ఆసుపత్రికి మొదటిదఫాగా పంద పడకల ఆసుపత్రిని 1990 విజయదశమికి ఏర్పాటు చేస్తారని రెండవ దశలో పడకల సంఖ్యను 150 కి పెంచుతారని శ్రీ శివప్రసాదరావు తెలిపారు.

ఔట్ పేషంట్లలో 40శాతం మందికి , ఇన్‌పేషెంట్లలో 25 శాతం మందికి ఉచితంగా చికిత్స చేస్తారని న్యూయార్క్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్లోవాన్ కేటరింగ్ ఆసుపత్రి సహకారాలతో ఈ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తారని చెప్పారు

ఈ ఫౌండేషన్‌కు శ్రీ కృష్ణంరాజు, శ్రీ ఎం వి. ఎస్ మూర్తి రు. 5 లక్షల చొప్పున, రాష్ట్ర అత్యవసర వైద్య సహాయ సంస్థ రు. 20 లక్షల చొప్పున విరాళం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ రామారావు నిర్మిస్తున్న విశ్వామిత్ర చిత్రం ఆదాయాన్ని ఈ ఆసుపత్రికి విరాళంగా ఇస్తామని ఇప్పటి వరకు చెప్పలేదని ఆయన అన్నారు.

స్లోవాన్ కేటరింగ్ ఆసుపత్రి వైద్య సర్వీసుల అధిపతి నారి దత్తాత్రేయ మాట్లాడుతూ, ఈ ఆసుపత్రికి అధునాతనమైన పరికరాలను సమకూర్చడానికి, డాక్టర్లను ఎంపిక చేసి వారికి తన ఆసుపత్రిలో శిక్షణ ఇచ్చేందుకు తోడ్పడతామని వాగ్దానం చేశారు.

అమెరికాతో పాటు అన్ని దేశాలలో సంవత్సరానికి ఇంచుమించు 10 లక్షల మంది కేన్సర్ బారిన పడతారని ఆయన తెలిపారు. వీరికి చికిత్స చేయాలంటే 10 లక్షల మందికి కనీసం రెండు చికిత్సా కేంద్రాల చొప్పున ఉండాలని, రాష్ట్రంలో ఎలువురు ప్రముఖ భారతీయ డాక్టర్లు సహాయ సహకారాలు అందిస్తారని ఆయన చెప్పారు.

ఎయిడ్స్ 'జన్మదాత' అణుధార్మికశక్తి కాదు

సోవియట్ థియరీ తప్పులతడక

జెనీవా, జులై 11: అణ్వస్త్ర పరీక్షల సందర్భంగా, వెలువడిన అణుధార్మికశక్తి వల్ల 'ఎయిడ్స్' వ్యాధి వ్యాప్తి చెందినదనే అభిప్రాయాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ 'ఎయిడ్స్' నిరోధక కార్యక్రమం డైరెక్టర్ డాక్టర్ జోనాథన్ మాన్ త్రోసిపుచ్చారు. 'ఎయిడ్స్' వ్యాప్తి విషయంలో వినవచ్చే నిరర్థక సిద్ధాంతాలు; ఊహాగానాలు ఈ వ్యాధినిరోధక కార్యక్రమాలకు విఘాతం కలిగిస్తున్నాయని మాన్ పేర్కొన్నారు.

1960, 1960 ప్రాంతాలలో జరిగిన అణ్వస్త్ర పాటల పరీక్షల సందర్భంగా వెలువడిన అణుధార్మిక శక్తి వల్ల 'ఎయిడ్స్' వ్యాధి మొదలైనట్టుందని ఒక రాజా సోవియట్ 'సిద్ధాంతాన్ని' మాన్ ప్రస్తావించారు.

ఈ 'సిద్ధాంతం' ప్రకారం వాతావరణంలో బాంబు పరీక్షలను జరిపినప్పుడు పెడ్డిస్తున్న 'స్ట్రాన్షియం-90' వెలువడి నపాజనైన రేస్‌లు ప్రాణాంతకమైన 'ఎయిడ్స్' వైరస్‌గా మారడానికి అవకాశం కలిగించివుండాలి! ఎలే 'ఎయిడ్స్' వైరస్ ఈ విధంగా మానవుడు సృష్టించింది కాదని చెప్పడానికి తగినంత జీవశాస్త్ర సంబంధిత సమాచారం ఇప్పటికే అందుబాటులో వున్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ విభాగం డైరెక్టర్ పేర్కొన్నారు.

అణుధార్మిక శక్తి కారణంగా 'ఎయిడ్స్' వ్యాధి మొదలైందన్న సిద్ధాంతం... ప్రముఖ శాస్త్రవేత్తలందరూ 'ఎయిడ్స్' నపాజసిద్ధంగా నిర్మించిందని చేసిన నిర్ధారణలను నిన్నగిరించి.... ఈ వ్యాధి పుట్టుకకు మరెవరినో నిందించే ఉద్దేశ్యంతో జరిపిన నిన్నల పరిశోధన మాత్రమే అవుతుందని ఆయన అన్నారు.

'ఎయిడ్స్' వైరస్ ఎలా విస్తరిస్తుంది, దాని నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాలను గురించి ఆలోచించడానికి బదులుగా ప్రజలు ఇట్టి నిన్నల సిద్ధాంతా కారణంగా..... అసలు ఈ వ్యాధికి మూలమేమిటి అనే అంశం గురించి అనవసర ఆందోళనకు గురవుతారని ఆయన అన్నారు.

శరీరంలోని వ్యాధి నిరోధక వ్యవస్థను దెబ్బతీసే 'ఎయిడ్స్' వైరస్ నెత్తి సంబంధాలన్ల, పరాలలోకి మాధక ద్రవ్యాలను ఇంజక్షన్‌లుగా తీసుకోవడం వల్ల మనిషి దేహంలో ప్రవేశిస్తుంది.

"ఎయిడ్స్ ప్రపంచమంతటా వ్యాపించింది. ఎలే థాయిలాండ్, కైరో, బ్రెజిల్, పారీలో 'ఎయిడ్స్' ఎక్కువగా ఉన్నదని సిద్ధాంతీకరించి, దానికి ఏదో సంబంధాన్ని ముడిపెట్టాలని ఎవరైనా అనుకుంటే వారిని ఆలాగే చెయ్యనివ్వండి...కాని, అసలు వాస్తవమేమిటంటే... ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న 'ఎయిడ్స్' లాంటి ఒక సమస్యనైన ఎవరైనా సరే తమకు నచ్చిన సిద్ధాంతాన్ని చేసే అవకాశం వుంది. కాని అసలు సమస్య ఏమిటంటే.... అట్టి సిద్ధాంతాలను బలపరచగల సాక్ష్యాధారాలు అసలు ఏమైనా ఉన్నాయా అన్నదే! మేము సాక్ష్యాధారాలు, ప్రజారోగ్య విషయాలు చూస్తాం. నిరర్థక ఊహాగానాలు, వదంతులతో మాకు పనిలేదు" అనికూడా ప్రపంచ ఆరోగ్య సంస్థ విభాగం డైరెక్టర్ డాక్టర్ మాన్ అన్నారు.

బాకీ చెల్లింపు : లెక్చరర్ల డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 : రాష్ట్రంలోని పదివేలమంది కాలేజి అధ్యాపకులకు 1984 సం. నుంచి ప్రభుత్వం బాకీపడ్డ రు. 7 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చెయ్యాలని ఐక్యకాలేజి ఉపాధ్యాయ సంఘం నేడు విశేఖరుల సమావేశంలో డిమాండు చేసింది.

సోమవారం సంఘ అధ్యక్షుడు శ్రీ జి. శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి శ్రీ పి. భాస్కరరావులు మాట్లాడుతూ యు.జి.సి. సిఫార్సుల ప్రకారం రు. 700-1600 స్కేలుగా వారికి జి.ఓ. 520 ను వర్తింపచెయ్యాలని, పీరి అధ్యాన్సు స్కీమును వర్తింపచెయ్యాలని వారు కోరారు.

హారంలోని 20 గంటల పనిని 16 గంటలకు తగ్గించాలని ఉపాధ్యాయ నాయకులు డిమాండ్ చేశారు.

అదే విధంగా 'ఎయిడెడ్' కాని కళాశాలకు' ఎయిడ్‌ను వెంటనే మంజూరు చెయ్యాలన్నారు.

ఉపాధ్యాయులకు 50 శాతం పెన్షన్ వర్తించేవిధంగా ప్రభుత్వ ఉత్తర్వును వెంటనే అమలుచెయ్యాలని నాయకులు కోరారు.

తమ సమస్యల పట్రాన్ని సోమవారం 500 మంది అధ్యాపకులతో ధర్నా నిర్వహించి, సచివాలయంలోని విద్యామంత్రికి అందజేస్తామని వారు పేర్కొన్నారు.

ప్రజాప్రతినిధుల గుండెల్లో గుబులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 : నక్సలైట్ల సమస్యను చర్చల ద్వారా పరిష్కరించే మని సూచించినప్పటికీ, క్రొత్త పోలీసు స్టేషన్ల స్థాపనకు ప్రభుత్వం సంకల్పించడంతో "కల్లోలజిల్లా"లోని ప్రజా ప్రతినిధులు గుండెల్లో బాంబులు పేలుతున్నాయి. వారు ప్రభుత్వ నిర్ణయాన్ని బాహాటంగా వ్యతిరేకించనూ లేక నక్సలైట్ల కార్యకలాపాలను గట్టిగా విమర్శించనూ లేక త్రిశంకుస్వర్గంలో వ్రేలాడు తున్నారు.

జిల్లాల అభివృద్ధి కోసమని ముఖ్యమంత్రి ఆ మధ్య ప్రకటించిన పోలీసు స్టేషన్‌ల వ్యవహారం తిరిగి తమపీకల మీదికి వచ్చేలాగుందని అదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలకు చెందిన తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు పేర్కొన్నారు. అయితే వారు తమ పేర్లను వెల్లడించడానికి నిరాకరించారు.

ప్రభుత్వం నక్సలైట్లతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలనీ, సాధ్యం కాకపోతే పౌరహక్కుల సంఘం నాయకుడు శ్రీ కన్నాభిరాన్, శ్రీ బాలగోపాల్ వంటి వారిని మధ్యవర్తులుగా తీసుకుని చర్చలు జరపాల్సిన అవసరం ఉన్నదని వారు అన్నారు

నక్సలైట్ల లొంగుబాటు కొనసాగుతున్నట్లు వెలువడుతున్న వార్తలను చూస్తే తమకు అయోమయంగా ఉందనీ, ఒక్క నర్సారెడ్డి, చంద్రక్కను మినహాయిస్తే మిగతా వారినంతా నక్సలైట్లంటే నమ్మనక్కం కావడం లేదని వారు అన్నారు. ఇది ఇలా ఉండగా కరీంనగర్ జిల్లాకు చెందిన వారంతా తుపాకులను తీసుకోదలచుకోలేదని ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్.తో ముఖతా స్పష్టం చేశారట.

విమర్శించేహక్కు చెన్నాకు లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 : అమాయకులైన యువకులను రెచ్చగొట్టి, ఉద్యమాలు నిర్వహించి, పదవులు రాగానే అప్పట్లో కేంద్రంతో లాలూచీపడిన శ్రీ మర్రి చెన్నారెడ్డి వంటి నాయకులకు తెలుగుదేశం పార్టీని విమర్శించే నైతిక అర్హత, హక్కులు లేవని రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ శ్రీపతి రాజేశ్వర్ విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన చేశారు.

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా తుదుచుకు పోతుందని అంటున్న పి.సి సి.(ఐ) నేత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో నెగ్గి బతికి బట్టకట్టలేదని శ్రీ రాజేశ్వర్ అన్నారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువసీట్లు ఉన్నాయి కదా అని ఇష్టం వచ్చినట్లు రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించడం కాంగ్రెస్ నాయకులకు పరిపాటి అయిందని ఆయన విమర్శించారు. తెలంగాణా ప్రజాసమితి పేరుతో ఉద్యమం లేవదీసి, ఎందరో అమాయకులైన యువకులను శ్రీ రెడ్డి బలిదానం చేశారని ఆయన అన్నారు. వందలాది తల్లులకు కడుపుకోతకు కారణ మయ్యారని, ఎందరో తెలుగింటి ఆడపడుచులు ఉద్యమంలో తమ భర్తలను పోగొట్టుకున్నారని శ్రీ శ్రీపతి పేర్కొన్నారు. ఆనాటి చేదు అనుభవాలనుండి ప్రజలు ఇంకా కోలుకోలేదని, అందుకు కారకుడైన చెన్నారెడ్డి మళ్ళీ ఇప్పుడు ప్రజలను రెచ్చగొడుతూ ఉండటం చూస్తుంటే తనకు అనుమానం వస్తోందని అన్నారు.

పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలలో అపారమైన అభిమానాన్ని చూరగొన్న శ్రీ ఎన్.టి. రామారావుపై లేనిపోని అభాండాలు వేయడం తెరిగి నాయకులకు ఏకసూత్ర కార్యక్రమం అయిందని శ్రీ రాజేశ్వర్ విమర్శించారు. పంచాయతీలకు నేరుగా నిధులు ఇస్తామంటూ, ఒకసారి, మరోసారి ఎన్నికల్లో విజయం సాధిస్తామంటూ, మరి ఇలా ప్రజల తలలు దిమ్మెత్తే విధంగా పిచ్చి పిచ్చి ప్రకటనలు చేస్తూ, శ్రీ చెన్నారెడ్డి వంటివారు రాష్ట్రంలో తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాజయ పరాభవం తప్పదని తెలుగుదేశం విజయం తథ్యమని శ్రీ రాజేశ్వర్ జోస్యం చెప్పారు.



'లియో' వార్షికోత్సవం

విజయవాడ, జులై 11 (నవవార్త) : స్థానిక లియో ఆడియో వీడియో రికార్డింగ్ కంపెనీ తృతీయ వార్షికోత్సవాన్ని ఈనెల 9న విజయవాడ క్లబ్‌లో జరుపుకున్నారు సభకి శ్రీ బి అప్పారావు (డైరెక్టర్) అధ్యక్షత వహించారు శ్రీ ఆనంద్ (డైరెక్టర్) తొలుత స్వాగతం పలికారు ముఖ్యఅతిథిగా శ్రీ రామమూర్తి (ఇకో కంపెనీ) పాల్గొన్నారు సంస్థ కృషిని అభినందిస్తూ పలువురు ప్రసంగించారు

లియో ఆడియో వీడియో సంస్థ ఆనతికాలంలోనేఎంతో అభివృద్ధి సాధించిందని, మద్రాసు, హైదరాబాద్‌లో కూడా బ్రాంచిలు నెలకొల్పమని శ్రీ అప్పారావు చెప్పారు తెలుగు చిత్రాల పాటల రికార్డింగ్ 90 శాతం లియో నిర్వహిస్తోందని, సంగీత, భక్తి పాటల రికార్డింగ్‌లో కూడా అగ్రగామిగానే ఉందని ఆయన చెప్పారు ఈ ఏడాది అధిక క్యాసెట్లు సేల్స్ చేసిన డీలర్స్‌కి శ్రీ అప్పారావు మెమెంటోలు అందజేశారు

ఈ సందర్భంగా "లియో" సంస్థ నుండి వెలువడుతున్న పి బి ఆర్స్ వారి "బాల గోపాలుడు" పాటల క్యాసెట్‌ని శ్రీరామమూర్తి విడుదల చేశారు

ఈ ఉత్సవానికి సినీ దర్శకుడు శ్రీ జంధ్యాల నటులు శ్రీ కోట శ్రీనివాసరావు శ్రీ వేలు, రాష్ట్రంలోని పలువురు డీలర్లు, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు

కరీంనగర్ ఊర్వశి కళాస్రవంతివారు ప్రదర్శించిన గంగాగౌరీశంకరుడు నృత్యంలో ఒక దృశ్యం

ప్రేక్షకులను అలరించిన భక్తశిరియాళ రూపకం

కరీంనగర్, జులై 11 : ఊర్వశి కళా స్రవంతి పంచమ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక కళాభారతిలో గత బుధవారం సాయంత్రం ప్రదర్శించిన "భక్తశిరియాళ" నృత్యనాటిక ప్రేక్షకులను అలరించింది. ఈ నృత్యనాటిక ఆద్యంతమూ ప్రేక్షకులను భక్తి పారవశ్యములో శ్రీమతి వెంపటి నాగేశ్వరి దర్శకత్వ ప్రతిభ ముంచెత్తగల్గింది.

శివభక్తుడైన చిరుతొండవంతి భక్తిని పరీక్షించుటకై శివపార్వతులిరువురు మాయా జోగినులుగా భూలోకానికి వస్తారు. చిరుతొండవంతి అతిథిసేకుండా ఏనాడూ భోజనం గావించడు. కాగా ఒక దినమున అతని ఇంట ఎవరూ అతిథిలేకపోవడంచే ఎవరినైనా పెంటతీసుకొని వస్తానని చెప్పి గ్రామంలోకి వెళ్తాడు. కాని అతని వెంట భోజనానికి రావడానికి ఎవరు అంగీకరించరు. చివరికి ఊరిబయట వున్న మాయతోగి దంపతులు భోజనానికి రావాలంటే లేత వయస్సుగల బాలుడి మాంసం వండివెడితే తప్ప భోజనానికి రావంటారు. అపుడు చిరుతొండంతి తన కుమారుడైన శిరియాళుడిని వధించి వారికి భోజనం పెడ్తాడు. కాని మాయాతోగి దంపతులు ఆ యింట వారసుడు తమతో సహపంక్తి భోజనం గావించాలని పట్టుపడ్తారు. ఉన్న ఒక కుమారుడ్ని వధించి వండుచేసి భోజనం పెట్టాక తన కుమారుడ్ని తీసుకురమ్మంటే

ఎలా అని ఆ దంపతులు దుఃఖిస్తారు. అపుడు శివుడు చిరుతొండవంతి భక్తినిమెచ్చి శిరియాళుడికి పునర్జీవం కల్పించి వారి ఎదుట ప్రత్యక్ష మవుతారు.

ఈ నృత్యనాటికలో చిరుతొండవంతిగా నటించిన కుమారి కె. గాయత్రి, చిరుపెంగవాంది పాత్రలో కుమారి కవిత నటన వలువురి మన్ననలను పొందగల్గింది. ఈ నృత్యనాటికాకి ముందు కుమారి కుప్పా శైలజ జయదేవుడి అష్టపదిని ప్రదర్శించింది. శైలజ అభినయం, అంగవిన్యాసం ప్రేక్షకులను మంత్రముగ్ధులని గావించింది. క్షేత్రయ్యపదం, గంగ, గౌరి, పరమేశ్వరుడు అనే నృత్యాంశాలుకూడా నర్తకీమణులు తమ చక్కటి ప్రదర్శనతో కార్యక్రమం ఆద్యంతమూ రక్తికట్టించ గలిగారు.

ఈ నృత్యకార్యక్రమాన్ని జిల్లాప్రాజా పరిషత్ అధ్యక్షులు శ్రీ సుద్దాల దేవయ్య జ్యోతి వెలిగించి ప్రారంభించగా జిల్లా కలెక్టర్, సంస్థ గౌరవాధ్యక్షులు శ్రీ ఐ. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. మున్సిపల్ చైర్మన్ శ్రీ కె. దేవేందర్‌రావు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ మంచె సత్యనారాయణ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి తొలుత సంస్థ సభ్యురాలు శ్రీమతి పి యస్. జయంతి స్వాగతం చెప్పగా, సంస్థ అధ్యక్షులు శ్రీ పాన్నం రవిచంద్ర వందన సమర్పణ చేశారు. (కం)

ఒకరికి వీడ్కోలు మరొకరికి స్వాగతం

పెద్దాపురం, జులై 11 (నవవార్త) : స్థానిక ఎల్ ఐ సి బ్రాంచి మేనేజరుగా అవిరళ కృషి చేసి ఐదుకోట్లు వ్యాపారం సాగించి, సిబ్బంది పోలీసు దారుల అభిమానాన్ని చూరగొన్న శ్రీ డి రామమూర్తి. విశాఖపట్నం ఎ డి యం గా ప్రమోషన్‌పై బదిలీ అవుతున్న సందర్భంగా, స్థానిక ఆర్యవైశ్య సూవా సంగ భవనంలో ఎల్ ఐ సి ఏజెంట్లు ఫీల్డు ఆఫీసర్లు యూనియన ఆయనను ఘనంగా సన్మానించారు

అలాగే కొత్తగా ఈ బ్రాంచి మేనేజరుగా అనకాపల్లి నుండి వచ్చిన శ్రీ బి జగన్నాధానికి స్వాగతం పలికారు

ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన శ్రీ పేరి కామేశ్వర శర్మ మాట్లాడుతూ ఈ ఎల్ ఐ సి సంస్థ 1956లో జాతీయం చేయబడి అప్పటినుంచి విశేష లాభాలను ఆర్జించినట్లు తెలిపారు

ఫీల్డు ఆఫీసర్లు శ్రీ కృష్ణమూర్తి. శ్రీ టి బద్రరాజు శ్రీ రామచంద్రరావు. నారాయణ రావు ప్రభృతులు శ్రీ రామమూర్తిసామర్థ్యాన్ని కొనియాడారు

సిద్ధార్థిపై కేసులు కౌన్సిలర్ల ఖండన

కాకినాడ, జులై 11 : తూర్పు గోదావరి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ పి సిద్ధార్థి ని రాజకీయ దురుద్దేశంతో కేసులో యిరికించడము అన్యాయము, అక్రమము అని, కాంగ్రెసుపార్టీకి చెందిన కాకినాడ పురపాలక సంఘములో, ఆరుగురు పురపాలక సంఘసభ్యులు శ్రీయుతులు డి లక్ష్మణరావు ముమ్మడి గోవిందు, అమలదాసు రమణ, జె రామచంద్ర మూర్తి పిల్లిసత్యం మరిమదాట్ల తిరుపతి రాజు ఆరోపించారు సిద్ధార్థిపైకేసును వెంటనే ఉపసంహరించాలని వారుకోరుచున్నారు ఈ నెల 6వ తేదీన, జిల్లా యువజన కాంగ్రెస్ సమావేశము అయిన అనంతరము యువజన కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ పి సిద్ధార్థితో సహ పదకొండుమందిని, దవళేశ్వరం పోలీసులు అరెస్టు చేశారు కాంగ్రెస్ కార్యకర్త శ్రీ పైడారామ తన పైన వారు దాడిచేశారు అని ఆరోపించగా అరెస్టు చేశారు రాజమండ్రిలో మేజిస్ట్రేటు కోర్టులో వారిని హాజరుపరచగా బెయిలు పై వారిని విడుదల చేశారు (వి)

NATIONAL ACADEMY OF AGRICULTURAL RESEARCH MANAGEMENT
Rajendranagar, Hyderabad - 500 030.

(Exclusively Reserved for SC/ST Candidates)

Advt. No. NAARM/3/89

Applications are invited for following posts

TECHNICAL

1 **T-6 (GRAPHIC-CUM-VISUALISER):** 1 Post (Scheduled Tribe) Rs 2200-75-2800-EB-100-4000 Total emoluments Rs. 3358.00 *QUALIFICATIONS & EXPERIENCE* (a) *Essential* (i) Master's degree in Fine Arts/ *Commercial Arts with 3 years experience as Graphic cum Visualiser* (or) Bachelor's degree with 7 years experience (b) *Desirable* (i) Bachelor's degree/ diploma in visual communication (ii) Experience of write ups on photographic features (iii) Sound knowledge in preparing graphics/ visuals in TV production

2 **T-6 (VIDEO CAMERA MAN):** 1 Post (Scheduled Caste) Rs 2200-75-2800-EB-100-4000 Total emoluments Rs 3388 00 *QUALIFICATIONS & EXPERIENCE* (a) *Essential* (i) Sound General Education (ii) At least 5 years experience in handling video equipments in an organisation/ educational institution of repute (b) *Desirable* (i) 3 years Degree/ Diploma in Cinematography from a reputed film institute (ii) 3-5 years experience of handling ¾" U-matic video cameras, VCRs etc

GENERAL: (1) These posts are non-Government but pensionable and service conditions are mutatis-mutandis of Central Government employees (2) All posts are temporary but likely to continue (3) The age limit for these posts is 35 years as on the closing date for receipt of applications Age relaxation is allowed to SC/ST/ Ex-servicemen/ Physically handicapped persons to the extent permissible under the Rules (4) Applications should be submitted in the proforma given below strictly typewritten accompanied by a latest Pass Port Size photo along with a non-refundable Demand Draft for Rs 8 00 drawn in favour of Chief Administrative Officer, NAARM payable at any Nationalised Bank in Hyderabad Candidates belonging to SC/ST community are exempted from attaching Demand Draft to their applications The envelope containing application should be superscribed as *"APPLICATION FOR THE POST OF ."* (5) Applications complete in all respects should be sent to **CHIEF ADMINISTRATIVE OFFICER, NATIONAL ACADEMY OF AGRICULTURAL RESEARCH MANAGEMENT, RAJENDRANAGAR, HYDERABAD-500 030** so as to reach him not later than **18th August 1989.** Applications received after due date for any reason including postal delays, will not be entertained (6) Applicants should have their name registered with the Employment Exchange as on the closing date for receipt of applications (7) Persons already in employment should route their application *THROUGH PROPER CHANNEL* (8) Mere fulfilling of requirements as laid down in the advertisement does not qualify a candidate for interview (9) No correspondence will be entertained from the candidates (10) Candidates are adviced to send photo copies of certificates along with their applications

CANVASSING IN ANY FORM WILL BE A DISQUALIFICATION

PROFORMA FOR APPLICATON

APPLICATION FOR THE POST OF _____

1 Name in full (in block letters)
2 Nationality
3 Marital status
4 Date of Birth
5 Age
6 Address in block letters for correspondence with PIN CODE
7 (a) Whether the applicant belongs to Scheduled Caste/ Scheduled Tribe Community (Say 'YES' or 'NO')
(b) If 'YES', please state name of Scheduled Caste/ Scheduled Tribe
8 Employment Exchange Registration No
9 EDUCATIONAL QUALIFICATIONS (Beginning with matriculation or equivalent)

PHOTOGRAPH

Examination Passed	University/ Board	Year of passing	Grade/Division and % of aggregate marks	Subjects taken

10 Technical qualifications
11 EXPERIENCE (Particulars of all previous and present employment are to be furnished, including training/ apprenticeship undergone, if any)

Name of employer (indicate Pvt / Autonomous/Govt	Designation	Pay scale/ Salary	Period of Service from to	Reasons for leaving

12 Demand Draft No & Date
13 Advertisement No
14 Last date for receipt of application
15 Any other information the candidate may wish to add
16 Declaration

I hereby declare that statement made in this application is true, complete and correct to the best of my knowledge and belief I understand and agree that in case any of the particulars furnished by me are found to be false or incorrect, at any stage, my application/ candidature is liable to be summarily rejected and if already appointed, my services are liable to be terminated

Date Signature .....

davp 89/324

దినఫలం

12-7-1989 బుధవారం

గంటల పంచాంగం

శ్రీ శుక్లనామ సం.ఆషాఢమాసం నవమి బుధవారం

1989వ సం జూలై 12 బుధవారం బుధ శు నవమి రా 9-13, స్వాతి పూర్తి, వర్జ్యం ప 11-38 మొదలు 1 24 వరకు

1989వ సం. జూలై 13 గురువారం. గురు శు దశమి రా 11-02, స్వాతి. ప 8-05, వర్జ్యం ప 2-12 మొదలు 3-57 వరకు

మేషం : గ్రహానుకూలత గల దినం, పంపిణీదారులకు మేలైన దినం, వ్యవసాయానుభవం గలవారికి అనుకూలించు సమయం, వృత్తియందు పెంపు

వృషభం : నభా మర్యాద యున్నది బంధు సమాగమమున్నది, రాజకీయంగా మేలున్నది, ఇంట శుభకార్యం జరిగే అవకాశమున్నది.

మిధునం : కానివర్గమున్నది, గమనించి మెలగండి, వృధా కాలయాపన చేయించాలని యత్నించేవారున్నారు, గమనించిమెలగండి, కాలయాపనవలన ఎలాంటి మేలు ఉండదుగదా!

కర్కాటకం: బంధు మిత్ర సమాగమమున్నది, రాజకీయంగా అనుకూల దినం. అన్ని రంగాలలో మీ ప్రయత్నం లాభదాయకం, గ్రహించాలి

సింహం : రాజకీయరంగాన కొందరకు అనుకూలతయున్నది ప్ర

భవనపోరాటి

భవన నిర్మాణ పరిశ్రమమీద తొలి వెలుగులు ప్రసరిస్తున్న వెన్నెల జలపాతం

డైలీ సీరియల్ 17

చల్లానుబ్రహ్మణ్యం

"మీరు జాగ్రత్తగా పనిచేసుకోగలిగితే నలభై వేలు మిగులుతాయ్!" అన్నాడు వైభవ్ తాపీగా.

"నలభై వేలా? ఎలా?" అడిగారు ముగ్గురూ ఆశ్చర్యంగా...

"అది ఎలాగో చెబుతాను... ఒక షరతుమీద..." అన్నాడు వైభవ్.

"ఏమిటా షరతు?" అడిగారు వాళ్లు.

"నన్నుకూడా మీరు పార్టనర్‌గా చేర్చుకోవాలి. అప్పుడు మన నలుగురికీ, నాలుగు పదివేలు మిగిలే ఉపాయం చెబుతాను." అన్నాడు వైభవ్.

"పార్టనర్‌గా చేర్చుకోవడంమంటే కుదరదోయ్! దానికి డబ్బులు పెట్టుబడి పెట్టాలోయ్!" అన్నాడు రామారావు.

"పెట్టుబడి లేకుండా నేను పార్టనర్ని ఎలా అవుతాను మామయ్యా! ఎంత షేర్ నేను కట్టాలో చెప్పండి. కడతాను!" అన్నాడు వైభవ్ ధీమాగా.

వాళ్లు ముగ్గురూ ఆశ్చర్యంగా చూశారు.

"వైభవ్ ఎందుకు కట్టలేడూ! చిన్నప్పటినుంచి కష్టపడి పని చేస్తున్నాడుగదా!" అన్నాడు సుబ్బారావు.

"అవునవును! పదివేలు నీ వాటాకింద కట్టాల్సివుంటుంది!" చెప్పాడు రామారావు. ఆ డబ్బులు కట్టిన తర్వాత - తను వాళ్ళలో పార్టనర్ అయిన తర్వాత వాళ్లకు ఆ సబ్‌వే కట్టడంలో ఎక్కడెక్కడ ఆదా చెయ్యవచ్చో - తక్కువ ఖర్చుతో ఏయే మెటీరియల్‌తోఎంతవరకు పొదుపు చెయ్యవచ్చో - తక్కువ మంది వర్కర్లతో ఎలా పని చేయవచ్చో - మెటీరియల్ రవాణాఖర్చును ఎలా ఆదా చేయవచ్చో కాగితాల మీద వేసి చూపించాడు వైభవ్.

"వారివీ!" అని ముగ్గురూ ఆశ్చర్యపోయారు. అతని తెలివితేటలకి.

"ఓరి పిడుగా! మాకు తెలియని విషయాలు కూడా నీకు ఎలా తెలుసురా? అయితే ఒక పని చెయ్యి - దగ్గరుండి ఇవన్నీ నువ్వే చూడు." అన్నాడు వారయ్య పంబరపడిపోతూ.

"అంతేకాదు మామయ్యా! మన నలుగురంకూడా ఇంతకుముందులాగే మన కాంట్రాక్టులలోకూడా కష్టపడి పనిచెయ్యాలి! - నలుగురు వర్కర్ల సొమ్ము ఆదా అవుతుందిగదా!" అన్నాడు వైభవ్.

"వచ్చారా అల్లుడూ! ఏంటి ఈ పనికైనా నేను కాంట్రాక్టర్ గిరి వెలిగించి పెత్తనం చేద్దామనుకున్నాను!" అన్నాడు రామారావు పెద్దగా నవ్వి.

"అదేం కుదరదు మామయ్యా! నేను మేనేజింగ్ పార్టనర్‌ని గుర్తుంచుకోండి. నేను చెప్పినట్లు వినాల్సిందే!" అన్నాడు వైభవ్ కూడా నవ్వుతూ.

ఆడుతూ పాడుతూనే సబ్ వే పని పూర్తయింది. వైభవ్ చెప్పినట్లుగానే ఒక్కొక్కరికీ పదివేలు మిగిలాయి.

మనిషికి ఎదగాలన్న కోరిక చిగురించడమే కొంచెం ఆలస్యంగా జరుగుతుంది. ఆ కోరిక చిగురించిన తర్వాత కొందరిలో అది త్వరత్వరగా పెరిగి మహావృక్షమౌతుంది. బలీయమైన కోరిక ఉండగానే సరిపోదు - దానికొక తగ్గ కృషి - చిత్తశుద్ధి - బ్రెయిన్ ఉండాలి మనిషిలో. అది వున్నవాడు ఆ మనిషికి అదృష్టం దానంతట అదే వెతుక్కుని వస్తుంది. అప్పుడు ఆ మనిషి విజయం సాధిస్తాడు. ప్రతి విజయం వెనకవున్న రహస్యం తరచిచూస్తే యిదే!

వైభవ్‌లో తను పైకెదగాలన్న కోరిక మాత్రమేకాదు - అందుకు తగ్గ తపన - పట్టుదల - చిత్తశుద్ధి వున్నంలంగా వున్నాయ్.

'సబ్ వే' కాంట్రాక్ట్‌లో మిగిలిన డబ్బును అందరూ తలా ఓ విధంగా - తమ కుటుంబ ఖర్చుల కింద వాడేశారు. అయితే వైభవ్ అలా చేయలేదు. ఒకరోజు అతను మెల్లగా తల్లిదగ్గరకు చేరాడు.

"అమ్మా! ఇకమంచి నువ్వు పనిలోకి వెళ్ళకమ్మా!" అన్నాడు.

కొడుకును వింతగా చూసింది మందాకిని -

"అదేమిట్రా! నేను పనికి వెళ్ళకపోతే ఎలా గడుస్తుంది? నువ్వొక్కడివే పని చేస్తావా?" అడిగింది ఆమె.

"కాదమ్మా! నేను కూడా పనికి వెళ్ళను. కాంట్రాక్ట్‌లు చేస్తాను!" అన్నాడు వైభవ్.

"ఏమిటి కాంట్రాక్టులు చేస్తావా? మన దగ్గర డిపాజిట్‌లు కట్టడానికి కూడా డబ్బులు లేవుగదరా!" అందావిడ.

"ఆ విషయం నా కొదిలెయ్యి. ముందు మనం ఓసారి గోవర్ధన్‌గారి దగ్గరకుకు వెళ్దాం పద!" అన్నాడు వైభవ్.

"అయన దగ్గరకెందుకురా?" అందావిడ అర్థంకాక.

"అబ్బ! తర్వాత చెబుతానుగా! ముందు వెళ్దాంపద!" అని తల్లిని గోవర్ధన్ దగ్గరకు బయల్దేరదీశాడు వైభవ్.

"ఏమోయ్! ఇలా వచ్చారు?" అడిగాడాయన. అయనకి వైభవ్ అంటే వాత్సల్యం.

"ఏం లేదుసార్! మీరు కోప్పడనంటే ఒక చిన్న సాయం అర్థించడానికి వచ్చాను" అన్నాడు వైభవ్ వినయంగా.

"చిన్న సాయమంటున్నావ్, దానికి అంత పెద్ద మాటలెందుకోయ్ - ఏమిటో చెప్పు - డబ్బేమైనా కావాలా?" అడిగాడాయన.

(ఇంకావుంది)

ఈ సీరియల్ నడుపుతున్నవారు
చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ

ఆ లగ్జరీ హోటళ్లు ఇలా ప్రారంభమయ్యాయి

సూరిస్ హోలీడ్ ఇన్



లా మెరిడియన్

1982 ప్రాంతాల్లో ఢిల్లీని 'ఏస్యాడ్ ఫేవర్' పట్టుకుంది. భారతదేశానికి ఆసియా క్రీడల నిర్వహణ ఒక సవాల్. ఒక వర్ధమాన దేశం అన్ని వసతులతోనూ క్రీడాకారులవలరించి ప్రపంచ దేశాల నరనవ ఫీటుగా నిలబడాలంటే, ఆసియా క్రీడల కానం ఢిల్లీకి వచ్చే అన్ని వర్గాలవారినీ ఆకట్టుకోవాలి. అందులో భాగంగా కొత్త హోటళ్ల నిర్మాణం అవసరమైంది. ప్రభుత్వం ఎక్కడెక్కడి ప్లాట్లను ఓసారి సమీక్షించి, ఢిల్లీ శోభను ఇనుమడింపజేసే హోటళ్ల నిర్మాణానికి పూనుకుంది. అందులో భాగంగా కొన్ని ఖాళీ స్థలాలను దీర్ఘకాలిక లీజుకు ఇవ్వడానికి, కొన్ని అమ్మకానికి పెట్టింది. దేశ దేశాల క్రీడాభిమానులతోపాటు, వచ్చే ఆదాయం కూడా అంచనా వేసుకుని ఢిల్లీ మునిసిపాలిటీ వారు వేలం వేసిన ప్లాట్లకు పెట్టుబడిదారులు వేలం వెర్రిగా ఎగబడ్డారు. వాటి వెనుక కూడా ఎన్నో పైరవీలు - వలుకుబడులూ ప్రధాన పాత్రలు వహించాయి. బిలివన్, పాలిటిక్స్ సమాంతరంగా సాగే జవనావ ప్రాంతంలో వున్న రెండు ప్లాట్లలో కాస్త పెద్దది (బారాఖంబా రోడ్‌లో) లలిత్‌మారి కైవసం చేసుకున్నాడు. ఈయన అరుణ్ నెహ్రా సన్నిహితుడు. దీనికంటే కొంచెం చిన్నది కంపాకోలా ఫేమ్ చరణ్‌జిత్ సింగ్‌కి వెళ్ళింది. ఈయన ఆర్.కె. ధావన్‌కి ఒక కాంగ్రెస్ ఎం. పి. ద్వారా సన్నిహితుడు. వీటికి లైసెన్సులు మంజూరవడంలో ఏమీ విశేషం లేదు గాని, హోటదారుకు అనుకూలంగా టర్న్స్ కుదరడం విశేషమే! ఏస్యాడ్ అవసరార్థం తగినన్ని హోటల్ రూమ్సు కట్టి, మిగిలిన దాగా కమర్షియల్, స్పేస్‌గా గాని, రెసిడెన్షియల్ స్పేస్‌గా గాని వారుకోవచ్చునన్నదే ఆ విశేషం. ఈ రెండు హోటళ్లూ అవి.

- రచయిత

చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ
హెడ్డాఫీసు: చింతలూరు-533 232 (A.P.)
ఆనువంశికముగా వచ్చు, ఆయుర్వేద వైద్యమునందు, ఔషధ నిర్మాణము నందు, రోగనిర్ణయము నందు, 53 సంవత్సరముల అనుభవముతో..... వైద్యవిద్యాన్, ఆయుర్వేద భిషక్
డాక్టర్ ధీభాస్యం కాశీవిశ్వనాథం & సన్స్ చే
స్థాపింపబడి అతితక్కువకాలములో పలువురిప్రశంసలు అందుకున్న సంస్థ!
ఔషధములన్నియు సిల్కుప్యాకింగులలో మాత్రమే లభించును!
మా ప్యాకింగులు
DANTHAD

విశ్వదర్శనం

భారత శాస్త్రవేత్తకు అత్యున్నత బహుమతి

నాడీ వ్యాధులపై ప్రసిద్ధమైన పరిశోధనలు జరిపేవారికి ప్రధానంచేసే జాకబ్ కె. జావిట్స్ న్యూరోసైన్స్ ఇన్వెస్టిగేటర్ అవార్డుకు అమెరికాలోని ఇండియానాలో రసాయనికశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న, జన్మతః భారతీయుడైన ప్రొ. సుబాస్ చంద్రబసును ఎంపిక చేశారు. ప్రొ.బసు నోట్రిడామ్ విశ్వవిద్యాలయంలో జీవరసాయనిక, జీవభౌతిక, అణుజీవశాస్త్రాల ప్రోగ్రాముకు చైర్మన్‌గా ఉంటున్నారు. నాడీ శాస్త్రంలో ఏడు సంవత్సరాలపాటు జరిపే పరిశోధనకు ప్రోత్సాహకంగా అవార్డులో భాగమైన 12 లక్షల డాలర్లు బసుకు ఇవ్వనున్నారు.

జెవిట్స్ అవార్డును అమెరికా కాంగ్రెస్ (పార్లమెంటు) 1983 లో స్థాపించింది. అమెరికా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ అండ్ కమ్యునికబుల్ డిజార్డర్స్ సంస్థ ఈ బహుమతిని ప్రదానం చేస్తుంది.

ఈ సంస్థ ఈ సంవత్సరం ఇచ్చిన 60 అవార్డులలో బసుకు ఇచ్చినదే ఎక్కువమొత్తం డబ్బుతో కూడిన అవార్డు. ఇంతే మొత్తాన్ని గతంలో బసు నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ నుండి బహుమతిగా పొందారు.

మానసీయవ్యాధులలో అసాధారణ మేధారసాయనిక వ్యవస్థపై బసు పరిశోధన చేశారు. "జన్యుసంబంధమైన ఇంజనీరింగ్‌లో ఈ పరిశోధన చాలా ఉపయోగకరంగా వుండగలదు. డి.ఎన్.ఏ. లోపాన్ని సయంచేయగల మార్గాన్ని సూచించగలదు" అని ప్రొ.బసు వ్యాఖ్యానించారు. క్రోమోజోమ్స్‌లో ప్రధానమైన భాగంగా వుండేది ఎన్.ఏ. లేదా డైఆక్సిరైబోన్యూక్లిక్ యాసిడ్ సర్వాణుమే వంశపారంపర్య లక్షణాల పాఠం పద్ధతికి ప్రధానమైంది. జీనుల వ్యక్తీకరణ, పనిచేసే విధానంమెదడు కణాల అభివృద్ధిలో వాని పాత్ర డి.ఎన్.ఏ. సంయోగీకరణ ఎలా ప్రారంభమై ఎలా అంతమౌతుంది అనే విషయాలపై బసు ఇటీవల చేసిన ప్రయోగాలను కేంద్రీకరించారు.గత 20 సంవత్సరాల నుండి ఆయన మెదడు కణాలకు సంబంధించిన వివిధ విషయాల గురించి పరిశోధన, అధ్యయనం చేస్తూఉన్నారు.

ప్రొ.బసు నోట్రిడామ్ ఫాకల్టీలో 4 సం.ల క్రితం చేరారు. ప్రస్తుతం ఆయన చేస్తున్న పరిశోధనలో ఆయనకు ఆయన భార్య మంజు కూడ సహకరిస్తుంది. మంజు కూడ నోట్రిడామ్ ఫాకల్టీ సభ్యురాలే.

భారత్‌ను వదిలివేసి 24 సం.లు అయినప్పటికీ బసు, భారత్‌తో సంబంధాలను మాత్రం కోల్పోలేదు. 'భారత్‌లో శాస్త్ర పథకాల అభివృద్ధిలో నాతోతో అపేక్షవుంది'అని ఆయన అన్నారు. భారత్‌ను బసు ప్రతిసంవత్సరం సందర్శిస్తుంటారు.

వేలాది పాలస్తీనా బాలలవధ

ఆక్రమిత ప్రాంతాలలో తిరుగుబాటు ప్రారంభమయిన తొలిరోజుల్లో పశ్చిమతీరంలోను, గాజా ప్రాంతంలోను కనీసం 1,15000 పాలస్తీనా బాలలు చనిపోయినారని 26000 మంది గాయపడ్డారని ఫ్రెంచి లీగల్ కమీషన్ వెల్లడించింది.

తిరుగుబాటు ప్రారంభమయిన నాటి నుండి ఆక్రమిత ప్రాంతంలో 90 వేల మందికి పైగానే పాలస్తీనీయులు గాయపడినట్లు 10 రోజులపాటు పరిశీలనలో జరిపిన అనంతరంగత శుక్రవారం ఫ్రెంచ్ లీగల్ కమీషన్ ట్యునిస్‌లో ప్రకటించింది.

ఇటలీలో సంక్షోభం

ఇటలీలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడంలో మాజీ ప్రధాన మంత్రి సిరియా కోడిమిటా విఫలమయ్యారు. ఐదు పార్టీలతో కలిసిన సంకీర్ణ ప్రభుత్వాన్ని పునరుద్ధరించడంలో తన వైఫల్యాన్ని ఆయన, అధ్యక్షుడు ఫ్రాన్సిస్కో కోసిగాకు వెల్లడిజేసారు. క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన డిమిటా నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం 13 నెలలు అధికారంలో ఉండి ఈ ఏడాది మే 13 న కూలిపోయింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఇటలీలో ప్రభుత్వం మారడం ఇది నలభై ఎనిమిదోసారి. నలభై తొమ్మిదో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిరియా కోడిమిటా చేసిన ప్రయత్నాలకు సోషలిస్టు నాయకుడు బెట్టినోక్రాక్సి అడ్డు తగిలాడు. చిన్న పార్టీలను కూడా సంకీర్ణ ప్రభుత్వంలో చేర్చుకోవాలన్న షరతుతో సహా ఆయన అనేక అభ్యంతరాలు లేవనెత్తాడు ఫలితంగా మరొక రాజకీయ నాయకుడిని ప్రభుత్వం ఏర్పాటు చేయమని అధ్యక్షుడు కోరవచ్చు. ఏ నాయకుడూ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయలేకపోతే విట్టచివరికి పార్లమెంటును రద్దుచేసి గడువుకు ముందుగానే ఎన్నికలు జరుపుతారు. మామూలుగా సాధారణ పరిస్థితుల్లో ఎన్నికలు జరగడానికి ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నది.

చైనాకు అమెరికా విమానాలు

చైనా రాజధాని బీజింగ్‌లో కొద్ది రోజుల క్రిందట విద్యార్థుల రిక్తపోరాటాలు ప్రవహించిన విషయం అందరికీ తెలిసిందే. విద్యార్థులపై చైనా ప్రభుత్వం జరిపిన పూచకోతను నిరసిస్తూ అమెరికా కొన్ని ఆంక్షలను విధించింది. అయితే తాజాగా ఈ ఆంక్షల నుంచి విమానాల అమ్మకాన్ని మినహాయించారు. చైనాకు నాలుగు ప్రయాణీకుల విమానాలను అమ్మేందుకు బోయింగ్ కంపెనీకి అమెరికా ప్రభుత్వం అనుమతించింది. అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్‌ను కలిసి సంప్రదించిన పిమ్మట

అమెరికా విదేశాంగ మంత్రి జేమ్స్‌బెకర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. చైనాకు అమెరికాలోని బోయింగ్ కంపెనీ విక్రయించే విమానాలలో బోయింగ్ 757, బోయింగ్ 200 రకం విమానాలు కూడా ఉన్నాయి. అయితే ఈ విమానాల అమ్మకాన్ని అనుమతించినంతమాత్రాన చైనా నట్ల అమెరికా ఆంక్షల పైభాగ

సడలించుకున్నట్లు భావించరాదని అమెరికా విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. చైనాపై మరిన్ని ఆంక్షలు విధించాలని పట్టుబడుతున్న అమెరికన్ కాంగ్రెస్ సభ్యులు మాత్రం విమానాల అమ్మకం నిర్ణయాన్ని వ్యతిరేకించారు.

విపుల భారతం

విచారణకు సిద్ధమైన అకాడమీ ఛైర్మన్

ఎన్నో ఆరోపణలకు గురయిన లలితకళా అకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ సంకో చౌదరి స్వతంత్రవిచారణకు సంసిద్ధత వ్యక్తంచేసారు. లలితకళా అకాడమీని తాను దుర్వినియోగం చేస్తున్నాననే ఆరోపణలు తనకు వ్యతిరేకంగా వచ్చాయనీ, అవన్నీ అబద్ధపు ఆరోపణలని తాను రుజువుచేయడానికి సిద్ధంగా వున్నాననీ సంకో చౌదరి ప్రకటించారు.

ప్రొఫెసర్ సంకోచౌదరి తన హోదానుపయోగించి అక్రమంగా భూమిని ఆక్రమించాడని,సంస్థకు వచ్చిన లాభం 73 వేల రూపాయలను తన మేనల్లుడికి ఇచ్చాడనీ లలితకళా అకాడమీ ఉపాధ్యక్షులు ఆనందదేవ్ ఆరోపించారు. లలితకళా అకాడమీ కార్యవర్గ సభ్యుడు షాయల్‌ఘోయల్‌తో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అధ్యక్షునిపై ఉపాధ్యక్షుడు ఈ ఆరోపణలు చేసారు. మినిట్స్ పుస్తకంలో కొన్ని మార్పులు చేసినట్లు తమకు విశ్వసనీయ సమాచారం అందిందని కూడా ఆయన వివరించారు.

ఈ ఆరోపణల పట్ల అకాడమీ అధ్యక్షుడు తీవ్ర ఆశ్చర్యం వ్యక్తంచేసారు. ఈ ఆరోపణలను తొలత కార్యవర్గ సమావేశంలో, తరువాత పత్రికాసమావేశంలో తన సహచరులు చేసినట్లు ఆయన అన్నారు. ఈ వివాదం ఈ ఏడాది మార్చి 28 న కార్యవర్గ సమావేశం జరిగినప్పటినుంచీ బయలుదేరింది. గత ఏడాది డిసెంబర్‌లో అకాడమీకి జరిగిన ఎన్నికలు చట్టబద్ధంగా జరిగాయో లేదో తెలుసుకోడానికి మానవ వనరుల మంత్రిత్వశాఖ నుంచి వచ్చిన ఆదేశాలను కార్యవర్గ సమావేశంలో చర్చించలేదు.

మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖపై అకాడమీ కార్యదర్శి హైకోర్టులో ఉపాధ్యక్షుడు రిట్‌పిటీషన్ దాఖలు చేసాడు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే ఈ సమావేశాలను రద్దు చేయాలని ఆ పిటిషన్‌లో ఆయన కోరారు.

గని ప్రమాదంలో ఐదుగురు మృతి

బొగ్గుగని యాజమాన్యం నిర్లక్ష్యంవల్ల బీహార్‌లోని ధన్‌బాద్ సమీపంలో దక్షిణ గోవిందపూర్ గనుల్లో ప్రమాదం సంభవించి ఐదుగురు కార్మికులు కాలిపోగా, ఇద్దరు ప్రమాద పరిస్థితుల్లో వున్నారు. ఈ ప్రమాదం జూన్ 30 న జరిగింది. అధికారిక అంచనాల ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకూ 26 గని ప్రమాదాల్లో 28 మంది కార్మికులు మరణించారు. జూన్‌లో జరిగిన ఒక్క ప్రమాదంలోనే 10 మంది కార్మికులు మరణించారు. వీటిలో 18 ప్రమాదాలు కప్పు కూలడంవల్ల సంభవించాయి. భద్రతా కారణాల దృష్ట్యా కెండుడి గనిని పూర్తిగాను, పతేర్డి గనిని పాక్షికంగానూ మూసివేసారు.

జూన్ 30 న ప్రమాదం జరిగిన గనిని 1987 నుంచి భద్రతా కారణాల దృష్ట్యా మూసివేసినప్పటికీ, ఉన్నతాధికారులను ఒప్పించి తిరిగి తెరిపించారు. గని త్రవ్వకంపై వున్న నిబంధనలను అధిగమించి మరీ గని తొలుచుకుంటూ వెళ్లినట్లు తెలిసింది. ఈ గని జనరల్ మేనేజర్‌కు గని నిర్వహణపట్ల ఎటువంటి అవగాహన లేదని విశ్వసనీయ వర్గాలవారు చెపుతున్నారు. ఈ ప్రమాదం జరిగిన తరువాత మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌లు గనిలోకి వెళ్లి పరిశీలించారు. అసిస్టెంట్ మేనేజరు ఇప్పటివరకూ వెలకొక్కసారి మాత్రమే గనిలోకి వెళుతున్నట్లు ప్రమాదం జరిగిన తర్వాత వెల్లడైంది.

బీమాను సొమ్ముపై అధికారులు బొగ్గు సంపాదించి సరఫరాచేసే కార్యక్రమంలో మునిగివుండటం వల్లనే గని భద్రతా పరిస్థితిపై ఈ అజ్ఞత్యం ఏర్పడినట్లు తెలుస్తున్నది. ఒక గని అధికారి మూరు పేరుతో ప్రతిరోజూ చాలా ట్రక్కుల్లో బొగ్గును తరలిస్తున్నాడు.

గనిలో భద్రతా పరిస్థితులు లేనిక్షణంలో పనిచేయవద్దని ధన్‌బాద్ సందర్శించిన కోల్ ఇండియా ఛైర్మన్ ఎం.వి. నారాయణన కార్మికులకు చెప్పారు. అయితే యాజమాన్యం తమ జీతంలో కోత విధిస్తున్నదని కార్మికులు చెప్పారు. జీతం కోతపై జనరల్ మేనేజర్‌ను అడగమని చైర్మన్ సలహా ఇచ్చారు. అయితే ధన్‌బాద్ నుంచి చైర్మన్ వెళ్లగానే పరిస్థితి మామూలుగానే వుంది. జూన్ 30న జరిగిన ప్రమాదంపై విచారణ జరిపించాలనీ, బాధ్యులైన అధికారులను అరెస్టు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

నదీ కోతకు నిర్వాసితులు

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని ముర్షీరాబాద్, మాల్డా జిల్లాలలో గంగ, భగీరథి నదుల ప్రవాహం వల్ల భూమి ఒరుసుకుపోయి ఆ ప్రాంతాలలో నివసించే సుమారు పాతికవేలమంది ప్రజలు నిరాశ్రయులవుతున్నారు. ముర్షీరాబాద్ జిల్లాలోని చాలా గ్రామాలలో వ్యవసాయ యోగ్యమైన 35,000 హెక్టార్ల భూమి నదీ కోతకు గురయింది. ఈ పరిస్థితి 160 కోట్ల వ్యయంతో నిర్మించ

తలపెట్టిన ఫరక్కా బ్యారేజిని వెంటనే నిర్మించాల్సిన అవసరాన్ని తెలియచేస్తున్నది.

గంగానదికి కుడివైపున నివసించే ప్రజలు కూడా ఈ కోతకు గురవుతున్నారు. ధులియన్, జలంగిల మధ్యనున్న అనేక పట్టణాల ప్రజలతో సహా ఈ కోత విషయమై ఆందోళన చెందుతున్నారు. దీనిని నివారించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోని పక్షంలో పరిస్థితి మరింత దిగజారే ప్రమాదమున్నది.

అలహాబాద్ బ్యారేజి నుంబంలోని బారంగాబాది రైల్వేలైను, సంకోపర స్టేషన్ లైన్, నుతిరైల్ ప్రధాన కేంద్రాలు కూడా నదికోత వల్ల దెబ్బతినే ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర శాసన సభ్యులు పరిస్థితిని వివరించడానికి ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిసినట్లు పశ్చిమబెంగాల్ రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రి దేబ్రత బందోపాధ్యాయ తెలిపారు. నది కోతను నివారించే చర్యలు చేపట్టడంకోసం

రాష్ట్ర నీటిపారుదల మంత్రిత్వశాఖ ఏడాదికి 4 కోట్ల రూపాయలు పెచ్చిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో రెండున్నర కోట్ల రూపాయలు గంగానది కోతలు నివారించడానికి, ఒకటిన్నర కోట్ల రూపాయలు భగీరథి నదికోతలు నివారించడానికి వినియోగిస్తున్నారు. ఈ నదికోతలను నివారించడానికి ఏడాదికి 20 కోట్ల రూపాయలు సహాయం అందిస్తాలని కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

ఒరులేయవి యొనరించిన
నపకార మప్రియము తన మనంబునకు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము చతుర ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంకశంభుప్రసాద్
సంపాదకులు: 1938-1972

తొండమాన్ దౌత్యం

శ్రీలంక అధ్యక్షుడు శ్రీ ప్రేమదాస విధించిన ఏకపక్ష గడువు జులై 29లోగా శాంతిదళాల ఉపసంహరణ జరగకపోయినా, ఆ విషయమై రెండు దేశాల మధ్య ఒక అంగీకారం కుదరగలదనే ఆశలు మాత్రం పొడసూపుతున్నాయి. భారత-శ్రీలంక సంబంధాలలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగిపోయే అవకాశాలు కనుపిస్తున్నాయి. శ్రీలంక గ్రామీణాభివృద్ధి వ్యవహారాల అమాత్యుడు శ్రీ ఎన్.తొండమాన్ ఢిల్లీ వచ్చి జరిపిన విజ్ఞతాయుతమైన దౌత్యం ఇందుకు తోడ్పడగలదని పిస్తున్నది.

శ్రీ తొండమాన్ ఇదే పనిమీద ఢిల్లీ రాలేదు. దక్షిణాసియా ప్రాంతీయ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించడానికి వచ్చారు. అయితే ఆయన అంతకంటె మెరుగైన కార్యాన్ని సాధించుకొని వెళ్లారనవచ్చు. భారత శాంతి దళాలను జులై 29 తేదీలోగా ఉపసంహరించుకొని తీరవలసిందేనని శ్రీ ప్రేమదాస ఏకపక్షంగా గడువు విధించి, దాని మీదే నిలబడడమూ, అలా జరగడానికి వీలులేదని భారత ప్రభుత్వం భీష్మించుకోవడమూ, దరిమిలా రెండుదేశాల మధ్య చర్చలు సాధ్యమనిపించి ఎండమావిలా అవి దూరం జరుగుతూ ఉండడం-ఈ నేపథ్యం లో శ్రీ తొండమాన్ దౌత్యం ఉభయదేశాల మధ్య ఒక సదవగాహన ఏర్పడడానికి ఆస్కారం కలిగించేదిగా ఉన్నది.

శ్రీ ప్రేమదాస ప్రదర్శించిన మొండి వైఖరికి భిన్నంగా శ్రీ తొండమాన్ వాస్తవిక దృక్పథంతో వ్యవహరించారు. శాంతిదళాల ఉపసంహరణ గడువుపై భారత-శ్రీలంక దేశాలు సరికొత్త ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని ఆయన చేసిన సూచన ఉభయపక్షాలకూ శ్రేయస్కరమని చెప్పవచ్చు. శ్రీ తొండమాన్ ప్రదర్శించిన ఈ రాజీ ధోరణిని శ్రీలంక అధ్యక్షుడు శ్రీ ప్రేమదాస వైఖరిలో మార్పు వచ్చిందనడానికి సంకేతంగా పరిగణించవచ్చు.

నిజమే, ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ, శ్రీ జయవర్ధనే మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం శ్రీలంక తమిళ ప్రాంతాలలో శాంతి పునరుద్ధరణ జరిగేవరకు, అధికారంలో తమిళులకు న్యాయమైన వాటా లభించేవరకు శాంతిదళాలు అక్కడ కొనసాగవలసి వుంది. కాని, శ్రీ జయవర్ధనే తర్వాత శ్రీలంక అధ్యక్ష పీఠాన్ని అధిరోహించిన శ్రీ ప్రేమదాస ఆ ఒప్పందాన్ని గౌరవించే స్థితిలో లేరు. ఆయన శాంతిదళాల ఉనికిని నిరసిస్తున్నారు. వద్దు పొమ్మంటున్నారు. శ్రీలంకలో భారత శాంతిదళాల ఉనికిని సామ్రాజ్యవాదుల ఉనికితో సరిపోల్చుతూ దుష్ప్రచారం వేరొక వైపు సాగుతున్నది. వాస్తవానికి శ్రీలంకలో తిష్టవేసుకోవాలనే కోరిక మనకు లేదు. ఎట్టి మర్యాదలూ పాటించకుండా తన పూర్వీకుడు కుదుర్చుకొన్న ఒప్పందాన్ని గౌరవించాల్సిన అగత్యమున్నదనే బాధ్యతను గుర్తించకుండా సేనల ఉపసంహరణకు శ్రీ ప్రేమదాస ఏకపక్షంగా గడువు విధించడం మనకు బాధ కలిగించింది. అందుచేతనే శ్రీ ప్రేమదాస పెట్టిన గడువును శ్రీ రాజీవ్ గాంధీ ఖాతరు చేయడం లేదు. కాని, మనకు ఆర్థికంగా సైనికంగా అమిత నష్టాన్ని కలిగిస్తున్న శ్రీలంకలో 'శాంతి కావలా' బాధ్యతను ఎంత తొందరగా వదిలించుకొంటే అంత మంచిది. అందుకు ఇప్పుడొక చక్కని అవకాశం కలిగింది. శ్రీ తొండమాన్ సూచించినట్లు ఒక ఆచరణీయమైన గడువును నిర్ధారించుకోవడానికై చర్చలు జరపడానికి శ్రీలంక ముందుకు వచ్చే పక్షంలో అందుకు సహకరించడమే మన విధి. మన ప్రతిష్టకు భంగకరంకాని మార్గం అదొక్కటే.

శ్రీలంక తమిళులు భారతీయ సంతతి వారే అయినప్పటికీ, వారు ఇప్పుడు శ్రీలంక పౌరులు. శ్రీలంకలో న్యాయమైన హక్కుల కోసం పోరాడుతున్నవారు. శ్రీలంక ప్రభుత్వంతో సఖ్యతను కాపాడుకోవడం ద్వారానే అక్కడి తమిళులకు మనం మేలు చేయగలంగాని, వైరం పెంచుకోవడం ద్వారా వారికి మనమేమీ చేయజాలము. శాంతిదళాలను ఉపసంహరించు కొన్న తర్వాత శ్రీలంకలో ఏమి జరుగబోతుందనేదానికి ఇప్పుడు ప్రాధాన్యం ఇవ్వడం సబబుకాదు.

శ్రీ జయవర్ధనేతో తనకు మంచి సంబంధాలు ఉండేవని అదే విధంగా శ్రీ ప్రేమదాసతో కూడా చెలిమిని కోరుతున్నామని ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ తనతో పేర్కొన్నట్లు శ్రీ తొండమాన్ వెల్లడించారు. శ్రీలంక ఈశాన్య ప్రాంతంలోని తమిళుల గురించి మాత్రమే ఆలోచించడం విజ్ఞతకాదని, ఈశాన్యేతర ప్రాంతంలో వృత్తులు, వ్యాపారాలు చేసుకొంటున్న అరవైశాతం భారతీయులను వారి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని భారతదేశం వ్యవహరించాలని తొండమాన్ చేసిన సూచన గమనించదగినది.

లిబరేషన్ టైగర్లను 'దారికి' రప్పించిన ఘనత భారత శాంతిదళాలదేనన్న సంగతిని శ్రీ తొండమాన్ అంగీకరించడం సంతోషించదగిన అంశం.

ఏదిఏమైనా ప్రతిష్టకు పోవలసిన సమయం కాదిది. బండకింద ఇరుకున్న చేయి మాదిరిగా ఉంది మన పరిస్థితి. దానిని ఒడువుగా వెనుకకు తీసుకోవడమే విజ్ఞత అనిపించుకొంటుంది.

పేదరికనిర్మూలనాపథకాల ప్రగతి ఎంత?

భారత ప్రభుత్వం ప్రణాళికాబద్ధ ప్రగతి మార్గాన్ని ఎంచుకున్ననాటి నుంచీ పేదరికాన్ని నిర్మూలించాలనే లక్ష్యానికి కట్టుబడి అనేక పథకాలను రచించి అమలులో వెడుతూ ఉన్నది. ఆ పథకాలలో ప్రముఖమైనది ఐ.ఆర్.డి.పి. ఈ పథకం అమలు తీరు గురించి వివరిస్తున్నారు -వి. భారతి

సాంఘిక న్యాయం ద్వారా అభివృద్ధి సాధించడం భారతదేశ ప్రణాళికల మౌలిక లక్ష్యం. దారిద్ర్యరేఖ దిగువనున్న పేద ప్రజలను అభివృద్ధిపరచి పేదరికాన్ని నిర్మూలించడం మన లక్ష్యం. 1984-85 నుంచి ప్రతిఏటా సంవత్సరానికి 6,400 రూపాయల లోపు ఆదాయంగల కారణంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న వారని ప్రణాళికా సంఘం నిర్ధారించింది. జాతీయ సమూహాన్ని నర్వే ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి శాతం 1977-78 సంవత్సరంలో 51.2 శాతం కాగా, 1983-84 సంవత్సరంలో ఆ శాతం 40 కు తగ్గింది. మన ఏడవ పంచవర్ష ప్రణాళిక గ్రామీణ ప్రాంతాలలో 39.9 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువనున్నారని నిర్ధారించింది. అంటే 22 కోట్ల 22 లక్షల మంది గ్రామీణ ప్రజానీకం దారిద్ర్యరేఖకు దిగువనున్నారన్నమాట. ఏడవ పంచవర్ష ప్రణాళికలో దారిద్ర్య నిర్మూలనా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా 1990-91 నాటికి దారిద్ర్యరేఖకు దిగువనున్నవారి శాతాన్ని 28.5 శాతానికి తగ్గించగలమని, దీర్ఘకాలిక ప్రణాళికల అమలు ద్వారా 1994-95 నాటికి ఆ మొత్తాన్ని 10 శాతానికి తగ్గించగలమనీ, క్రీ.శ. 2000 నాటికి దేశంలో దారిద్ర్య రేఖకు దిగువనున్నవారెవ్వరినీ కూడా లేకుండా చేయగలమనీ అంచనాలు వేశారు.

మనకు ప్రణాళికలకూ, లంచనాల అంజనాలకు కొదవలేదు. ఎంతో క్లిష్టమైన సమస్యలకు కూడా చిటికెలో పరిష్కారం సూచించగల నేర్పు మన ప్రణాళికలకున్నది. పేదరిక నిర్మూలన సమస్యనే తీసుకుంటే, ఘనా సంస్థలకాలు ఖచ్చితమైన అమలు ప్రస్తావనే లేకుండా, పేదలకోసం అనేకరకాల కార్యక్రమాలు రూపొందించి పారేశారు. పేదరిక నిర్మూలన ఒక దీర్ఘకాలికమైన కార్యక్రమ రూపకల్పన ద్వారా సాధ్యమవుతుందనే విషయాన్ని విస్మరించి, పదవీ రాజకీయాలతో స్వల్ప వ్యవధి కార్యక్రమాలనేకం మన పాలకులు రూపొందిస్తారు. ప్రస్తుతం భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన క్లిష్ట సమస్యల పరిష్కరించాలంటే అటువంటి పద్ధతులు ఎంతమాత్రం మందిలికావు. మన దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే ఎన్నో క్లిష్టమైన సమస్యలను అధిగమించాలి. మన ప్రణాళికలు సమస్యల ఉపరితలాన్ని మెరుగుపరుస్తున్నాయేతప్ప సమస్యల మూలాన్ని తాకే ప్రయత్నం చేయట్లేదు. అశేష పేద ప్రజానీకం అభివృద్ధికోసం మనం కృషి చేయకపోతే పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధి ఏంతమాత్రం సాధ్యంకావు. ఉన్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోకుండా, ఉద్యోగావకాశాలు కల్పించకుండా పేద ప్రజానీకపు అభివృద్ధి సాధించడం, పేదరికాన్ని నిర్మూలించగలడం కలలోమాట. ఉదాహరణకు గ్రామీణ అభివృద్ధి పథకం (ఐ.ఆర్.డి.పి.)లో ఇది ఎలా లోపించాయో పరిశీలిద్దాం.

ఈ పథకం ద్వారా గుణాత్మకమైన అభివృద్ధిని సాధించాలని లక్ష్యం నిర్దేశించారు. దీనికోసం జాతీయస్థాయిలో కమిటీ నేర్పరచి జంతుబలి పరిరక్షణ, పూలు, పళ్లతోటల పెంపకం, కుటీర పరిశ్రమల అభివృద్ధిని దేశంలోని అన్నితరగతుల వారికీ అందుబాటులో ఉండేలా చేయదల్చుకున్నారు. దీలయినంతోట పట్టుపురుగుల పెంపకాన్ని అభివృద్ధి చేయడానికి ఐ.ఆర్.డి.పి. ద్వారా సహాయం అందించే కార్యక్రమాలు చేపట్టారు. నిరుపేదల సహాయానికి 1987-88 సంవత్సరంలో ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించారు. వ్యవసాయ తదితర రంగాలలోని వారికి ఇచ్చే హామీ అక్కడ్లేని రుణాల మొత్తాన్ని 5 వేల రూపాయల నుంచి 10 వేల రూపాయలకు పెంచారు. ఆరో పంచవర్ష ప్రణాళికా కాలంలో కొత్తగా 9.96 లక్షల మంది ఈ పథకం క్రింద సహాయం పొందారు. కేంద్ర స్థాయి క్షేత్రాలలో ఇందుకోసం 310.66 కోట్ల రూపాయలు కేటాయించారు. ఈ పథకాల అమలు కోసం రాష్ట్రాలతో కలపి మొత్తం 613.38 కోట్ల రూపాయలు కేటాయించారు. 1987-88 ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తాన్ని 981.82 కోట్లరూపాయలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పథకం ద్వారా 74.22 శాతం కుటుంబాలకు సహాయం అందింది. వీరిలో షెడ్యూల్డుకులాలు, తెగలవారికి 30 శాతం లక్ష్యంగా పెట్టుకోగా, 42.92 శాతాన్ని సాధించారు. మొత్తం సహాయం పొందినవారిలో మహిళలు 16.61 శాతం మాత్రమే వున్నారు.

ఐ.ఆర్.డి.పి. అమలును పరిశీలించడానికి గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ మంత్రిత్వ శాఖలు 1985 అక్టోబర్ నుంచి నెలవారీ సమీక్షా సమావేశాలు ఏర్పాటుచేసాయి. ఈ విధమైన సమీక్ష మరో ఏడాదిపాటు జరగవచ్చు. ఈ విధమైన సమీక్షను 1987 జనవరి నుంచి ఐ.ఆర్.డి.పి. చేపట్టింది. దేశంలో ఎన్నికల చేయబడ్డ పరిశోధనా సంస్థల ద్వారా ఈ సర్వే జరిపిస్తారు. ప్రతినెలా 36 జిల్లాల నుంచి 72 బ్లాక్‌లను ఎన్నికచేసి పథకం అమలును సమీక్షిస్తారు. ఉదాహరణకు రెండు బ్లాకుల నుంచి ఐ.ఆర్.డి.పి. సహాయం పొందేవారిలో 20 మంది పాతవారిని, 20 మంది కొత్తవారిని నమూనాగా నేకరణ కోసం ఎన్నుకున్నారు. ఈ విధంగా 1987 జనవరి నుంచి జూన్ వరకూ ప్రయోజనం పొందుతున్న 8086 మందితో సర్వే జరిపారు. ఈ సర్వే ఆధారంగా పథకం అమలులో అభివృద్ధికొన్ని చర్యలు తీసుకున్నారు. అంటే-1987 ఏప్రిల్ నెలనుంచి అమలయ్యేలా దేశవ్యాప్తంగా రుణ సహాయ విధానం ఏకరూపంగా వుండటం, పోమీ, అదనపురాబడి లేని రుణ నదుపాయం 5 వేల రూపాయల నుంచి 10 వేల రూపాయలకు పెంచడం, ఒక ఉత్తమ పథకాన్ని రూపొందించి వాటి అమలుకోరుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడం, ఐ.ఆర్.డి.పి. రుణ నదుపాయాలకోసం దరఖాస్తులు స్వీకరించడం, రుణాలు మంజూరు చేయడం కోసం జాతీయ బ్యాంకులు వారానికి ఒకరోజు కేటాయించడం లాంటి చెప్పో ప్రవేశపెట్టారు. ఐ.ఆర్.డి.పి. పథకం అమలుకు ఆర్థికసహాయాన్ని వాణిజ్యబ్యాంకులు, కోఆపరేటివ్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు సమకూరుస్తాయి. ఈ బ్యాంకుల ద్వారా డిసెంబరు 1987 నాటికి 982 కోట్ల రూపాయల రుణ సహాయాన్ని అందించాలని లక్ష్యం కాగా 690 కోట్ల రూపాయలు అందించారు.

ఐ.ఆర్.డి.పి. పథకం అమలులో తీసుకోవాల్సిన చర్యలను సూచించడానికి భారత ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో బ్యాంకింగ్ డివిజన్, భారత రిజర్వ్‌బ్యాంక్, కొన్ని వాణిజ్యబ్యాంకుల ఉన్నత అధికారులు సభ్యులుగా ఉన్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ బ్యాంకింగ్ డివిజన్ అధీన బ్యాంక్ విధానంలో కొన్ని నిర్మాణాత్మక మార్పులను సూచించింది. ఐ.ఆర్.డి.పి. ద్వారా సహాయం పొందుతున్న వారిలో 81 శాతం మంది పరిస్థితి సంతృప్తికరంగా వున్నట్లు ఆ డివిజన్ తెలిపింది. సహాయం పొందినవారిలో 44 శాతం మంది బకాయిలు లేకుండా, 31శాతం మంది 1000 రూపాయల లోపు బకాయిలతో వున్నారని వారు వెల్లడించారు. 15శాతం మంది మూడేళ్లలోపు బకాయిలు చెల్లించగా, 33 శాతం మంది మూడేళ్లకు చెల్లించారని వారు పేర్కొన్నారు.

ఐ.ఆర్.డి.పి. పథకం క్రింద జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ భీమా కార్యక్రమాలు చేపట్టింది. ఇందుకోసం ఒక పథకాన్ని రూపొందించి ఐ.ఆర్.డి.పి. సహాయం పొందేవారికోసం తక్కువ మొత్తం ప్రీమియంలతో భీమా సౌకర్యాన్ని ఆ సంస్థ చేపట్టింది. ఐ.ఆర్.డి.పి. పథకం ద్వారా సహాయం పొందిన వారికి పశువులు తదితర జంతువులంటే వాటికి కూడా భీమా పథకాన్ని ఈ సంస్థ అమలుపరిచింది. తద్వారా ఐ.ఆర్.డి.పి. రుణాన్ని తీర్చివేసిన తర్వాత కూడా భీమాపథకం వర్తించే అవకాశాలను కల్పించారు.

అయితే ఐ.ఆర్.డి.పి. పథకాల అమలు గురించి పార్లమెంట్ పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ కొన్ని సూచనలు చేసింది. ఐ.ఆర్.డి.పి., పథకం అమలు గురించి అనేక కారణాలవల్ల ఈ కమిటీ తన అసంతృప్తిని వ్యక్తంచేసింది. ఐ.ఆర్.డి.పి. ద్వారా గ్రామీణ ప్రాథమిక అవసరాలు తీర్చలేకపోయారని, పేదప్రజల దారిద్ర్యరేఖను దాటివచ్చే కార్యక్రమాలు చేపట్టలేదని ఆ కమిటీ పేర్కొన్నది. ఐ.ఆర్.డి.పి. పథకం అమలులోని వైఫల్యాలను కూడా ఈ కమిటీ గుర్తించింది. ఆర్థిక సంవత్సరం ముగిసిపోతున్నదనే తొందరతో పనులు చేయడం, బలహీనమైన పరిపాలనారంగం వంటి సమస్యలను ఆ కమిటీ ఎత్తిచూపింది. ఐ.ఆర్.డి.పి. ద్వారా ఎవరి ప్రయోజనాలను లక్ష్యంగా పెట్టుకున్నారో వారి ప్రమేయం ఈ పథకంలో లేకపోవడం, స్థానిక స్వపరిపాలనా సంస్థల ప్రతినిధులు తమ మనుషుల స్వప్రయోజనాలకోసం ఈ పథకాన్ని ఉపయోగించుకోవడం జరుగుతున్నదని పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ నిశితంగా విమర్శించింది. అయితే గ్రామీణ పేదల అభివృద్ధికి ఇంతకుమించి మరో పథకం లేదనీ, ఆసక్తిగల సేవాసంస్థల సహాయం తీసుకోవడం ద్వారా ఈ పథకం ఎక్కువ విజయం సాధించగలదనీ, ఆ కమిటీ సూచించింది. పేదరిక నిర్మూలన కార్యక్రమంలో సేవా సంస్థల ద్వారా ప్రజల ప్రమేయం ఎక్కువవుతుందని ఆ కమిటీ భావించింది. ఇందుకోసం గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల నిధులలో సేవాదృక్పథం గల సంస్థలకోసం 10 శాతం ఖర్చు చేయవచ్చునని కమిటీ అభిప్రాయపడింది.

ఐ.ఆర్.డి.పి. పథకం అమలులో వ్యక్తుల సంపాదనా సామర్థ్యంలేట్టి, రుణసహాయానికి ముందున్న స్థితిని గమనించి, ఆర్థిక స్థాయిలు ఆధారంగా సహాయం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు మెరుగుపడతాయి. గత ఐదు పంచవర్ష ప్రణాళికలలోనూ పేదరిక నిర్మూలనా కార్యక్రమాలను రూపొందించబడి ఉన్నాయి. కానీ ప్రతి ప్రణాళికలోనూ పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యత ఇస్తున్నారుగానీ, పేదరికానికి కారణమైన అంశాల నిర్మూలనవట్ల దృష్టి పెట్టట్లేదు. పేదరికాన్ని సృష్టిస్తున్న కారణాలను అన్వేషించి, వాటిని రూపుమాపడానికి ప్రయత్నించకపోతే పేదరికం సమస్య ఎన్నటికీ అలాగే వుండిపోతుంది.

అయితే ఐ.ఆర్.డి.పి. పథకం పూర్తిగా నిరుపయోగమైనదని చెప్పలేము. ఐ.ఆర్.డి.పి. పథకం అమలుపై జరిపిన ఎన్నో సర్వేలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. వివిధ రాష్ట్రాలలో ఐ.ఆర్.డి.పి. అమలుగురించి పరిశీలించిన కురియన్, 1987 లో "ఐ.ఆర్.డి.పి. కేవలం పేదలకు సహాయం చేయడానికి మాత్రమే కాదు మంచి జీవితాన్ని అనుభవించగల అవకాశాలు తమ కున్నాయని పేదవారు గుర్తించారు" అని అంటారు. ఎన్నిలోపాలున్నప్పటికీ, ఐ.ఆర్.డి.పి. పథకం ద్వారా గ్రామీణ పేద ప్రజానీకం అభివృద్ధి చెందడానికి ఒక మంచి ప్రయత్నం జరుగుతున్నది. ఆ ప్రయత్నం ఫలితాలు నేరుగా పేదలకు చేరగలిగితే కొంతైనా పరిస్థితి మెరుగవుతుంది.

ప్రోక్షిలాగారం

పేజు గానం ప్రోక్షిల్ చలం

మంచిమాట

* ఆలోచన అన్నది అతికష్టమైన పని. అందుకే చాలా తక్కువమంది ఆ పని చేస్తుంటారు.

-హెన్రీఫోర్డ్

చాపకింద నీరు

"రావణ దుర్యోధన సీతని ఎత్తుకొచ్చేశాడు"- అని హెడ్‌లైన్స్‌లో కాసింది లంకా ఢంకా పత్రిక. పత్రిక ఎడిటర్ విభీషణుడ్ని పిలిచి మొఖంవాచేట్టు తిడదామనుకుని పత్రికా స్వేచ్ఛ అని అరుస్తాడని ఊరుకుని... సీతను ఎత్తుకుపోవడంలో గొప్ప రాజకీయం ఉందని అది లంక వాసుల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని స్టైల్ మెంట్లు గుప్పించేడు రావణుడు.

"మీరాతగా పబ్లిసిటీ తోకకి బిస్త-" అని మళ్ళీ హెడ్‌లైన్స్‌లో చేశేడు విభీషణుడు.

సిపాయితోపాటు కోతిలా గెంతేడు రావణుడు. పత్రికలు-మనిషి గుడ్డా అని హుంకరించేడు. విభీషణుడిని అంర అరతలకి గిరాకీయంటేడు.

* * * * * * * * *

'అంతఃపురం కారాగారమే చెరలో ఉన్న సీతని ఎలా విలువగుంటున్నాడు' అన్నాడొక సామాన్యుడు. ఆ సంగతి పత్రికలో వున్నట్టైపు వార్తగానే పడింది. రావణుడు మూడనే చూశేడు. అలాగ రగిలిన చెడదని పెడరెక్కలు విరిచి కట్టి పట్టుకురండి, ఆ పత్రికాఫీసుని తగలెట్టండి, అన్నేడు.సీతనొదిలేశేడు. ప్రజాభిప్రాయానికి తలవొగ్గి....అందుకే దేవుడైపొయ్యేడు.

* * * * * * * * *

రాజుగారు మంచంలో పడ్డారు. మంత్రులంతా కలిసి కుట్రచేసి రాజ్యం లాక్కున్నారు. పత్రికలు యిది అన్యాయం అని ఘోష పెట్టేయి. జనం కదిలేరు. మంత్రులు పలాయనం పరింతేరు.

రాజుగారు మళ్ళీ రాజుగారైపొయ్యేరు.

పత్రికల్ని చేనేళ్ళ పొగిడేరు... వాటికి స్వేచ్ఛే ప్రాణమనీ... స్వేచ్ఛే పత్రికలనీ, పత్రికలంటేనే స్వేచ్ఛనీ ఉపన్యాసాలిచ్చేరు. పత్రికలకోసం ప్రాణాలిచ్చినా తప్పు లేదన్నారు. (ఆ తర్వాత పాలాలు తినేనా తప్పలేదని అనాల్సివస్తుందని తెలిక)

రాజుగారు ఆరోగ్యం కుదురుకున్నాక రుబురుగ్గా సింపథనల మీద రూపుకి కనుక కోపడం మొగశ్చేడు జనాన్ని..పత్రికల్ని...శంఖస్థాపనలూ, భాషలో బుర్రుకులూ, కిచిరికులూ కలిపి చెసిన ఉపన్యాసాలూ, గుండాయిజాలూ, గుడిసెలు తగలడడాలూ మీదవ్యక్తం చేసిన దిగ్భ్రాంతులూ, పత్రికలు స్వేచ్ఛగా రాసుకోవాలి కాని మరోటీ మరోటీ కాదు. అనలు స్వేచ్ఛంటే ఈ పత్రికలవాళ్ళకి తెలిసినట్టులేదు అనుకున్నాడు.

* * * * * * *

ఫలానా నాయకుడు ప్రభుత్వ భూమిలో సారాకొట్టు పెట్టేడు.. ఫలానా పెద్దమనిషి ఫలానాదోట జాదరాల తెరిచేడు- అని రాస్తే... అని వారివారి వ్యవహారాలు...అలిసి పోయిన జనాలకి సారాపోయడం, పేదరికాన్ని జూదశాలలో పాతెయ్యడం గొప్ప దేశసేవ కాదూ....

ఫలానా ఆయన ఫలానా తలని ఫలానా శరీరం నించి నెవరేటు చేయంచేడు-

ఫలానా ఆయన ప్రభుత్వ ఖజానాలో ఫలానా మొత్తం గుల్లచేశేడు అని-రాస్తే-

పోటీనులున్నారు, దట్టం ఉండు, కోర్టులున్నయ్ (కాబట్టినన్ని వాయిదాలు, దొడ్డి దారులు, సాక్ష్యాల హాష్‌కాకులూ ఉన్నయ్) నేరం రుజువైతేనే నేరం. దాని గురించి రాయడం నేరం... ప్రభుత్వ ఖజానా గుల్లచేయడమేమిటి?, ప్రజాప్రతినిధులకు ఆ మాత్రం హక్కు లేదూ- ప్రజాసేవకి కాకపోతే ఆ డబ్బు ఎందుకు తీస్తారు- ఆ మాత్రందాన్ని రాసుకోవడం ఎందుకూ- వినుక్కున్నారు రాజుగారు.

రాజుగారికన్నా వారి బందువులే

హాట్ కేక్

విశ్వంభలంగా దేశసేవ చేసేస్తున్నట్టుంది అని రాస్తే-

మరి నారేం పని తలలూ ఇరవై చేతులూ లేవుకదా ప్రజాసేవ సత్వరం జరగడానికి. సతుల్ సోదరుల్ దుట్టుముల్ హితుల్ బంధువు వస్తే తప్పేమిటి అని సవాల్ చేశారు.

కీచకుడు దుర్యోధనుడని,బకాసురుడు తిండిపోతని ఎమ్మెల్యేని గుండాల నాయకుడని దుట్టమొకడు దేవేశేడని రాసిన పత్రికమీద రాజుగారు మండిపడ్డారు.

ఆ మంటల్లో ఆ పత్రికా, ఆ పత్రికా రచయితా కాలిపొయ్యేరు.

నే తిట్టిన తిట్లన్నీ వెయ్యండి పత్రికల్లో అన్నాడు రాజుగారు. తిట్ల దండకం విన్నప్పుడు నేర్చుకున్న ఎక్కాల్లా గడగడా అప్పచెప్పి.

మరి వారి తిట్లో!

వద్దు పిట్టల్లా, కార్టూన్లూ, పద్యాలూ కట్టిపెట్టండి- అవతలివాడు మనుష్యుల్ని తిడ్తే మేం మిమ్మల్ని తిడతాం కనక మీరా తిట్లు పత్రికలోకి పాకనీయకండి.

వాళ్ళూ దండకం చదూతున్నారు సారూ...

ఆ దండకం వినవద్దు. చెవుల్లోకి దూది పంపిస్తాను పెట్టుకోండి. నేను వాళ్ళని తిట్టినప్పుడు మాత్రం వాడకండి.

మరి ఈ స్వేచ్ఛ....

దూది పెట్టుకోండం..తినుకోడం..-

యింతకంటె స్వేచ్ఛ ఎక్కడా వుండదు. మనది ప్రజాస్వామ్య దేశం కనక మీ చెవులు కోయించడం చెయ్యలేకపోతున్నాం... సంతోషించండి...మీ చెవులు మీకుంచేశాం.. స్వేచ్ఛగా వినండి...మేం చెప్పింది, స్వేచ్ఛగా రాయండి మేం నుడివింది.

* * * * * * * *

ఎంత నిరోధించినా అయిష్టుల తిట్లూ, తిరస్కారాలూ పత్రికల్లో దూరేస్తూ ఉండడంతో- "అసలీ అచ్చుమిషనూ, కాగితమూ కనిపెట్టినవాణ్ణే పట్టుకుని డిపాజిట్టు కూడా రాని నిరోధక వర్గపు టికెట్టివ్వాలి- హాడిదగ్గ రున్నదంతా ఊడ్చేసుకుని..." అని కసురుకున్నారు రాజుగారు.

"అది కనిపెట్టిన వుండాలోర్ ప్రస్తుతము లేదు కనుక మన పార్టీలో ఉన్న వుండాల్లో కెవరికీ అంత తెలివిలేదు కనుక జనరల్ నాలెడ్జి ఎవరికీ కిరెంటపయిన్నికీ పద్దాం యూ ప్రభో" అన్నాడు అంతరంగి.

'మరేం చెయ్యాలో చెప్పు' అన్నారులో ప్రజాప్రతినిధులు మైకుల్లో కొచ్చుకునేలా స్పీకర్లా మొఖంపెట్టి.

పబ్లిక్ మీటింగ్‌లకి బలవంతంగా జనాన్ని లాకొచ్చే... ఎగస్పార్టీవాళ్ళు సభల్లో రాళ్లకురిపించే... డబ్బాలో అవతలిపార్టీ వాళ్ళకి వడ్డ ఓట్లుకి అజా అయిపూ లేకుండా చేసే... మూడో చేతికి తగలకుండా డ్రీఫేకేసుల్లో మాత్రమే బహుమానాలు స్వీకరించే, వార్మినార్‌నైనా లడ్డిల్ టవర్‌నైనా ఎయినకాడికి తెగనమ్మేసి, పేస్ట్ బ్యాంకులో క్యాష్ దాచుకునే బుర్రున్న అంతరంగి కనుబొమలు ముడిచేశాడు. (అవతలివాడి సీటుకింద సర్దిపెట్టేప్పుడు రాజకీయ చిక్కిడెంట్లు చిరాకుపుట్టేప్పుడు, కర్టూన్లూ, షూట్ ఎట్ సైట్‌లూ వచ్చేముందులా)

ఆ తరువాత టెన్షన్ తగ్గిపోయి బుద్ధుడి మూర్తి- చిరునవ్వు నవ్వుతూ "అసలు న్యూసప్రింటు లేకపోతే"-

లేకపోతే?

ఇరవయిఐదు పూలాకి మూడు చెట్టులూ ఎరు హత్యలూ చేయవచ్చు.

ఎవడు మనం రాదాలన్నవి వాసేపెడుతు... మనకు మనము చేయదోయే వాగ్దానాలూ- తిరిగా ప్రసంగాలూ జ్ఞాపకంవొచ్చి వ్యవహరించేరు రాజుగారు.

మన కిష్టమైంది మాత్రమే అచ్చువడే మేరకు న్యూసప్రింటు దొరికేట్టు చేద్దాం. దాని ధరని ఆకాశంలోకి మూల్ చేద్దాం.

మరిట్లా చెప్పా పెట్టకుండా ధర పెంచేస్తే దుర్యోధనుడ్యూనా..

ఏది, ఎప్పుడు, ఎందుకు పెరుగుతుందో ఎవరికీ తెలుసు. ఇదే మరి ప్రజాస్వామ్యమంటే..

ధర పెంచామని పత్రికలవాళ్ళు విరుచుకు పడరూ..

కాలమ్‌లకి కాలమ్‌లు రాసేందుకి న్యూసప్రింటు దొరకొద్దూ..

వాపరిందద సిల్బు తెస్తేనని... ప్రజాస్వామ్యమో, స్వేచ్ఛే అంటో లరవడం... న్యూసప్రింటో.. న్యూసప్రింటో అని శోధిస్తు పడిపోరూ...

రాజుగారు మీసాలు మెలేసేరు.

కాపాయుడూనారు పకిలాబ్బోసం చేశేరు.

రావణుడు పుష్పకాల్లో దూరి పొయ్యేడు.

-సుదర్శన్

జనఘోష

కొయ్యలగూడెం రోడ్లు

కొయ్యలగూడెంలో రోడ్లు వర్షాలతో కుక్కి అధ్వాన్నంగా తయారు అవుతున్నాయి. తక్షణం మరమ్మత్తు పనులు తీసుకోవాలి.

యస్. వీరనాగయ్య,
కొయ్యలగూడెం (ప. గో.)

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ మామూళ్ళు

కోనసీమ ప్రజలకు అమలాపురంలో ఒక ఉప ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ను స్థాపించినారు.

అయితే అందులో నమోదు చేయించుకోడానికి డబ్బు నిర్బంధపై సాగుతున్నాయి. ఇది మామూలంటారు. నిలేసి అడిగితే ఆఫీసు మంజూరు తీసుకోలేదు. పేదిస్తారు. ఆ తర్వాత కాకినాడ మెయిన్ ఆఫీసుకు వెళ్ళమంటారు. అక్కడకు వెళ్లితే మీకు అమలాపురం కేటాయించగా ఇక్కడకు ఎందులకు వచ్చినారని తిప్పి పంపుతారు. ఈ విధంగా యువతతల్ల

లంక తమిళులపై ఫ్రంట్‌కు సానుభూతి లేదు

నీడర్, జులై 11 : భారత శాంతి సేనను ఉపసంహరించాలని నేషనల్ ఫ్రంట్ డిమాండ్ చేయడం, దానికి శ్రీలంక తమిళుల పట్ల సానుభూతి లేదని తెలుపుతోందని జనతా నాయకుడు శ్రీ సుబ్రమణ్యా స్వామి విమర్శించారు. ఆదివారం ఆయన హామ్నాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు.

ఫ్రంట్ డిమాండ్‌కు వ్యతిరేకంగా డి.ఎం.కె.ఫ్రంట్ నుండి బయటకు రావాలని శ్రీ స్వామి కోరారు. ఒక పక్క డి.ఎం.కె ఐ.పి.కె.ఎఫ్.ఉండాలని అంటుంటే, ఫ్రంట్ నాయకుడు శ్రీ వి.పి.సింగ్ ఏమో దేశరుతుగా ఉపసంహరించుకోవాలంటున్నారు అని ఆయన అన్నారు.

కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే తమ తప్పిదాలకు ప్రజలకు క్షమాపణ చెప్పుకోవాలని శ్రీ స్వామి డిమాండ్ చేశారు. శ్రీ హెగ్డే, ఆయన కుటుంబసభ్యులకు విదేశీ బ్యాంకులలో డిపాజిట్లు ఉన్నాయని ఆయన ఆరోపించారు. "నేను వారిని వదలను" అని ఆయన అన్నారు.

దేవాలయాలపైన తెలుగులో పుస్తకం

తిరుపతి, జూలై 11 (నవవార్త) : ఆంధ్రప్రదేశ్ దేవాలయాల గురించి తెలుగులో పుస్తకాన్ని వతేవడానికి దేవాదాయ శాఖ యోచిస్తున్నదని కొత్తగా నియమితులయిన దేవాదాయశాఖ కమీషనర్ తెలిపారు. దేవాలయాల గురించి తెలుగులో ప్రస్తుతివరకు ప్రచురణ పుస్తకాలు లేవనీ అయితే తమిళనాడులోని దేవాలయాల గురించి అనేక పుస్తకాలున్నట్లు కమీషనర్ శ్రీ ఆర్. పార్థసారథి అన్నారు.

శిల్పకళ తెలిసిన వారిని అన్ని ముఖ్యమైన దేవాలయాలలో త్వరలో నియమిస్తామని విలేకరులకు తెలిపారు.

రెండురోజుల కమీషనర్స్, డిప్యూటీ కమీషనర్స్, ఇతర దేవాలయ అధికారుల సమావేశానికి దేవాదాయ శాఖామంత్రి శ్రీ కోళ్ల అప్పలనాయుడు హైదరాబాద్‌లో ప్రారంభోత్సవం చేశారని కమీషనర్ తెలిపారు.

దేవస్థాన భూములను సర్వే తర్వాత ముఖ్యమంత్రి ఆదేశం మేరకు, జస్టిస్ చల్లకొండయ్య కమిటీ సిఫార్సు మేరకు వాటి ఆస్తి పాస్తులను కంప్యూటరైజ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు

రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు ఆస్తులు కలిగి ఉన్నాయని, సింహాచల దేవస్థానానికి 5 వేల ఎకరాల విలువైన భూమి వుందని చెప్పారు

దేవస్థాన భూములను రెండు రకాలుగా విభజించినట్లు (1. విలువైన భూములు. 2 తక్కువ దరగల భూములు) అని ఆయన అన్నారు. దుగ్గిరాల్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక కేసు ననుసరించి విలువైన భూములను బహిరంగ వేలం వేస్తున్నామని దీనికి మరో ప్రత్యామ్నాయం లేదని కమీషనర్ చెప్పారు. తక్కువ స్థాయి భూములను మార్కెట్ ధరకు నేరుగా అమ్ముతుందని కొన్న విలువ మొత్తం పదిసార్లుగా కట్టాలని అన్నారు.

భూములమ్మిన తర్వాత వచ్చిన మొత్తాన్ని బ్యాంకులో ఉంచుతామని, దానిపై వచ్చే వడ్డీని నిత్య పూజలకు ఉపయోగిస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల వార్షికాదాయం రు. 5 లక్షలని అన్నారు. ప్రతి దేవాలయం ఆస్తిపాస్తులను కంప్యూటరైజ్ చేస్తామని అన్నారు. ఈ విధంగా చేయడం వలన ఎప్పుడు కావాలంటే అప్పుడు వివరాలను తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయ భూములకు కౌలుదారులు చాలా తక్కువ కౌలు చెల్లిస్తున్నారని ఆయన అన్నారు.

భద్రాచలంలో నిర్మిస్తున్న స్టేడియం నిర్మాణం పూర్తి కావస్తున్నదని, సచ్చే శ్రీ రామనవమి ఉత్సవాలను గొప్పగా చేస్తామని ఆయన తెలిపారు.

అనేక దేవాలయాలను సందర్శించు పేద యాత్రికులకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నట్లు, యాదగిరి గుట్ట వార్షికాదాయం రు. 3.5 కోట్లకు పెరిగినట్లు తెలిపారు.

విజయవాడ కనకదుర్గ దేవాలయం ఆదాయం కూడా పెరిగిందని, శ్రీశైలం ఆదాయం, రు. 6 కోట్లు, సింహాచలం ఆదాయం రు. 3 కోట్లు, అన్నవరం ఆదాయం రు. 3 కోట్లు, వేములవాడ ఆదాయం రు. 2.5 కోట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.

వికలాంగులకు త్రిచక్రవాహనాలు

ఒంగోలు, జులై 11 (నవవార్త) : ఈ నెల 11 తేదీన 25 మంది వికలాంగులకు త్రిచక్రవాహనాలు ఉచితముగా ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ రాష్ట్ర పంపిణీ చేయుదరని వికలాంగుల సంస్థ సలహా మండలి పునరావాస అధికారి శ్రీ దగ్గుబాటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు

వికలాంగుల సంస్థలలో చేరిన సభ్యులకు ఒక పాసు పుస్తకము పొందగలరని వారు రైళ్లలో, బస్సులలో వెళ్లదలచిన వారికి చార్జీలలో కొంత రాయితీ పొందగలరని. వైద్య సలహా ఉచితంగా పొందగలరని కూడా శ్రీ శ్రీనివాసరావు ఆ ప్రకటనలో తెలిపారు

వీరాల, కందుకూరు పురపాలక సంఘ పరిధిలో గల అర్హులైన వికలాంగులకు టెలిఫోన్ బూతులు త్వరలో పంపిణీ చేయగలమని యిదివరలో యీ సంస్థ నుండి ఋణాలు పొందిన లబ్ధిదారులు ఆ మొత్తము ఆగస్టు నెలాఖరులోగా చెలించినచో వారు రుణాలకు అపరాధపు వడ్డీ లేకుండా చెల్లించవచ్చునని ఆగస్టు నెల తరువాత చెల్లించువారు తప్పనిసరిగా తాము తీసుకున్న రుణాలపై అపరాధపు వడ్డీ చెల్లించాల్సి వస్తుందని కాన యీ సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాల్సిందిగా శ్రీ దగ్గుబాటి శ్రీనివాసు వికలాంగుల పునరావాస అధికారి ఆ ప్రకటనలో కోరారు

ఆలా చెల్లించని పక్షంలో సహకార సంఘ ఆక్టు ప్రకారం తగిన చర్యలు గైకొనగలరని గూడా హెచ్చరించారు

కట్టవాగు పొంగినా పట్టించుకోరేం!

మణుగూరు, జులై 11 (నవవార్త): మణుగూరు ప్రాంతంలో, ప్రముఖ వర్తక కేంద్రంగా గుర్తింపబడిన, బండారుగూడెం నడిబొడ్డునుంచి కట్టవాగు అనేవాగు ప్రవహిస్తూవుంది. ఈవాగు 10 మైళ్ళ అవతల నుండి, గుట్టలనుంచి ప్రవహించే వర్షపు ప్రవాహంనీటితో అతివేగంగా ప్రవహిస్తూ, అదుపులేకుండా, ఎటు దారిమళ్ళితే అటు ప్రవహిస్తూ, పంటచేలను నాశనం చేస్తూ వుంటుంది. అయినప్పటికి ఈవాగు విషయంలో ఇంతవరకు, ఇటు స్థానిక పంచాయితీవారు కాని, పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ వారు గాని, మండల ప్రజాపరిషత్ వారుగాని పట్టించుకున్న పాపానపోలేదు. భారీ వర్షం వచ్చినప్పుడల్లా ఈవాగు, కొన్ని గంటలతేడాలో, అనుకోకుండా ముంచుకు వస్తూ, ప్రజలను భయభ్రాంతులను చేస్తుంది. ముఖ్యంగా, సుందరయ్యనగర్ ప్రాంతం, సత్యభాస్కర సినిమాహాలు వక్క ప్రాంతం, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వెనుక ప్రాంతం, రోడ్డు కవతల ముందు ప్రాంతాలలో, ఈవాగు ఉధృతంగా ప్రవహించి నప్పుడల్లా 250 పైగా గృహాలు కొన్ని గంటలపాటు జలదిగ్బంధనంలో వుండిపోతాయి. వాగు ఒరవడికి గృహాలు కూలిపోతాయేమోనని గృహయజమానులు ఆందోళన చెందుతున్నారు.

ఇదిలా వుండగా స్థానిక సింగరేణివారు, తమ ఓపెన్‌కాస్ట్ మైన్స్‌లోనూ, భూగర్భ బొగ్గు బావులలోనూ, పారిస్తున్న ప్రేలుళ్ళవల్ల ఈ ప్రాంతాలలో భూమి అదురుతూ కట్టడాలు, పగులుతూ వుండటం కద్దు. మరోవైపు వాగు ఒక్కసారిగా పొంగుకురావడం వలన, దానిరాక గమనించలేని ప్రజలు, తమ సామానులు కూడ భద్రపరచుకోలేని స్థితిలో వుంటూ, అనేక విధాల నష్టపోతున్నారు. ఈ వర్షాకాలం ప్రారంభం అయ్యాక, ఈ లోతట్టు ప్రాంతాల ప్రజలు ఈ అనుభవం అప్పుడే 4 సార్లు చవిచూచారు. కాగా ఆగస్టు నెల ప్రాంతాలలో వరదలు వంటివి వస్తే, గోదావరి ఎగపోటు వలన, ఈవాగు మరింతగా పొంగుతూ ప్రమాదాలు జరుగుతుంటాయి. ఈ ప్రాంతంలో పంచాయితీవారు సరయిన రహదారి సౌకర్యం కల్పించక, డ్రయినేజిలు అసలు లేక ప్రజలు మరింత బాధలు అనుభవిస్తున్నారు. అధికారులు ఎంతయినా శ్రద్ధ తీసుకొని ఈ కట్టవాగుకు, సరయిన ఎత్తయిన కట్ట సౌకర్యాలు కలుగజేయవలసిన అవసరం వుంది. ఈ కట్టవాగు విషయంలో పంచాయితీ వారికి బాధ్యత ఉన్నప్పటికీ, ఖర్చురూపేణా భరించే శక్తిమాత్రం లేదు. ప్రవాహాన్ని అదుపుచేస్తూ, ప్రవహించేలా చెయ్యాలంటే ఎన్నో లక్షల రూపాయలవ్యయం అవుతుంది. దీనికి జిల్లా ప్రజాపరిషత్‌వారు, పంచాయితీరాజ్ శాఖ ద్వారా అమలు చెయ్యవలసి వుంది. ప్రభుత్వంవారు మణుగూరును పారిశ్రామిక కేంద్రంగా గుర్తించడం వలన, ఈ విషయం పట్టించుకోవాలని, ఈ కట్టవాగు ప్రవాహంవల్ల ఇళ్ళు కూలి మరణాలు సంభవించకముందే ప్రజలకు రక్షణ కలుగ జేసేందుకు, జిల్లా పాలనాయంత్రాంగాన్ని ఆదేశిస్తూ, యుద్ధ ప్రాతిపదికగా ఈపని అమలు చెయ్యాలని బాధిత ప్రజలు కోరుతున్నారు.

ఓరియంటల్ కళాశాలలకు ప్రవేశ పరీక్షలా?

నెల్లూరు, జులై 11 (నవవార్త) : రాష్ట్రంలోని ఓరియంటల్ కళాశాలల్లో 1988-89 సంవత్సరానికి ప్రవేశాలు నిలిపి వేయడంతో ఎంతోమంది విద్యార్థులు ఒక సంవత్సరం విద్యాభ్యాసం కోల్పోయారని, ఈ సంవత్సరం తిరిగి ప్రవేశాలకు అనుమతించినా అందుకు ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తారని తెలుగు విశ్వవిద్యాలయం ప్రకటించడం శోచనీయమని నెల్లూరు జిల్లా వేద సంస్కృత పాఠశాల అధ్యక్షులు శ్రీ రమణయ్య ఒక ప్రకటనలో అన్నారు లాసెట్, ఎంసెట్‌లా ప్రవేశ పరీక్ష ఎందుకు నిర్వహించాలని తెలుగు విశ్వవిద్యాలయం ఎందుకు యోచిస్తుందో అంతుబట్టడం లేదని, ఈ కోర్సు వలన నిరుద్యోగ అవకాశాలే తక్కువని, అడ్మిషన్ల బాధ్యత ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు అప్పగించాలని ఆయన కోరారు

రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగు భాషను యతిప్రాసలకు, ఉపన్యాస ధోరణులకు ఉపయోగిస్తున్నారే తప్ప, తెలుగు భాషాభివృద్ధికి పాటుపడడం లేదని ఆయన ఆరోపించారు

గత ఏప్రిల్ మాసంలో నిర్వహించిన బి ఎ (ఓరియంటల్) కోర్సుల ఫలితాలు ఇంతవరకూ వెలువడలేదని, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని, వెంటనే ఫలితాలు ప్రకటించాలని శ్రీ రమణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

రోజ్‌గార్ నిధులు సహకారబ్యాంకుల్లోజమ?

వెంకటగిరి, జులై 11 (నవవార్త) : రోజ్‌గార్ నిధులను ప్రభుత్వ వాణిజ్య బ్యాంకుల్లోనే ఉంచాలన్న నిబంధనలను ఉల్లంగిస్తూ సహకార బ్యాంకుల్లో జమ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది నెల్లూరుజిల్లా సహకార బ్యాంకు చైర్మన్ హోదాలో ఉన్న కలెక్టరు సహకార బ్యాంకులో రోజ్‌గార్ నిధులు ఉంచమని ఆదేసిస్తామని కలెక్టరు చెప్పారు

ఈవిధంగా ఆదేసించటానికి తెలుగుదేశం ప్రభుత్వం కుట్ర ఉందని విమర్శలువస్తున్నాయి దీనివల్ల అనేక ఇబ్బందులు రాగలవు ఉత్తర్వులను ఉపసంహరించాలని పలువురు కోరుతున్నారు

కండక్టరు ఉంటారు

విజయవాడ-తిరుపతిల మధ్య నడిచే ఆర్.టి.సి బస్సుల్లో వన్‌మ్యాన్ సర్వీసులను ఈనెల 10 నుండి రద్దు చేస్తున్నారు ఇకమీదట ఈ బస్సుల్లో కండక్టరు ఉంటారు

గుర్తు తెలియని శవం

రావూరు మండలం పెనుబర్తి గ్రామంలోని రంకూరు గ్రామచేలల్లో ఒక వృద్ధుని శవం కనుగొనబడింది దూర ప్రాంతం నుండి మేకల కోసం వచ్చి ఉంటారనిఅనుకొంటున్నారు రావూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

సర్పంచ్‌లసమావేశం

వెంకటగిరి, జులై 11(నవవార్త) : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో డక్కలి, బాలయపల్లి, వెంకటగిరి మండల సర్పంచ్‌ల సమావేశం జరిగింది సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ రోజ్‌గార్ పథకం గురించి వివరించారు

సమావేశాన్ని మండలాధ్యక్షుడు శ్రీ పి సత్యనారాయణ జెట్టి ప్రారంభించారు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి శ్రీ సుదాన్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, గ్రామాలలో నిరుద్యోగులకు పని కల్పించడం కోసం ఈ పథకం కేంద్రం ప్రవేశ పెట్టిందని చెప్పారు బాలయపల్లి, డక్కలి మండలాధ్యక్షులు శ్రీ మగ్గం పెంచలయ్య, శ్రీ జె మదన్ మోహన్ సర్పంచ్‌లు పాల్గొన్నారు

అసంపూర్తి పనులకు ప్రాధాన్యత ఇవ్వండి

గూడూరు, జులై 11(నవవార్త) : గ్రామ పంచాయితీల్లో అసంపూర్తిగా నిలచి వున్న పనులను పూర్తి చేయడానికి జవహర్ రోజ్‌గార్ యోజన నిధుల వినియోగంలో ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ రణదీప్ సూదన్ సర్పంచ్‌లను కోరారు ఇటీవల గూడూరులో గూడూరు, చిల్లకూరు గ్రామ సర్పంచ్‌ల సమావేశంలో ఆయన ప్రసంగించారు ఈ పథకం ద్వారా చేపట్టే పనుల్లో 30 శాతం మహిళలు పాలోబట్టు చూడాలని అధికారి కోరారు రోజ్‌గార్ పథకం క్రింద జిల్లాకు 707;84 లక్షల రూపాయలు మంజూరు కావాల్సి వుండగా ఇప్పటివరకు 314;39 లక్షలు రూపాయలు విడుదల అయ్యాయని ఆయన తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసరు శ్రీ ఎం జయరామరాజు మాట్లాడుతూ పంచాయితీ కివచ్చే నిధుల్లో 35 శాతం వ్యవసాయ పనులకు, 25 శాతం సామాజిక వనపెంపకానికి, 15 శాతం సెట్టాలు కులాల వారి పనులకు 25 శాతం రోడ్డు భవనాలకు వినియోగించాల్సి వుంటుందని అన్నారు సమావేశంలో చిల్లకూరు గూడూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎర్రం వెంకటసుబ్బయ్య శ్రీ చేవూరు విజయమోహన రెడ్డి పాల్గొన్నారు

వాడరేవు అభివృద్ధికి రాష్ట్రంవాటా14లక్షలు

చీరాల,జూలై 11 (నవవార్త) : ఇచటకు సమీపంలోని వాడరేవు తీర ప్రాంతాన్ని పర్యటన కేంద్రంగా రూపుదిద్దడానికి కావలసిన రు 64 లక్షలలో రాష్ట్రప్రభుత్వం రు 14 లక్షలు భరించాల్సి ఉంటుందని కేంద్ర పౌర విమాన యాన పర్యటన మంత్రి శ్రీ శివరాజ్ పాటిల్ బాపట్ల పార్లమెంట్ సభ్యుడైన శ్రీ చిమటా సాంబుకు ఒక లేఖలో తెలియపరిచారు.

రాష్ట్రప్రభుత్వం తన పర్యటన శాఖ ద్వారా ప్రణాళికను రూపుదిద్దే పంపిందని, కేంద్రప్రభుత్వ సూచనలు మేరకు ఈ ప్రణాళికను సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ కమిటీ రూపుదిద్ది పంపించవలసి ఉంటుందని, కేంద్ర ఆర్థిక విభాగం దానికి ఆమోదించాల్సి ఉంటుందని ఆ లేఖలో తెలియజేశారు

వేటపాలెం హానిమన్ ఎడ్యుకేషనల్ వార్షికోత్సవం

వేటపాలెం, జులై 11 (నవవార్త) : స్థానిక హానిమన్ ఎడ్యుకేషనల్ సొసైటి 14వ వార్షికోత్సవ సభ సారస్వత నికేతన ప్రాంగణంలో గొల్లపూడి సీతారాం అధ్యక్షతన జరిగింది. సొసైటి అధ్యక్షుడు శ్రీ బి రామారావు పరిచయవాక్యాలు పలికారు.

శ్రీమతి వి విజయలక్ష్మి, శ్రీమతి కె శాంతం ప్రార్థనానంతరం శ్రీ కె సూర్యనారాయణమూర్తి సభను ప్రారంభించారు.

కుమారి పి రాజేశ్వరి, సొసైటి సభ్యులు శ్రీమతి కె శాంతం, శ్రీమతి ఆర్. పద్మావతి ప్రసంగించారు. ముఖ్య అతిథి డా కె. నరసింహారావు పాల్గొన్నారు. సొసైటి కార్యదర్శి శ్రీషేక్ ఖాజా మొహిద్దీన్ వందన సమర్పణ చేశారు

మండలాధ్యక్షుడికి స్టే

ముత్తుకూరు,జులై 11(నవవార్త) : ముత్తుకూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి వెంకటకృష్ణారెడ్డి తిరిగి తన పదవికి వచ్చుటకు హైకోర్టు స్టే మంజూరు చేసినట్లు జిల్లా అభివృద్ధి అధికారి తెలిపారు. ముత్తుకూరు మండలంలోని అయిదూ గ్రామాలనుచిల్లకూరు మండలంలో కలపడంపై హైకోర్టు ఇచ్చినతీర్పు దృష్ట్యా ప్రభుత్వం గతనెల 28న ముత్తుకూరు మండల ప్రజాపరిషత్ మండలాధ్యక్షుడి పదవిని రద్దుచేస్తూ ఉత్తర్వులు పంపింది. కానీ ఈ ఉత్తర్వును సవాలు చేస్తూ శ్రీ వేమారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి హైకోర్టుకు వెళ్లగా తిరిగి ఆయనని మండలాధ్యక్షుడి పదవిలో కొనసాగడానికి హైకోర్టు స్టే మంజూరు చేసింది

ఈ స్టేను అడ్డుకొనుటకు తెలుగుదేశం పార్టీవారు దాఖలు చేసుకొనిన కెవియట్ పిటిషన్‌పై వాదోపవాదాలు జరిగినందు వలన స్టే రావడంలో ఆలస్యమైందని కాంగ్రెస్ పార్టీవారు ఆనుకొంటున్నారు

హర్షం

రాష్ట్రప్రభుత్వం రద్దుచేసిన ముత్తుకూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షుని పదవి తిరిగి కొనసాగాలంటూ హైకోర్టు ఇచ్చిన స్టే దృష్ట్యా ముత్తుకూరు మండల కాంగ్రెస్ నాయకులు సంతోషాన్ని తెలిబుచ్చారు

ఎక్సరే పరికరాల చెక్కుపెట్టెలుతెరుస్తాం

భద్రాచలం,జులై 11 (నవవార్త) : గత అయిదు సంవత్సరాలుగా మూలపడి నిరుపయోగంగా పడిఉన్న ఎక్స్‌రే యంత్రాలు ఉన్నాయని చెప్పబడుతున్న చెక్కుపెట్టెలను అతి త్వరలో తెరవటం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ పి సుబ్బయ్య తెలిపారు

మంత్రి ఇక్కడి వచ్చినప్పుడు ఆర్ అండ్ బి గెస్టుహౌసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పై విధంగా చెప్పారు. ఎక్స్‌రే పరికరాల చెక్కు పెట్టెలను ఒక ఉన్నతాధికారి, వైద్యశాఖ డైరక్టర్ మరియు అధికారుల సమక్షంలో పంచనామా చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు చెక్కు పెట్టెలో ఎక్స్‌రే పరికరాలు ఉన్నాయా, లేదా అనే నిర్ధారించేందుకు 95 శాతం సొమ్ములు చెల్లించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఆ విధంగా జిల్లాలో ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులను, భద్రాచలం హాస్పటల్లో గత 5 సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న లేడీ డాక్టర్ పోస్టును కూడా ఈ నెలాఖరులోగా భర్తీ చేయడం జరుగుతుందని మంత్రి సుబ్బయ్య చెప్పారు స్థానిక హాస్పటల్‌కు ప్రహరీ గోడ నిర్మించమని ఉన్న గత ఉత్తర్వులను మంత్రి ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు తొలుత మంత్రి శ్రీ రామ ఆలయంలో పూజలు జరిపారు

స్పీడ్‌బ్రేకర్లువేయాలి

ముత్తుకూరు, జులై 11(నవవార్త) : ముత్తుకూరు బస్టాండు ప్రక్కప్రక్క గ్రామాలకూడలి అయినందున గ్రామాల ప్రజలు నిత్యావసర వస్తువులు కొని పోతుంటారు. వాళ్లు చిన్న పిల్లలను తీసుకొని వస్తుంటారు బస్టాండు ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. కానీ ఈ మధ్య ఎరువుల లారీలుకానీ, బస్సులు కానీ విపరీతమైన స్పీడులో బస్టాండు మీదగా వెళ్లుచున్నవి. దావివలన ప్రమాదాలు జరుగుచున్నవి. కావున ఆర్.అండ్.బి వారు బస్టాండువద్ద 2 చోట్ల స్పీడు బ్రేకర్లు వేయించాలని ముత్తుకూరు మండలశాఖ భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ డి సదానంద రెడ్డి డివైఎఫ్ఐ ముత్తుకూరు శాఖ అధ్యక్షుడు శ్రీ టి. ఎల్ ప్రసాద్ కోరుచున్నారు.

పాస్‌పుస్తకాలకు రైతులు ఆధారాలు చూపాలి

కందుకూరు, జులై 11 (నవవార్త): పట్టాదారు పాసు పుస్తకముల పంపిణీ కొరకు గ్రామ సభలలో విచారణ నిమిత్తం రైతులు వారి వద్దగల రిజిష్టరు చేసిన దస్తావేజులు, రశీదులు, అగ్రిమెంట్లు, వీలునామాలు మొదలగు ఆధారములతో తప్పక సంబంధిత రెవిన్యూ అధికారుల ఎదుట హాజరై వివరాలను అందజేసి అధికారులకు సహకరించాలని మండల రెవిన్యూ అధికారి శ్రీ సి. రామకృష్ణరావు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

రిజిష్టరు కాని డాక్యుమెంట్లకు రిజిస్ట్రేషన్ ఫీజుతోపాటు స్టాంపు డ్యూటీ పదకొండు శాతం వంతున కట్టవలసియుంటుందని, రక్త సంబంధములో కూడిన ఉమ్మడి కుటుంబాలవారు విభజన దస్తావేజులకు (పార్టిషన్ డీడ్) మూడు శాతం, స్టాంపు డ్యూటీ కట్టవలసియుంటుందని ఎం ఆర్.వో. తెలియజేశారు. ప్రజోపయోగమైన సంస్థలకు దానం చేసిన భూములు 5 1/2 శాతం వంతున స్టాంపు డ్యూటీ చెల్లించవలసియుంటుందని కూడా ఆయన చెప్పి ఉన్నారు.

ఉద్యోగులు నిర్లక్ష్యం పశువులు మృతి

ముత్తుకూరు జులై 11నవవార్త) : ముత్తుకూరు మండల పరిధిలో పల్లూరు పశువైద్యశాలకు గాట్టరుకానీ, పనివారుకానీ విధులకు సక్రమంగా వచ్చుటలేదు పశువులకు రకరకాల జబ్బులు వస్తున్నవి కానీ ఈ మధ్య పశువులకు "గాలికుంటువ్యాధి" ప్రబలంగా సోకినందున ఎన్నో పశువులు మరణించాయి కావున ప్రభుత్వం వారిపై తగిన చర్య గైకొని గాట్టరును, పనివారిని పశువైద్యశాలకుసక్రమంగాహాజరయ్యేట్టు ఏర్పాటు చేయించాలని ముత్తుకూరు మండలశాఖ భారతీయ జనతాపార్టీ కార్యదర్శి శ్రీ ఆకుల మల్లికార్జునరావు కోరుచున్నారు

ముదిగొండకు జనశిక్షణాలయం

నేలకొండపల్లి, జులై 11(నవవార్త) : మండల కేంద్రమైన ముదిగొండకు మరొక జన శిక్షణాలయం వయోజన విద్యాశాఖ మంజూరైనట్లు మండల విద్యాశాఖ సూపర్‌వైజర్ శ్రీ ఎం జయశంకర్ తెలిపారు దీనికి అవసరమైన భవనం గ్రామ పంచాయితీ ఉచితంగా ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు దీనిలో పనిచేసే కార్యకర్తలకు ప్రస్తుతం రెండువందలు గౌరవవేతనం ఇవ్వనున్నట్లు కూడా ఆయన తెలిపారు ఇంతకు ముందే ముదిగొండ మండల పరిధిలోని బాదాపురం గ్రామంలో ఒక జన శిక్షణాలయం ఏర్పాటు చేశారు

తెలుగు గంగ పని 30 శాతం పూర్తి

వెంకటగిరి, జులై 11నవవార్త) : తెలుగుగంగకు రు 274 కోట్లు ఇంతవరకు ఖర్చుచేయడం జరిగింది 30 శాతం పని జరిగింది రాష్ట్రం రు 40 కోట్లు, తమిళనాడు రు 30 కోట్లు ఈ ఏడాది మంజూరు చేశారు

వచ్చే ఏడాదికి ఈ ప్రాంతచేలసారుకు నీటిసౌకర్యం కలుగుతుంది 1993 నాటికి మద్రాసుకు మంచినీరు అందుతుందని అధికారులు చెప్పారు ఈ పథకం మొత్తంఖర్చు రు 870 కోట్లు అని అంచనా

ఉత్తర్వులురానిసిబ్బందికి జీతాలు రాకఇబ్బంది

చీరాల, జులై 11నవవార్త) : రాష్ట్ర ప్రభుత్వ తాత్కాలిక పథకాలలో పనిచేయు కార్యత ఉద్యోగులకు అనుమతి ఉత్తర్వులు రానందున రాష్ట్ర వ్యవహారంగా చేరాలి మందికి జూన్ నెల జీత భత్యాలు పొందలేకపోయారు ప్రభుత్వం లక్షణ వర్యలు తీసుకొని వెంటనే జీత భత్యాలు చెల్లించాలని ఎన్ జి ఓ ల సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీ అల్లా [illegible] విజ్ఞప్తి చేశారు 1986 [illegible] తర్వాత ప్రభుత్వం పంపిన ఉత్తర్వులు [illegible] భత్యాలు [illegible] 310, 311(2) [illegible] రద్దు చేయాలని శ్రీ జగపతిరావు విజ్ఞప్తి చేశారు

విద్యార్థులు తరగతులబహిష్కరణ

ఎట్లూరు జులై 11(నవవార్త) : సహకార కేంద్రాలు కౌంటర్స్ ద్వారా నోటు పుస్తకాలు సరసమైన ధరలకు విక్రయించాలని, ఖాళీ టేబుల్ పోస్టులు భర్తీ చేయాలని విద్యార్థుల డిమాండ్ల సాధనకు స్థానిక డిగ్రీ పాఠశాల విద్యార్థులు మంగళవారంనాడు తరగతులను బహిష్కరించి ఉరేగింపు జరిపారు అయిదున అన్ని విద్యా సంస్థలు బంద్ చేయాలని నిర్ణయించారు

తిరుమల నుండి సోమశిలకు బస్సు సర్వీసు

తిరుపతి, జులై 11 (నవవార్త) . తిరుమల నుండి సోమశిలకు ఒక కొత్త బస్సు సర్వీసును ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. డివిజనల్ మేనేజర్ శ్రీ విజయకుమార్ శనివారం ప్రారంభించారు.

మోగా కాల్పులు పెశాచికం

చండీగఢ్, జులై 11(నవవార్త) : పంజాబ్‌లో 'మోగా' పట్టణంలో ఆర్.యస్.యస్ కార్యకర్తలపై ఖలిస్తాన్ టెర్రరిస్టులు కాల్పులు జరిపి 26 మంది సేవకులను పొట్టన పెట్టుకోవటాన్ని పోలిక చర్యగా పేర్కొంటూ, యిల్లెందు తాయాలా ఆర్.యస్.యస్ కార్యనిర్వాహకుడు శ్రీ కె జానకిరామ శాస్త్రి ఆరోపించారు

మోగా ఆర్.యస్.యస్ శాఖ కార్యక్రమంలో ఈ తీర్మానం ప్రవేశపెట్టారు

మంటల వెనుక మర్మమేమిటో?

కందుకూరు, జులై 11(నవవార్త) : కందుకూరు పట్టణంలోని కనిగిరి రోడ్డులోఅంకమ్మ దేవాలయం వద్ద మేదర కులానికి చెందిన చందా వెంకటేశ్వర్లు అతని సోదరులకు చెందిన మూడు తాటాకుల గృహాలుగత నెల 21, 22 తేదీలలో గంటకోసారి కాలుతూ గందరగోళం సృష్టించాడు. అయితే ఈ మూడు గృహాలు పూర్తిగా దగ్ధమైపోకుండా పాక్షికంగా దెబ్బతిన్నాయి. కాలుతూ ప్రజలకు వింత కలిపాయి.

ఈ గృహాల మీద ఎవరికో పని ఉంది "చిల్లంగి" లాంటి క్షుద్ర విద్యలు ప్రవేశపెట్టినందున ఇలా జరిగి వుండవచ్చునని ఆ శాస్త్రం కొద్దిగా అర్థం చేసిన ఒక వ్యక్తి తెలిపారు. ప్రధాన వ్యాపార కూడలి స్థానిక ఆర్.టి.సి. బస్ కాంప్లెక్స్ సమీపంలో ప్రధాన రహదారి ప్రక్కనగల 40 గదులు విస్తీర్ణంగల ఈ స్థలాన్ని అతి తక్కువ ధరకి కొనుగోలు చేయుటకు ఎవరైనా ప్రయత్నించి ఉంటారని, ఆ స్థలాన్ని చట్టపూర్వకంగా ఖాళీ చేయించలేక ఏదైనా ఒక రసాయనిక పదార్థం ద్వారా ఈ విధంగా మంటలు సృష్టించి ఆ గృహస్థులను భయ భ్రాంతుల్ని చేసి ఖాళీ చేయుతలపెట్టి ఉంటారని ఒక సైన్సు పట్టభద్రుడు, మరి యొక హేతువాది పేర్కొన్నారు

ఆ ముగ్గురన్నదమ్ములు పూరి చివరన వున్న నాంచారమ్మ కాలనీలో వున్న బంధువుల ఇండ్లలోకి చేరారు.

అక్కడా ఆ మూడు గృహాలు చేరిన రోజునే 23న ఒక యింటికి, 24న రెండవ యింటికి నిప్పు అంటుకొంది. 26న మూడవ ఇంటికి నిప్పు అంటుకుంది.

తిరిగి యథాస్థానంలో ముగ్గురు అన్నదమ్ములు క్రొత్తగా పూరిండ్లు నిర్మించుకొనినా ఈనెల ఆదుయం 5, 6 గంటల మధ్య ఒక యింటికి మంటలు రేగి, దట్టమైన పొగతో ఆ చుట్టు ప్రక్కల ప్రాంతమంతా ఆవరించింది. అంతలో "అగ్నిమాపక దళం" వారు వచ్చి మంటలను అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ మంటలలోని మర్మమేమి

న్యాయమూర్తులు నేర స్థలాలు పరిశీలించాలి

గుంటూరు, జులై 11 (నవ వార్త) నేరస్థలాలను, అలాగే ఆస్తి వివాదాలలో ప్రత్యేకించి ఇంజక్షన్ దావాలలో న్యాయమూర్తులు స్థల పరిశీలన గావించటం సముచితంగా ఉంటుందని, అంతేగాక సకాలంలో సరైన తీర్పు ఇచ్చేందుకు అవకాశం కూడా ఉంటుందని అఖిల భారత బార్ కౌన్సిల్ వైర్మన్ శ్రీ ఏ ఆర్ రెడ్డి సూచించారు

గుంటూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "న్యాయ సంస్కరణలు 131వ లా కమిషన్ రిపోర్ట్" అన్న అంశంపై గతరాత్రి జరిగిన సెమినార్‌లో శ్రీ రెడ్డి ప్రసంగించారు

సభకు బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ శ్రీ కృష్ణకిషోర్ అధ్యక్షత వహించారు

శ్రీ రెడ్డి తన ప్రసంగంలో " న్యాయవాదులు వృత్తి విలువలను కాపాడాలని, అధిక మొత్తంలో ఫీజు వసూలు చేయరాదని అంటూ న్యాయవాదుల ఫీజులపై పరిమితులను విధించడం సమంజంకాదని, అలాగే అది ఆచరణ సాధ్యంకాదని కూడా అన్నారు"

యువ న్యాయవాదులు సీనియర్ లాయర్‌ల సహాయ సహకారాలతో న్యాయ సహాయ కేంద్రాలను ప్రారంభించటం మంచిదని అలాగే విభిన్న న్యాయశాస్త్ర అంశాలలో ప్రత్యేకతను సాధించటం అవసరమన్నారు

దేశంలో నూతనంగా ప్రారంభించనున్న న్యాయ కళాశాలలకు అనుమతివ్వటానికి పర్యవేక్షించటానికి అఖిల భారత బార్ కౌన్సిల్ రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు అధికారమిచ్చే ప్రతిపాదన ఉందన్నారు.

సెమినార్‌లో న్యాయవాదులు శ్రీ భీమిరెడ్డి సుబ్బారెడ్డి శ్రీ చంద్రమౌళీశ్వరరావు, శ్రీ పి హనుమత్ ప్రసాద్, కుమారి లలావతి, యు జి కె. శర్మ ప్రసంగించారు కార్యదర్శి పి లక్ష్మీనారాయణ వందన సమర్పణ చేశారు

ప్రవాస భారతీయులకు ఎన్టీఆర్ ఆహ్వానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 గోదావరి బేసిన్‌లో వెలువరుతున్న సహజవాయువును ఉపయోగించి పెట్రో కెమికల్ పరిశ్రమలని అభివృద్ధి చేయమని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రవాస భారతీయులని కోరారు.

సోమవారం ఆయన నగరంలో ఏర్పాటు చేసిన "ఇండో-గల్ఫ్ సెమినార్" ప్రారంభోత్సవ సమావేశంలో పైవిధంగా కోరారు.

రాష్ట్రంలో ఖనిజ నిక్షేపాలు విరివిగా ఉన్నందున వాటికి సంబంధించిన పరిశ్రమలు కూడా స్థాపించాలని, మండుల ఎగుమతిలో రాష్ట్రం ఇప్పటికే ముందంజ వేసిందని ఆయన అన్నారు

నైపుణ్యంగల మానవశక్తి, నదులు, అడవులు, వ్యవసాయం విరివిగా రాష్ట్రంలో ఉన్నందున ప్రవాస భారతీయులు వాటిని ఉపయోగించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు

ప్రవాస భారతీయులు కోసం రాయితీలు కూడా ఉన్నాయని, సాంప్రదాయ రీత్యా వచ్చిన నైపుణ్యంలో కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెందాయని, వాటిని నవీన సాంకేతిక పరిజ్ఞానంతో ఇంకా అభివృద్ధి చేయాలని ఆయన కోరారు

ఈ సెమినార్ దేశంలో లభిస్తున్న వనరులు ఏ రకంగా ఎగుమతికి ఉపయోగపడతయో గుర్తించాలని, వాటికి సంబంధించిన వ్యాపారాన్ని ఎలా అభివృద్ధి చేయాలో కూడా సూచించాలని ఆయన తెలిపారు

విజ్ఞానవేత్తలు, విదేశాలకి వెళ్లిన వారు, సాంస్కృతిక రాయబారులని అక్కడున్న వారిని ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు.

హైదరాబాద్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్మించాలని తలపెట్టింది కూడా విదేశీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికేనని ఆయన అన్నారు.

ప్రభుత్వానికి, ప్రజలకు ఈ సెమినార్ ఉపయోగపడాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి.ఎన్. రామన్, ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఆబిద్స్ హుసైన్, ఐ.ఎ.సి. కార్యదర్శి శ్రీ పి. ఎస్. భట్నాగర్, ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ పి.ఎల్. సంజీవరెడ్డి తదితరులు మాట్లాడారు.

అనివార్యకారణాలవల్ల కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు హాజరు కాలేదు

దగ్గరకొచ్చారంటే, దూకిచస్తా!

విజయవాడ, జులై 11 (నవవార్త) ఇదివరకు పేరుమోసిన దొంగలపైన పోలీసులు తప్పకుండా కేసులు పెడతారని ఒక వదంతి ఉండేది

అయితే ఇప్పుడు దిక్కుమొక్కులేని కుర్రాళ్ళపైగూడా పెడతారని ఇక్కడ జరిగిన ఒక సంఘటన తెలియజేస్తోంది

మాచవరం ప్రాంతానికి చెందిన ఏలేశు (16) అనే బాలుడు సోమవారం సాయంత్రం రైవిన్ కాలవ వంతెన క్రింద చేరి "దగ్గిరకొస్తే దూకి చస్తా!" నంటున్నాడు

అక్కడ జేరిన జనం చెప్పుకొంటున్నదాన్నిబట్టి ఏలేశు ఇంతకుముందు బ్లాక్ టిక్కెట్లు అమ్మిన కేసులో 3వ టౌన్ పోలీసులు పట్టుకొన్నారు అయితే పోలీసులు అతనిపై వేరే కేసులు పెట్టడానికి ప్రయత్నించి కాగితంపై సంతకం పెట్టమనగా, అతడు అటూ ఇటూ చూసి ఒక్క అంగలో కాలవలో దూకాడు

అక్కడ మునిగి ఇక్కడ వంతెన క్రింద చేరాడు. ఇంతవరకు బాగానే ఉంది.

అయితే ఆశ్చర్యం ఏమంటే "అసలా కుర్రాడెవడో మీకు తెలియదు పొమ్మంటు"న్నారు పోలీసులు!

పైగా పోలీసులు కుర్రాడి పొంటు కూడా విప్పేసినట్లు చెబుతున్నాడు ప్రస్తుతం అతడు వంటిపై ఉన్న బనీయన్ విప్పి గోచిగా పెట్టుకొని జనానికి దర్శనమిస్తున్నాడు అది చూసి ఎవరో ఒక టవలు విసిరారు

ఏమైతేనేం, ఓ చిన్నపాటి సంచలనం సృష్టించిన 'ఏలేశు'ని జనం విడ్డూరంగా చూసి ముసిముసి నవ్వులు నవ్వుకొంటున్నారు

సియాచిన్‌పై చర్చలు

న్యూఢిల్లీ, జులై 11 సియాచిన్ హిమపర్వత ప్రాంతంలో సైనిక దళాల ఉపసంహరణపై భారత్-పాకిస్తాన్ ఉన్నతసైనికాధికారుల రెండు రోజుల సమావేశం సోమవారం నాడిక్కడ ప్రారంభమైంది

ప్రపంచంలో అత్యున్నతమైన ఈ హిమ ప్రాంతాన్ని నిస్సైనిక మండలంగా చేయడానికి అవకాశాలను వీరు అన్వేషిస్తున్నారు

ఉభయదేశాల దళాలను ఎంత వరకు ఉపసంహరించాలనే అంశాన్ని ఉభయవర్గాలు చర్చించినట్లు తెలిసింది

భారత-పాకిస్తాన్ దళాలు ఆక్రమించుకొని వున్న స్థావాలను సూచించే మ్యాపులను వివరంగా ఉభయులూ క్షుణ్ణంగా పరిశీలించారు

భారత ప్రతినిధి బృందానికి మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ వి కె సింగ్, పాకిస్తాన్ బృందానికి జాయింట్ స్టాఫ్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ ఇంతియాజ్ వారిచే నాయకత్వం వహించారు

సేవల ఉపసంహరణ విషయాన్ని ప్రతినిధి బృందాలు ఖరారు చేయగలుగుతాయా అన్నది ఇంతవరకు తెలియలేదు. ఉభయ దేశాల ప్రతినిధులు ఈ విషయంలో పురోగతి సాధిస్తే రాజకీయ స్థాయిలో ఏదో ఒక విరమైన ఒప్పందం కుదరడానికి అవకాశం వుంది

సియాచిన్ సమస్యపై రక్షణ శాఖ కార్యదర్శుల స్థాయిలో ఇదివరకు ఐదుసార్లు చర్చలు జరిగాయి ఆ చర్చలకు కొనసాగింపుగా సైనికాధికారుల చర్చలు ప్రారంభమయ్యాయి

పాకిస్తాన్ ప్రతినిధి బృందం ఆదివారం నాడిక్కడికి వచ్చింది సోమవారం నాడు సైనిక దళాల ప్రధానాధికారి జనరల్ వి ఎన్ శర్మను కలుసుకొని సియాచిన్ సమస్యపై పాకిస్తాన్ సైన్యం వైఖరిని ఆయనకు వివరించారు

పాకిస్తాన్ బృందంతో జరిపిన చర్చలలో లెఫ్టినెంట్ జనరల్ సింగ్‌కు మేజర్ జనరల్ ఆర్ కె గులాటి, ఉత్తర కమాండ్ బ్రిగేడియర్ ఎం ఆర్ శర్మ, ఇస్లామాబాద్‌లో భారత రాయబారి కార్యాలయంలోని రక్షణ వ్యవహారాల దౌత్యాధికారి బ్రిగేడియర్ బి ఎన్ రైజాదా సహాయపడ్డారు.

జనరల్ ఇంతియాజ్‌కు మేజర్ జనరల్ జహంగీర్ కరమత్, బ్రిగేడియర్ ఇక్రమ్-ఉల్- హసన్, న్యూఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయంలోని రక్షణ వ్యవహారాల దౌత్యాధికారి కెప్టెన్ తోజిక్‌వేద్ అహ్మద్ సహాయపడ్డారు

రాజీవ్ రాజీనామాకై 'దళ్' ఆందోళన

న్యూఢిల్లీ, జులై 11 బోఫోర్స్, తదితర రక్షణ సంబంధమైన బేరసారాలలో ముడుపుల సమస్యపై ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి రాజీనామాచేయాలని కోరడానికి జులై 17న ఒక జాతీయ సదస్సును జనతాదళ్ ఏర్పాటుచేస్తున్నది

మెరుగైన భారత్, భూటాన్ సంబంధాలు

న్యూఢిల్లీ, జులై 11 భూటాన్‌రాజు శ్రీ జిగ్మేసింగ్యే వాంఘ్‌చుక్, ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ సోమవారంనాడు జరిపిన సంభాషణల్లో రెండుదేశాలు ద్వైపాక్షిక సంబంధాలు మరింతగా పెంచుకోవాలని అంగీకరించాయి

ప్రస్తుతమున్న ద్వైపాక్షిక సంబంధాలు మెరుగైనాయేని ఇరువురు నాయకులు సంతృప్తి వ్యక్తంచేసినట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి

సుమారు గంటకుపైగా సాగిన వీరి సంభాషణల్లో వారు అంతర్జాతీయ సంబంధాలు ముఖ్యంగా పొరుగున వున్న దేశాల్లో జరుగుచున్న మార్పులు, ప్రధాని చైనా యాత్రపై వారు చర్చించారు

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సంభాషణల్లో ' సార్క్' వివాదం కూడా చర్చకు వచ్చింది ఈ సంభాషణలు ఎంతో సుహృద్భావ వాతావరణంలో జరిగాయని శ్రీ గాంధీ తెలియజేసారు

ప్రాధాన్య రంగంపై తె.దే. చిన్నచూపు

విశాఖపట్నం, జులై 11 కేంద్రం కేటాయించిన నిధులను తెలుగుదేశం ప్రభుత్వం ఇతర కార్యక్రమాలకై మళ్ళిస్తుందని పి సి సి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డి విమర్శించారు ఈ విషయం కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ తన నివేదికలో పేర్కొన్నారని ఆయన చెప్పారు రాష్ట్రంలో ప్రాధాన్యరంగాన్ని విస్మరిస్తుందని తెలుగుదేశం ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన చెప్పారు

అంతకు ముందు శ్రీ ఎన్ ఎస్ ఎస్ రెడ్డి స్థాపించిన జైవిశాఖ పార్టీకి చెందిన 50 మంది వార్డు కన్వీనర్లు, 50 మంది వాలంటీర్లు ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరిన మయ్యారని ఆయన తెలియజేశారు

సేన, బి.జె.పి. ప్రచారం

పూనా, జులై 11 రానున్న లోక్‌సభ ఎన్నికలకుగాను ఆగస్టు రెండవ వారంలో భారతీయ జనతా పార్టీ, శివసేన మహారాష్ట్రలో సంయుక్తంగా ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నాయి

ఈ సంయుక్త ప్రచారోద్యమం నాగ్‌పూర్ నుంచి సమావేశాలతో ప్రారంభమౌతుంది శివసేన అధినేత బాల్‌ఠాకరే, బిజెపి రాష్ట్ర యూనిట్ అధ్యక్షుడు శ్రీ గోపీనాథ్ ముండే ఆ సమావేశాలలో ప్రసంగిస్తారని బిజెపి ఎంపి శ్రీ ప్రమోద్ మహాజన్ సోమవారం ఇక్కడ విలేఖరులకు చెప్పారు

ఆగస్టు 5న బిజెపి ప్రదేశ్ ఎన్నికల కమిటీ బొంబాయిలో సమావేశమవుతోందని, ఆగస్టు 15 నాటికి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల జాబితాకు తుది రూపమిస్తుందని, అవకాశముంటే పేర్లు కూడా ప్రకటించబడతాయని శ్రీ మహాజన్ చెప్పారు

శ్రీ బాల్‌ఠాకరే లోక్‌సభకుగానీ, అసెంబ్లీకిగానీ, పోటీ చేయరని శ్రీ మహాజన్ చెప్పారు

రామరాజుపై దాడి : మూర్తిరాజు విమర్శ

కైకలూరు జులై 11 (నవవార్త) : ఉన్నతమైన పదవులు అలంకరించిన తరువాత కూడా సంత గ్రామ రాజకీయాల్లో నెగ్గుకురాలేక హింసాయుతమైన పద్ధతులు తెలుగుదేశం నాయకులు ఉపయోగిస్తున్నారనీ దానికి కొండూరు గ్రామంలో కాంగ్రెసు కార్యకర్త శ్రీ వేగేశ్న రామరాజుపై జరిగిన దాడి ప్రత్యక్ష నిదర్శనమనీ కలిదిండి మండల యువజన కాంగ్రెసు అధ్యక్షులు కొండూరు గ్రామసర్పంచ్ శ్రీ జి డి పి మూర్తి రాజు విమర్శించారు

పిప్పర సంఘటన: మరో 28 మంది అరెస్టు

తాడేపల్లిగూడెం, జులై 11 (నవవార్త) పిప్పర సంఘటనతో ప్రమేయమున్న మరో 28 మంది నిందితులను సోమవారం నాడు ఇన్‌స్పెక్టర్ శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ అరెస్టు చేశారు

అరెస్టు చేసిన వారిని ఏలూరు సంచార న్యాయస్థానం ముందు ఉంచగా వారిని 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పంపారు దీనితో ఈ కేసుకు సంబంధించి ఇంతవరకు 85 మందిని అరెస్టు చేశారు

భారత్‌పై ఖరికి సమర్థన

న్యూఢిల్లీ, జులై 11 శ్రీలంక నుండి భారత శాంతి సేనను ఉపసంహరించాలన్న శ్రీలంక ప్రభుత్వం డిమాండ్‌పై భారత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విదేశాంగ మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సలహా సంఘం బలపరిచింది

భారత-శ్రీలంక ఒప్పందం కుదుర్చుకున్న ఉభయ పక్షాలలో ఒకరు ఏకపక్షంగా కోరినంత మాత్రాన శాంతిసేనను ఉపసంహరించుకోవక్కరలేదని సభ్యులందరూ అంగీకరించారు ఒప్పందంలోని ముఖ్యాంశాలన్నీ అమలుజరగకుండా శాంతిసేన ఉపసంహరణ జరగకూడదని సభ్యులు అన్నారు

భారతదేశ భద్రతకు సంబంధించిన అంశాల పట్ల తగు జాగురూకత వహించవలసిన అవసరం ఉంది అని పలువురు సభ్యులు అన్నారు

ద్వైపాక్షిక సమస్యను అంతర్జాతీయ వేదికల మీదకు శ్రీలంక తీసుకువెళ్లడాన్ని ఈ సంఘం విమర్శించింది ఇటీవల షార్క్ విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా 'శాంతిసేన' వ్యవహారం చర్చకు వచ్చింది

శాంతిసేన పాత్రను ప్రశంసిస్తూ పార్లమెంటరీ కమిటీ ఒక తీర్మానం ఆమోదించింది అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ కూడా శాంతిసేన శ్రీలంకలో నిస్వార్థంగా, అకుంఠిత సేవ చేస్తోందని ఆ తీర్మానంలో పేర్కొన్నారు

పురపాలక సంఘాల ముసాయిదా బిల్లుకు 16న సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 11 కేంద్ర ప్రభుత్వం సవరించదలచిన పురపాలకసంఘాల ముసాయిదా బిల్లు గూర్చి చర్చించడానికి పి సి సి ఈ నెల 16న వరంగల్‌లో రాష్ట్ర స్థాయి సదస్సును ఏర్పాటుచేసింది

పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ మదన్ మోహన్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పై విషయాన్ని తెలిపారు సమాచార, ప్రసారశాఖమంత్రి శ్రీ హరి కిషన్‌లాల్ ప్రారంభించే ఈ సదస్సులో రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ ఆధిపత్యంలోవున్న మున్సిపాల్టీల చైర్మన్‌లు, కౌన్సిలర్లు, విజయవాడ నగర పాలక సంస్థ మేయరు , కార్పొరేటర్లు పాల్గొంటారని శ్రీ మదన్ మోహన్ పేర్కొన్నారు

ఈ సదస్సులో కాంగ్రెసు శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, డి సి సి అధ్యక్షులు, పి సి సి కార్యవర్గ సభ్యులుకూడా పాల్గొని అవసరమైన సవరణలు సూచిస్తారని, యిదే సమయంలో కాంగ్రెసు ఆధిపత్యంలోని మున్సిపాల్టీలు రాష్ట్ర ప్రభుత్వ వేధింపునకు ఎలా గురవుతున్నాయో చర్చిస్తారని ఆయన తెలిపారు

అదేరోజు సాయంకాలం బహిరంగసభ, పి సి సి కార్యవర్గ సమావేశం జరుగుతాయనికూడా ఆయన తెలిపారు

ఇది యిలా వుండగా, పి సి సి తెలంగాణా ప్రాంతం ఇన్‌ఛార్జి శ్రీ పురుషోత్తమరెడ్డి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలోని మూడు రెవిన్యూ డివిజన్ కమిటీలకు, మూడు పట్టణ కమిటీలకు మాతనా అధ్యక్షుల పేర్లను ప్రకటించారు. నల్గొండజిల్లా కమిటి పునర్‌వ్యవస్థీకరణ ఈనెల 13న జరుగుతుందని ఆయన చెప్పారు

భువనగిరి రెవెన్యూ డివిజన్‌కు శ్రీ చక్రపాణిని, నల్గొండ డివిజన్‌కు శ్రీ నేతి విద్యాసాగర్‌ను, మిర్యాలగూడా డివిజన్‌కు శ్రీ తిప్పన విజయసింహారెడ్డినీ, భువనగిరి పట్టణ కమిటీకి శ్రీ డి. సత్యనారాయణను నల్గొండ పట్టణ కమిటీకి శ్రీ కె ప్రభాకరరెడ్డినీ, సూర్యాపేట కమిటీకి డా నిరంజన్‌ను అధ్యక్షులుగా నియమించామని శ్రీ రెడ్డి పేర్కొన్నారు

వరంగల్ జిల్లానేత అయ్యవారా? జగన్నాథమా?

ఇది యిలావుండగా రెండు మూడు రోజులలో మరో మూడు జిల్లా కమిటీల పునర్‌వ్యవస్థీకరణ జరిగే సూచనలు వున్నాయి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా శ్రీ మాచర్ల జగన్నాథంను నియమించాలా లేక శ్రీ టి హయగ్రీవాచారిని నియమించాలా అని పి సి సి యోచిస్తోంది

కాంగ్రెస్ ఎన్నికల వ్యూహం

న్యూఢిల్లీ, జులై 11 జాతీయ రాజకీయ పరిస్థితిని విశ్లేషించేందుకు, రామన్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టికి తగిన ఒక వ్యూహాన్ని సూచించేందుకు ఆ పార్టీ అధిష్ఠాన వర్గం ఐదుగురు సభ్యులతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేసింది

మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి శ్రీ పి శివశంకర్, విదేశాంగ మంత్రి శ్రీ బూటాసింగ్, శ్రీ అర్జున్‌సింగ్, శ్రీ దర్బారా సింగ్, శ్రీమతి మరకతంచంద్రశేఖర్ ఆ బృందంలో సభ్యులుగా ఉన్నారని పార్టీ వర్గాలు తెలిపాయి

ఆ అంశంపై శ్రీ అర్జున్ సింగ్, శ్రీ దర్బారాసింగ్, విదేశాంగమంత్రి శ్రీ పి వి నరసింహారావులతో కూడిన ముగ్గురు సభ్యులకల చిన్న బృందం చేసిన సూచనపై తదనంతర చర్యగా ఈ బృందాన్ని నియమించినట్లు తెలుస్తున్నది

ముగ్గురు సభ్యులతో కూడిన బృందం జాతీయ రాజకీయ రంగం, దానిపై పార్టీ దృక్పథం గురించి ఒక నివేదిక తయారు చేసింది కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ బోర్డు శనివారంనాడు లాంఛనప్రాయంగా సమావేశమై ఆ పత్రాన్ని చర్చించింది ప్రధానమంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ అధ్యక్షత వహించిన ఆ సమావేశానికి కొందరు కేంద్రమంత్రులు కూడా హాజరయ్యారు

ముగ్గురు సభ్యుల బృందం సమర్పించిన విస్తృత అభిప్రాయాలను చర్చించిన అనంతరం పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఐదుగురు సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేసి గత బృందం చేసిన కృషిని విస్తృత పర్చే పనిని అప్పగించారు

దక్షిణాదిన కాంగ్రెస్ (ఐ) ప్రజాకర్షణలో పేర్కొనదగిన మెరుగుదల వచ్చినట్లు గత బృందం ప్రాథమికనివేదికలో అభిప్రాయపడినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి వివిధ ప్రాంతాలను ఆ నివేదికలో ప్రత్యేకించి పేర్కొనలేదు ఉత్తరాదిన హిందీ మాట్లాడే ప్రాంతంలో పార్టీ ప్రచారం సమర్థవంతంగా చేయడానికి గట్టి కృషి చేయాల్సి ఉన్నదని సమావేశంలో నాయకులు అభిప్రాయపడ్డారు

సోమవారంనాడు తొలిసారిగా సమావేశమైన ఐదుగురు సభ్యులుగల బృందం ఏర్పాటు ఈ సంవత్సరాంతంలో జరగగలవని భావిస్తున్న పార్లమెంటు ఎన్నికలకు పార్టీ సంస్థాగత విభాగం తీసుకున్న మొట్టమొదటి ప్రధాన చర్యగా పేర్కొన వచ్చును

ఫ్రంటుతో ఫార్వర్డు బ్లాక్

న్యూఢిల్లీ, జులై 11 పశ్చిమ బెంగాల్‌లోని వామపక్ష ఫ్రంట్‌లో భాగస్వామ్య పక్షమైన ఫార్వర్డ్ బ్లాక్, నేషనల్ ఫ్రంటు, జనతాదల్‌తో ఎన్నికల పొత్తు కుదుర్చుకుంటుంది రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి, ప్రజలకు ప్రత్యామ్నాయం చూపేందుకే ఈ పొత్తు అని వారు తెలియజేశారు

ఈ నెల ఏడునుండి 10వ తేదీవరకు జరిగిన పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో ఈమేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించారు

పార్టీ ఎన్నికల విధానాన్ని ప్రధాన కార్యదర్శి శ్రీ చిత్త బాసు ఎం-పి పాత్రికేయులకు వివరించారు కాంగ్రెస్ (ఐ)కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్‌ను ఫార్వర్డ్ బ్లాక్ గుర్తించిందని ఆయన చెప్పారు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో వామపక్షాల సహకారంతో కాంగ్రెస్‌ను ఓడించవచ్చునని ఆయన తెలియజేశారు

పావుకోళ్ళు కరిచి కుంటుతున్న 'విశ్వామిత్ర'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జులై 11 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' కాళ్ళని వెండి పావుకోళ్ళు కరవడంతో, ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు కుంటుకుంటూ నలుగురి సహాయంతో సమావేశానికి వచ్చారు సోమవారం నగరంలోని ఒక అధునాతనమైన హోటల్‌లో ప్రారంభమైన 'ఇండో-గల్ఫ్ సెమినార్'లో ఆయన పాల్గొన్నారు శ్రీ రామారావుకు కుడికాలి మోకాలి వరకు బాండేజి కట్టి ఉంది కొందరి సాయంతో నడుస్తూ స్టేజి మధ్యకు వచ్చారు ప్రసంగం మధ్యలో దగ్గుతూ, ఆయాస పడుతున్నట్లు కనిపించారు

వివాహిత ఆత్మహత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జులై 11 ఇక్కడకు సమీపంలోని సీతానగరం వద్ద బి రజని (16) అనే వివాహిత రైలుక్రింద పడి ఆత్మహత్య చేసుకొన్నది

ఆదివారం సాయంత్రం తిరుపతి - హౌరా ఎక్స్‌ప్రెస్ క్రిందపడిందని చెబుతున్నారు

ఈమె 5 మాసాల గర్భిణీతో వుంది

భర్త గోవిందరాజుకు ఆమెకు పడటంలేదని తగాదాలు పడుతున్నారని చెబుతున్నారు ఆమె శీలాన్ని కూడా భర్త శంకించేవాడట

అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసుగా భావిస్తున్నారు

శవాన్ని పంచనామాచేసి, పరీక్షార్థం పంపించారు.

తాడేపల్లి రైల్వే ఎస్ ఐ శ్రీ ఎ సూర్యనారాయణ దర్యాప్తు చేస్తున్నారు

సమరయోధురాలు నారాయణమ్మ మృతి

విజయవాడ, జులై 11 (నవవార్త) ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి కేసారపు నారాయణమ్మ (75) శనివారంనాడు మృతి చెందారు

ఆమె మృతదేహానికి ఆదివారం నాడు సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి

1989 PATRIKA YEAR BOOK!

* It is of course entirely different with full of facts & figures!
* It is a useful handy encyclopaedia with important and up-to-date information!
* It is also a "Student's Guide" which gives much more information in the form of concised essays!

- Nations of the World
- India- General
- Economics
- History
- Geography
- Political Science
- Chemistry
- Physics
- Botany
- Forestry
- Zoology
- Computers
- Wild Life
- Pollution
- Sports & Games
- General Knowledge!

* A large Question Bank provided in the book is highly useful for the candidates preparing for various Competitive Examinations

This Year Book is Moderately priced at Rs 25/-

All you have to do is to fill up the coupon given below and send it with your remittance

RUSH YOUR ORDER NOW!

I Want the 1989 Patrika Year Book
Send me _____ Copies @ Rs _____ each
I enclose DD/IPO/M O receipt for Rs _____
Name _____
Adress _____

Send this Coupon to The Andhra Patrika, Gandhinagar, VIJAYAWADA - 520 003

By Regd. Book Post Rs. 35/-

బెబిలుపై టి. వి. కార్యక్రమాలు

న్యూఢిల్లీ, జులై 11 బైబిలు ఆధారంగా దూరదర్శన్ కొన్ని కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది ప్రపంచానికీ, భారతీయ నాగరికతకు ఇస్లాం చేసిన సేవలపై కూడా ఒక చిత్రాన్ని దూరదర్శన్ ప్రసారం చేస్తుంది

సమాచార, ప్రసార శాఖల సహాయ మంత్రి శ్రీ కె కె తివారీ ఈ విషయం వెల్లడించారు

ఆకాశవాణి త్వరలో రోజంతా కార్యక్రమాలను ప్రసారం చేస్తుందనీ, దూరదర్శన్ కూడా కొన్ని రోజులలో రోజంతా కార్యక్రమాలను ప్రసారం చేస్తుందని శ్రీ తివారీ చెప్పారు

ఎన్టీఆర్ సంతాపం

హైదరాబాద్, జులై 11 దక్కవల్లపల్లి గ్రామం వద్ద సంభవించిన ఆకస్మిక వరదల్లో మృతి చెందినవారికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు

జిల్లా అధికారులుఘ బాధితులకు తక్షణమే సహాయ చర్యలు చేపట్టవలసిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసారు చనిపోయినవారి సమీప బంధువులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిందిగా ఆదేశించారు.

ఫాలో ఆన్ ప్రమాదంలో ఇంగ్లండ్

ఎడ్జ్‌బాస్టన్, జులై 11 · ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ జట్ల మధ్య ఇక్కడ జరుగుతున్న మూడవ క్రికెట్ టెస్ట్‌లో ఇంగ్లండ్ నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి తమ మొదటి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసి 'ఫాలో ఆన్' ప్రమాదానికి సమీపంలో ఉంది

అంతకు ముందు ఆస్ట్రేలియా తమ మొదటి ఇన్నింగ్స్‌లో 424 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే 225 పరుగులు చేయవలసి ఉన్న ఇంగ్లండ్ కేవలం 185 పరుగులకు 7 వికెట్లు కోల్పోయి కష్టాలలో పడింది. ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ అతి వేలవంగా ప్రారంభమైంది. ఇటీవలికాలంలో ఇంగ్లండ్ బ్యాటింగ్‌కు వెన్నెముకగా ఉంటున్న గ్రాహంగూచ్ 8 పరుగులు చేసిన తరువాత లాసన్ బౌలింగ్‌లో ఎల్.-బి డబ్ల్యు అయ్యాడు. అప్పుడు జట్టు స్కోరు 17 మాత్రమే ఇంగ్లండ్ ఆపద్బాంధవుడుగా పేరు పొందిన ఆ జట్టు క్యాప్టెన్ డేవిడ్ గోవర్ కూడా ఎక్కువ సేపు నిలవకుండా అవుట్‌కావడంతో ఇంగ్లండ్ కష్టాలలో పడింది. ఈ ప్రైజ్ వికెట్‌కు మెర్రీ ఆర్థర్‌మన్ పతనం చేసాడు అప్పుడు జట్టుస్కోరు 42 మాత్రమే.

5 పరుగుల తరువాత క్రిస్ తావ్‌రే ఆర్థర్ మన్ బౌలింగ్‌లో మార్క్ టేలర్ క్యాచ్ పట్టగా అవుట్ అయ్యాడు. 75 పరుగుల స్కోరువద్ద ఇంగ్లండ్ రెండు వికెట్లు కోల్పోయింది. ఆ తరువాత చాలా కాలం తరువాత టెస్ట్ క్రికెట్‌లో రంగప్రవేశం చేసిన ఆల్‌రౌండర్ ఇయాన్ బోథమ్, జాక్‌రస్సెల్‌లు కలిసి 6వ వికెట్ భాగస్వామ్యానికి 96 పరుగులు చేసి కొంత వరకు ఆదుకున్నారు అయితే 171 పరుగుల స్కోరు వద్ద ఈ ఇద్దరు వరుసగా అవుట్ అయ్యారు. బోథమ్ 46 పరుగులు చేసాడు.

ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లో డీన్ జోన్స్ 157 పరుగులు చేసాడు. క్రెవర్ హోల్స్ 40 పరుగులు చేయడం విశేషం

నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి ఆంగస్ ఫ్రేజర్ 12 పరుగులతోనూ జాన్ ఎంబ్యుర్ 2 పరుగులతో ఆడుతున్నారు ఇంగ్లండ్ ఫాలో ఆన్ ప్రమాదాన్ని తప్పుకోవాలంటే ఇంకా కేవలం రెండు వికెట్లు మాత్రమే చేతిలో ఉండగా 40 పరుగులు చేయాల్సి ఉంది.

19 నుండి కరాటే పోటీలు ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 11 · ద్వితీయ అంతర్జాతీయ కరాటే పోటీలు ఇక్కడ ఈనెల 19వ తేదీ నుండి ప్రారంభం అవుతాయి. ఈ పోటీలలో మన దేశంతోపాటు నేపాల్, భూటాన్ బంగ్లాదేశ్ జట్లు కూడా పాల్గొంటాయి ఈ పోటీలలో గెలిచేదేశం ఈ ఏడాది నవంబర్ మాసంలో టోక్యోలో జరిగే ఆసియా గ్రాండ్ ప్రిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనే అర్హత సంపాదించుకుంటుంది

16 ఈవెంట్లలో పోటీలు జరుగుతాయి. ఈ పోటీలు భారత కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సత్యవతి కళాశాలలో జరుగుతాయి

తమిళనాడుకు కబాడీ టైటిల్స్

మదురై జులై 11 : ఇక్కడ ముగిసిన దక్షిణ మండలం కబాడీ పోటీలలో తమిళనాడు జట్టు పురుషుల, మహిళల విభాగంలో టైటిల్స్ సాధించింది

తమిళనాడు జట్టు 61-23 తేడాతో హైదరాబాద్ జట్టుపై అవలీలగా విజయం సాధించగా ఆ రాష్ట్ర మహిళల జట్టు మాత్రం అతి కష్టం మీద హైదరాబాద్ మహిళల జట్టుపై 20-19 స్కోరుతో గెలుపొందింది.

పురుషుల విభాగంలో కేరళ ద్వితీయ స్థానంలో వచ్చింది. కేరళ జట్టుకు ఈ పోటీలలో మొత్తం 8 పాయింట్లు లభించాయి. కర్నాటక తృతీయ స్థానం పొందింది.

మహిళల విభాగంలో హైదరాబాద్ జట్టు ద్వితీయ స్థానంలోనూ కర్నాటక జట్టు తృతీయ స్థానంలోనూ వచ్చాయి.

క్వార్టర్ ఫైనల్‌లో జగత్యాని

న్యూఢిల్లీ, జులై 11 : ఇక్కడ జరుగుతున్న చెస్టర్ ఫీల్డ్ యువజ 6వ ఆసియా స్నూకర్ ఛాంపియన్‌షిప్ పోటీలలో జాతీయ ఛాంపియన్ జగత్యాని 4-3 తేడాతో మలేషియాకు చెందిన సామ్ ఛాంగ్ టిన్‌సామ్ పై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు.

పూల్ 'బి'విభాగంలో టి. చూడ 4-1 తేడాతో హాంకాంగ్‌కు చెందిన రెండవ సీడెడ్ ఫ్రాంకీభ్యావైమింగ్‌ను ఓడించి సంచలనం సృష్టించాడు

ఇక మనదేశానికి చెందిన మూడవ, సీడెడ్‌గిత్‌సేథీ 4-0 తేడాతో శ్రీలంకకు చెందిన హెన్రీహాలెజను సునాయాసంగా ఓడించి ఈ పోటీలలో వరుసగా మూడవ విజయం సాధించాడు. దీనితో గీత్‌సేథీ ఈ పోటీలలో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవడం దాదాపు ఖాయమైనట్లే.

వింబుల్డన్, జులై 11: ఇక్కడ ముగిసిన వింబుల్డన్ మహిళల డబుల్స్ టెన్నిస్ పోటీలలో జానా నొవోట్నా, చెకోస్లవేకియాకు చెందిన హెలీనాసుకోవా జంట రష్యాకు చెందిన నటాలియా జ్వెరేవా వారిసావ్ ఛెంకోలను ఓడించి టైటిల్ కైవసంచేసుకొంది.

నొవోట్నా, జిమ్‌పఫు ల జంట 6-4, 5-7, 6-4 తేడాతో జెన్నీఫైర్స్, మార్క్ క్రాట్‌మన్‌ల జంటను ఓడించి మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను గెలుచుకొంది.

అయితే పఫు, రిక్‌లూచ్ జంటకు మాత్రం ఆస్ట్రేలియాకు చెందిన జాన్ ఫిట్జెరాల్డ్, స్వీడన్‌కు చెందిన ఆండర్స్ జారీడ్‌ల చేతిలో ఓటమి చవిచూచింది.

జూనియర్ బాలుర డబుల్స్ విభాగంలో పామర్, స్టార్క్‌జంట 7-6, 7-6 తేడాతో డేజాగర్, ఫెరీరాలను ఓడించి టైటిల్ కైవసం చేసుకొంది.

ఫ్రాన్స్ విజయం

మాడిసన్, జులై 11: ఇక్కడ జరుగుతున్న నాల్గవ అంతర్జాతీయ హాకీ పోటీలలో పూల్ 'బి' విభాగంలో ఫ్రాన్స్ 1-0 తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. కాగా పూల్ 'ఎ' లో కెనడా, నెదర్లాండ్సుల మధ్య జరిగిన మ్యాచ్ 1-1 స్కోరుతో డ్రాగా ముగిసింది ఈ డ్రా కారణంగా పూల్ 'ఎ'లో కెనడా ద్వితీయ స్థానంలోకి వచ్చింది. మరో మ్యాచ్‌లో మలేషియా 4-3 తేడాతో జింబాబ్వేపై గెలుపు పొందింది.



హైదరాబాద్

ఉదయం:

7-00 ఉదయం ప్రసారాలు
9-00 టెలిస్కూల్

మధ్యాహ్నం

12-45 యు. జి. సి.
1-45 మధ్యాహ్న కార్యక్రమం
4-00 యు. జి. సి.

సాయంత్రం

5-35 హిందీ సంచికా కార్యక్రమం
6-00 లలిత సంగీతం
6-30 యువజన కార్యక్రమం
7-00 కుర్రాళ్లోయ్ - కుర్రాళ్లు
7-30 వార్తలు
7-45 యువజన అభివృద్ధి
8-05 చిత్రహార్
8-40 సమాచార్
9-00 మాల్గుడిడేస్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 టీకాల కార్యక్రమం
10-20 పర్యాటక కార్యక్రమం వరంగల్
10-40 సంగీత కార్యక్రమం
11-25 వార్తల్లో ముఖ్యాంశాలు

విద్యామంత్రి తనయుని అరెస్ట్: జామీనుపై విడుదల

మండవల్లి, జులై 11 (నవవార్త): కలిదిండి మండలం కొండూరు గ్రామంలో గత శనివారం శ్రీ వేగేశ్న రామరాజుపై దౌర్జన్యం చేసిన రాష్ట్ర-మంత్రిణి తనయుని అతని తండ్రి శ్రీ యెర్నేని నాగేంద్రనాథ్ గుడివాడ సి ఐ. శ్రీ కె.ఎస్.ఎన్. ప్రసాద్ సమక్షంలో స్వచ్ఛందంగా గుడివాడలో అప్పగించగా, అతనిని అరెస్టుజేసి కైకలూరు కోర్టుకు స్వాధీన పర్చిన అనంతరం బెయిలుపై విడుదల చేశారు.

శ్రీ రామరాజుపై జరిగిన సంఘటన దురదృష్టకరమనీ, శ్రీ యెర్నేని కుటుంబం యింతకు ముందు యిటువంటి పనులకు ఎన్నడూ పాల్పడలేదనీ, ఘటనకు స్పందించిన శ్రీమతి సీతాదేవి విచారం వెలిబుచ్చారనీ, నేరస్థుని తండ్రి ఆవేదనతో సంఘటనకు విచారించి, కన్నకొడుకున్న వాత్సల్యాన్ని దిగమింగి, నైతిక బాధ్యతగా పోలీసులకు వశం చేయడం గొప్ప ఔదార్యమైన పనినీ, స్వపర భేధాలు పాటించకుండా నిందితులపట్ల వ్యవహరించడం గమనార్హమనీ, శ్రీ రంగా హత్యానంతరం యీ కుటుంబానికి ముఖ్యంగా శ్రీమతి సీతాదేవికి తలదాచుకొనేందుకు ఆ ప్రాంతపు రాజులు ఆలవాలమయ్యారనీ, అందుకు కృతజ్ఞతగా ఆ కుటుంబం రాజుల కుటుంబాలపట్ల ఎనలేని గౌరవ ప్రపత్తులు కలిగివున్నదనీ, యీ దుందుడుకు చర్యకు తామెంతో విచారిస్తున్నామనీ, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు శ్రీ యెర్నేని ఉమాప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

వీరబ్రహ్మేంద్ర కంబైన్స్ చిత్రం పురోగతి

సుమన్ హీరోగా తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో నవ చిత్ర నిర్మాణ సంస్థ వీరబ్రహ్మేంద్ర కంబైన్స్ అందిస్తున్న తొలి చిత్రం షూటింగ్ జూన్ 10న ప్రారంభమయిన విషయం పాఠకులకు తెలిసినదే.

ఈ చిత్రం షూటింగ్ నిర్విరామంగా 20వ తేదీ వరకు ఏ.వి.ఎం. స్టూడియో, టి. రాజేందర్ హౌస్, సాతనూర్ డాం, విజయా గార్డెన్స్‌లో జరిగింది. సుమన్, రాధ, వాణిశ్రీ, మురళీమోహన్, సత్యనారాయణ, గొల్లపూడి, ప్రదీప్ శక్తిలు ఈ షెడ్యూల్ షూటింగ్‌లో పాల్గొనగా కొన్ని ప్రధాన సన్నివేశాలు చిత్రీకరించారు. శ్రీలక్ష్మి, బ్రహ్మానందం, మాడా, జనకరాజీలు ఈ చిత్రయితర తారాగణం.

"దర్శకుడుగా నాకు కొంత గాప్ వచ్చింది. ఆ గాప్ తర్వాత వచ్చిన ఈ అవకాశాన్ని కసిగా, కొత్త విగర్‌తో, ఒక ఛాలెంజిగా తీసుకొని మళ్లీ ఇలాంటి గాప్ రాకుండా కృషి చేస్తున్నాను. ఈ చిత్రం నూటికి నూరు పాళ్లు సక్సెస్ అవుతుందన్న నమ్మకం నాకుంది" అన్నారు దర్శకులు తాతినేని ప్రసాద్. ఈ చిత్రం షూటింగ్ మరో షెడ్యూలు జులై 10 నుండి 20 వరకు మద్రాసులోనే జరుగుతుంది.

జైలుకెళ్లి జైలుతిండి తినాలన్న కోరిక ఉన్న హీరో వెరయిటీ పాత్రలో

సినిమా

సుమన్ నటించే ఈ చిత్రానికి రాజ్ ఇలంగో, మధు, సాయినాథ్, రాజ్‌కోటి, వేటూరి, కబీర్‌లాల్, కుర్రా ప్రభాకర్, కె. రామలింగేశ్వరరావు, ఎన్. మహేశ్వరరావు, గంగాధర్, అట్లూరినాగేశ్వరరావు, సాంకేతికవర్గం. నిర్వహణ- ఎన్.వి.వి.ఆర్. సత్యనారాయణ, నిర్మాతలు-బి.వి.శేఖరరెడ్డి, శ్రీమతి టి. స్వరూప.

"టు టౌన్ రౌడి"లో వెంకటేష్, రాధ

"టు టౌన్ రౌడి" పాటలు విడుదల

వెంకటేష్ హీరోగా దర్శకరత్న దాసరి దర్శకత్వంలో శ్రీ విజయలక్ష్మి ఆర్ట్ ప్రొడక్షన్స్ అందిస్తున్న భారీ 70 ఎం.ఎం. చిత్రం "టు టౌన్ రౌడి" చిత్ర నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది.

ప్రస్తుతం రీరికార్డింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం తాలూకా మధుర గీతాలను అన్నపూర్ణ మ్యూజిక్ కాసెట్స్ వారు పంపిణీ చేస్తుండగా జులై 3వ తేదీ సాయంత్రం మద్రాసులో ఈ కాసెట్స్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది.

అనేకమంది భారీ నిర్మాతల సమక్షంలో సుప్రీం చిరంజీవి తొలి కాసెట్ విడుదల చేశారు. కాసెట్ విడుదల కార్యక్రమం పూర్తి అయ్యాక చిత్రంలో మూడు పాటలు ప్రదర్శించి రెండు పాటలు విన్పించారు.

"1, 2, 3 పద్నాలుగు వయసనగానే

కూర్చున్నా తాటాకు చాపపైనా"

అన్న పాటను రాధ, కొన్ని వందల మంది జూనియర్ ఆర్టిస్టులతో 9 రోజులు ఎంతో శ్రమించి చిత్రీకరించారు.

"మొక్కజొన్న పొత్తు, అది విచ్చుకుంటే గుచ్చకు గిలగిలగిల" అన్న మజా పాటను వెంకటేష్ రాధతో, "మా అమ్మాయికే ఒక అబ్బాయి కావాలి, పొడవు కుదిరితే రంగు పొంగు నచ్చితే రడీ" అన్న పాటను, ఈ పాటల్లో ముందు పాటను మళ్ళీ వెంకటేష్, రాధ బృందంతో విశాఖపట్నంలో చిత్రీకరించారు.

"వద్దురా నిద్దరా, నిద్దరా వద్దురా, నిద్దరే మనిషికి మత్తురా" అన్న గీతాన్ని ఈ చిత్రంలోని మరో చక్కని పాట. ఈ మధుర గీతాలన్నిటినీ దర్శకరత్న దాసరే రాశారని వేరే చెప్పనక్కర్లేదు కదా !

కృష్ణంరాజు ఒక గౌరవ పాత్రలో నటించగా మిగిలిన పాత్రల్లో మోహన్‌బాబు, నరేష్, చంద్రమోహన్, వేలు, బ్రహ్మానందం, జయప్రకాష్, రమణారెడ్డి, సాక్షి, సత్యం, భాస్కర్‌బాబు, మామంటి సుధాకర్, ప్రసాద్, ఆహుతి, ప్రదీప్‌శక్తి, హేమసుందర్, మంజుల, రేష్మా, కె.ఆర్. సావిత్రి, సుధారాణి, శ్రీహరి, నటించారు.

రాజ్‌కోటి, కె.ఎస్. హరి, తార, విజయన్, కృష్ణంరాజు, సుందరం, రాజు, రవికుమార్, సత్యం, శ్రీనివాస్, ధవళ చిన్నారావు, రాజు, దశరథ్, రవి, మహేష్, పేకేటి రంగా, ఈ చిత్రం సాంకేతిక వర్గం.

నిర్మాతలు: సి. వెంకట్రాజు, జి. శివరాజు. స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు, దర్శకత్వం: డా. దాసరి నారాయణరావు.

- కె. ఉమామహేశ్వరరావు

శ్రీలంకలో 250 మంది తిరుగుబాటుదార్ల అరెస్టు

కొలంబో, జులై 11 : ప్రభుత్వాన్ని వ్యతిరేకించే తిరుగుబాటుదార్లుగా అనుమానించబడిన 250 మంది కిపైగా భద్రతా దళాలు అరెస్టు చేశాయి. వారి నుండి ఆయుధాలు మందుగుండు సామగ్రి దొంగిలించిన 2,500 గుర్తింపుకార్డులు స్వాధీనం చేసుకున్నారు.

కొలంబోలో పరిస్థితి ఆదివారం ఉద్రిక్తంగా వుండినది. ఎమర్జెన్సీ క్రింద 500 మంది సైనికులు పహారా నిలిచారు. శ్రీలంక నుండి బయటకు వస్తున్న వార్తలన్నిటిని సెన్సార్ చేస్తున్నారు.

నమ్మె విరమించి విధులకు హాజరు అవుతారా లేక అత్యవసర పరిస్థితి శాసనాల ప్రకారం క్రమ శిక్షణా చర్యను చవిచూస్తారా అని ప్రభుత్వం కార్మికులకు శ్రీముఖం యిచ్చింది. సోమవారం రవాణా కార్మికులు హాజరుగాకపోతే సైనికులు, పోలీసులు వారిని అరెస్టు చేస్తారని, బలవంతంగా పనిచేయిస్తారని రేడియో తెలియజేసింది.

ప్రైవేట్ ఆపరేటర్లు కూడా తమ శకటాలను ప్రయాణీకుల సౌకర్యార్థం నడపాలని లేదా సమీపంలోని పోలీసు స్టేషన్ వారికి అప్పగించాలని ప్రభుత్వం ఆదేశించింది.

కృష్ణతో పోటీ చేస్తారా లేదా?

మద్రాసు, జులై 11: హీరో కృష్ణ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కృష్ణా- గుంటూరు జిల్లాల్లోని ఏ నియోజకవర్గం నుంచైనా శ్రీ ఎన్.టి.ఆర్.తో పోటీ చేస్తానని, రెండులక్షల మెజారిటీతో గెలుస్తానని ప్రకటించడం చాలా ముదావహమైన విషయం అన్నారు ప్రముఖ సినీనటుడు విజయచందర్.

శ్రీ ఎన్.టి.ఆర్. పుట్టింది కృష్ణాజిల్లాలో- చదువుకుని ఉద్యోగం చేసింది గుంటూరుజిల్లా- కాబట్టి ఆ జిల్లాల నుంచే పోటీ చేయడం సమంజసం. పైగా ఆయన కృష్ణాజిల్లా గుడివాడ నుంచి రెండుసార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు గదా? ప్రతి మీటింగ్‌లోనూ- జనని జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి అని ప్రసంగం ఆరంభించే శ్రీ ఎన్.టి.ఆర్. తాను పుట్టిన చోటునుంచీ చదివిన చోటునుంచీ పారిపోరనే విశ్వాసంతోనే, హీరో కృష్ణగారు అలా ప్రకటించారను కుంటాను. శ్రీ ఎన్.టి.ఆర్. శ్రీ కృష్ణగార్ల పోటీ నిజంగా కోరదగినదే- ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లోనే చిరస్థాయి కాదగినదీ అవుతుంది. శ్రీ ఎన్.టి.ఆర్. శ్రీ కృష్ణగార్ల మధ్య పోటీ నియంతృత్వానికీ- ప్రజాస్వామ్యానికీ మధ్య, లోభానికీ, త్యాగానికీ, వ్యక్తి స్వార్థానికీ- సమాజసేవకు, అహంకారానికీ- మంచితనానికి మధ్య పోటీ- అబద్ధపు వాగ్దానాలకు- నిజమైన దానాలకు మధ్య పోటీ- ఒక్కమాటలో చెప్పాలంటే చెడుకూ మంచికీ మధ్య జరిగే పోరాటం ఇది.

ఇలాంటి చూడముచ్చటైన పోరాటానికి హీరో కృష్ణగారు సవాలు విసిరితే, ఆ సవాలును నిజమైన రోషంతో స్వీకరించడమూ, ధైర్యంగా పోరాడడమూ చెయ్యాలి. ఆ సందర్భంగా అసలు వ్యక్తి తన ఉద్దేశాన్ని బైట పెట్టలేదంటే, ఆ విషయమై ఆయన ఇంకా ఒక నిర్ణయానికి రాలేదనో లేక భయపడుతున్నారనో ఊహించుకోవాల్సి వస్తుందని చెప్పారు... విజయచందర్.

శ్రీ ఎన్.టి.ఆర్. మీద ఎవరు ఎలాంటి విమర్శ చేసినా, కందిరీగ-



ల్లా విరుచుకుపడే ఆయన అనుచరుల్లో ఒక్కరూ- శ్రీయుతులు ఉపేంద్ర, అశోక్ గజపతిరాజు- బుచ్చయ్యచౌదరి- ముద్దు కృష్ణమనాయుడు, ఇంకా ఆ బాపతు లిస్ట్‌లో ఎవరూ నోరుమెదపరే? ఎవరూ సమాధానం ఇవ్వడం లేదంటే దీనర్థం వారి నాయకుడు కృష్ణా-గుంటూరు జిల్లాలనుంచి పోటీ చేస్తే గెలవలేడనే అనుమానం వాళ్లక్కూడా ఉందనుకోవాల్సి వస్తుంది. అందుచేతనే ఏ రాజకీయ పరిజ్ఞానంలేని శ్రీపతి రాజేశ్వర్‌తో పిచ్చి ప్రకటన ఒకటి చేయించి

ఎన్టీఆర్‌కు విజయచందర్ ప్రశ్న

తాము మౌనం వహించారనుకోవాలా? అందుకు కృష్ణగారిచ్చిన వివరణకైనా జవాబిచ్చి తమకుకూడా ధైర్య సాహసాలున్నవనీ,, కొంత వరకైనా రాజకీయ పరిజ్ఞానం ఉందని నిరూపించుకుంటారని ఆశిస్తున్నాను అన్నారు విజయచందర్.

(-బి. ఎ. రాజు)

"బ్రహ్మర్షి పాపుకోళ్ల" పుణ్యమా అని కాలువొప్పితో తడబడుతూ నెట్టు దిగుతున్న ముఖ్యమంత్రి.

ఆకాశవాణి 12-7-89 బుధవారం

ఉదయం

6-10 ఆధ్యాత్మిక రామాయణం
7-00 సూక్తిసుధ
8-30 శ్రీ ఎం. సుధాకర్
11-40 ఉన్నత పాఠశాలకు

మధ్యాహ్నం

12-05 సైన్స్ సీరియల్
12-40 శ్రీ ఎం. కె. రామయ్య బృందం: నాదస్వరం

సాయంత్రం

5-30 యువవాణి
6-25 పల్లె సీమలు
7-15 వ్యవసాయ పాఠశాల
8-00 జానపద గేయాలు: శ్రీ కె. కృపావరం బృందం
8-15 నౌకాన్
9-15 సంగీత శిక్షణ
9-45 హిందీ పోగ్రాం

పంజాబ్‌లో 7గురు హతం

చండీగఢ్, జులై 11 : పంజాబ్‌లో గత 24 గంటలలోనూ 5గురు ఉగ్రవాదులు, ఒక పేపరు అమ్మే వ్యక్తి, ఒక షాపు గుమాస్తా కాల్పులకు గురై మరణించారు. సుమారు 80 వేల రూపాయలు దోపిడీ చేయడం జరిగింది.

తరన్-తరన్ జిల్లాలోని అల్లోకోరి గ్రామం వద్ద జరిగిన ముఖాముఖి కాల్పులలో కేంద్ర రిజర్వ్ పోలీసులు 5గురు ఉగ్రవాదుల్ని కాల్చి చంపారు.

మరణించిన ఉగ్రవాదులలో ఇద్దరిని గుర్తించారు. వీరితోపాటు ఒక సి.ఆర్. పి.ఎఫ్. జవాను తీవ్రంగా గాయపడ్డారు.

జలంధర్‌కి 8కిలో మీటర్ల దూరంలోని జలంధర్ నకోదార్ జాతీయ రహదారిపై పేపర్లు అమ్మే విజయ్‌కుమార్‌ని, స్కూటర్‌పై వెడుతూ ఉగ్రవాదులు కాల్చి చంపారు.

కాంట్రాక్టర్ పాప్ సింగ్ నుండి కర్తార్‌పూర్ వద్ద రు. 33 వేలు దోపిడీ చేసి అతని స్కూటర్‌పైనే ఉగ్రవాదులు పారిపోయారు

భిఖివిండ్ ప్రాంతంలో ఈ ఎదురు కాల్పుల సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు

అమర్‌జిత్ సింగ్, అవతార్ సింగ్, దుబాయ్ సింగ్‌లు తీవ్రంగా గాయపడ్డారు

కాల్పుల్లో గాయపడిన పోలీసు సుధీర్‌కుమార్ ఘోష్‌ని స్థానిక ఆసుపత్రిలో చేర్చారు

పోలీసులు ఎకె 47 తుపాకిని కొంత మందుగుండు సామాగ్రిని కాల్పులు జరిగిన స్థలంలో స్వాధీనం చేసుకున్నారు

జగ్జీవనరాం వర్ధంతి

విజయవాడ జులై 11 (నవవార్త) : స్వర్గీయ బాబూ జగ్‌జీవన్‌రాం తృతీయ వర్ధంతి సందర్భంగా జగ్‌జీవనరాం గ్రంథాలయం సియార్‌లో భారతీయ దళిత జాతి సంఘ అర్బన్‌జిల్లా అధ్యక్షుడు శ్రీ మేకల సుబ్బారావు అధ్యక్షతన సభ జరిగింది

మద్రాసు మార్కెట్:

తగ్గిన వేరుశనగపప్పు సరఫరా

మద్రాసు, జులై 11 : వేరుశనగపప్పు సరఫరా కేవలం 60 టన్నులతో ప్రారంభమైంది. మంగళవారం 80 టన్నులకు పెరిగింది. అయితే గురువారం మళ్లీ 60 టన్నులకు పడిపోయింది. శుక్రవారం సరఫరా 50 టన్నులకు పడిపోయింది. పప్పు ధర రు. 745తో ప్రారంభమై వారమంతా అదే విధంగా కొనసాగింది.

వేరిశనగ నూనె ధర సోమవారం రు. 25 పెరిగి పన్నుతోసహా క్వింటాల్ రు. 2175 పలికింది. మంగళవారం రు. 50 తగ్గి రు. 2125 పలికింది. అనంతరం ధర అదే విధంగా కొనసాగింది

నువ్వుల నూనె ధర పన్ను మినహాయించి క్వింటాల్ రు. 1950తో ప్రారంభమైంది. మంగళవారం రు. 10 పెరిగి రు 1960 పలికింది. బుధవారం రు 1970కు చేరింది. శుక్రవారం ధర రు. 1960కి పడిపోయి శనివారం అదే విధంగా కొనసాగింది.

కొబ్బరినూనె ధర సోమవారం రు. 445తో ప్రారంభమై బుధవారం రు. 446కి పెరిగింది, గురువారం రు. 445కి తగ్గి శుక్రవారం రు. 437కి పడిపోయింది. శనివారం ధర అదే విధంగా కొనసాగింది

మద్రాస్ మార్కెట్·

బియ్యం · (క్వింటాల్)

	రు	రు
నెల్లూరు	520-00	
ఆంధ్రమసూరీ	535-00	545-00
తెల్లమసూరీ	630-00	640-00
స్వర్ణ	445-00	450-00
నూకలు	230-00	310-00
విల్లరధర(కేజీ)	4-75	7-25
ఉప్పుడు బియ్యం (క్వింటాల్)		
ఐ ఆర్ 64	420-00	430-00
పొన	435-00	440-00
ఉప్పుడుబియ్యం	300-00	340-00
విల్లరధర	4-75	7-25
ముతకధాన్యాలు (క్వింటాల్)		
సజ్జ		258-00
రాగి		272-00
పప్పుధాన్యాలు		
శనగలు(90 కేజీలు)	610-00	620-00
శనగపప్పు(క్వింటాల్)	840-00	855-00
విల్లరధర(కేజీ)	9-20	9-40
బటానీలు(50కేజీలు)	385-00	410-00
కందిపప్పు(క్వింటాల్)	930-00	1212-00
విల్లరధర(కేజీ)	11-00	12-60
మినపప్పు(క్వింటాల్)	940-00	1025-00
విల్లరధర(కేజీ)	10-50	11-20
పెసలు(క్వింటాల్)	800-00	820-00
పెసరపప్పు(క్వింటాల్)	950-00	1100-00
విల్లరధర(కేజీ)	10-50	13-00
దినుసులు:		
మిరప(క్వింటాల్).		
రామ్‌నాడ్	2000-00	2500-00
పారి	1850-00	2100-00
గుంటూరు	1800-00	1900-00
విల్లరధర(కేజీ)	22-00	25-00
ధనియాలు(క్వింటాల్)		
గుంటకట్లు	900-00	
రాజస్థాన్(గ్రీన్)	950-00	1000-00
రాజస్థాన్(బదామీ)		850-00
డీల్స్	800-00	900-00
విల్లరధర(కేజీ)	10-00	12-00
వెల్లుల్లి (క్వింటాల్)		
మరీ పెద్దవి	650-00	
పెద్దవి	450-00	
మధ్యరకం	280-00	300-00
విల్లరధర(కేజీ)	6-00	8-00
చింతపండు (క్వింటాల్)		
1988	800-00	900-00
1989 శ్రేష్ఠమైనది	625-00	650-00
1వరకం	1100-00	1150-00
2వరకం	950-00	1000-00
విల్లరధర(కేజీ)	14-00	16-00
బెల్లం (క్వింటాల్)		
శ్రేష్ఠమైనది	625-00	650-00
1వరకం	550-00	570-00
2వరకం	475-00	500-00
విల్లరధర(కేజీ)	6-00	7-00
బ్రౌన్‌షుగర్ (క్వింటాల్)	475-00	500-00
కుంకుళ్లు (క్వింటాల్)		
1వరకం	700-00	750-00
2వరకం	550-00	600-00
విల్లరధర(కేజీ)	9-00	10-00
వనుపుకొమ్ములు (క్వింటాల్)		
సేలమ్	1100-00	
ఇరోడ్	900-00	
విల్లరధర(కేజీ)	16-00	18-00

సినిమారంజని

19-7-1989

★ "ఇండస్ట్రీలో యూనిటీ ఎప్పుడుంది?" ప్రజానటుడు కృష్ణ సూటిప్రశ్న!

★ "ధ్రువనక్షత్రం"– కథ ఎప్పుడు రెడీ అయ్యింది? స్టార్ ప్రొడ్యూసర్ వివరణ!

ముఖచిత్రం- సుమన్, రాధ ("నేరం నాదికాదు"లో)

★ కోటి సూర్యప్రభలకాంతితో కొంచవీటి దొంగగా సుప్రీం సుందరుడు....

★ "నాకు గైడ్‌లైన్ శ్రీ దాసరి: ఇన్స్‌పిరేషన్ శ్రీ బాలచందర్"– అంటోన్న 'దర్శక సవ్యసాచి'– జన్మదిన ప్రత్యేక ఇంటర్వ్యూ!

★ వారం వారం.... మణిహారంగా అన్ని తరాలను ఆకర్షిస్తున్న "అలనాటి చిత్రాల్లో" ఎన్. టి. ఆర్; ఎ. ఎన్. ఆర్.లు నటించిన 38 ఏళ్ల నాటి చిత్ర కథ....!

★ "నేనెప్పుడూ గ్లామర్ బొమ్మనుకాను..." అంటోన్న ఓ గ్లామర్ 'బొమ్మ' మనోభావాలు....

★ సంక్షోభంలో చ. భా. చలన చిత్ర పరిశ్రమ!

★ బొబ్బర్లంక మాటంగ్– విశేషాకర్షణ– వంశీ "స్వరకల్పన"!

రంగు రంగుల బొమ్మలు!
రసరమ్య వార్తలు!!
టెలిఫోన్ ఫ్లాష్‌లు!!
తాజా మజా విశేషాలు!!

ఆంధ్రప్రదేశ్‌లో నే కాకుండా ఇరుగుపొరుగు రాష్ట్రాలలో కూడా లక్షలాది పాఠకుల నంబర్ వన్ సెలక్షన్!!

★ సినిమారంజని ★ ఆంధ్రపత్రిక సంస్థ నుంచి మరో ఆణిముత్యం!!

Printed and Published for Nageswara Rao Estates Ltd by S Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada 520 003, Editorial Adviser S Radhakrishna, Editor G Sreeramamurty, (Vijayawada), Phones Business 61247 61248, Editorial 75667